www.prajasakti.com

# ప్రజాశక్తి

శుక్రవారం 10 మే 2024

12 పేజీలు

ఏలూరు

పశ్చిమ గోదావరి

# 'పోలవరం'.. కలవరం..!

- ప్రధాన పార్టీ అభ్యర్థుల గెలుపోటములపై ఉత్కంఠ
- కూటమిలో రెబల్ అభ్యర్థి సూర్యచంద్రరావు గుబులు
- నిర్వాసితులు మొగ్గు ఎటువైపు అంటూ చర్చ
- క్రాస్‌ఓటింగ్ అవకాశాలపై సర్వత్రా ఆందోళన
- ముమ్మరంగా కాంగ్రెస్ అభ్యర్థి ప్రచారం

**ప్రజాశక్తి - ఏలూరు ప్రతినిధి**

పోలవరం నియోజకవర్గంలో గెలుపోటములపై తీవ్ర ఉత్కంఠ కొనసాగుతోంది. స్థానిక ఎంఎల్‌ఎ తెల్లం బాలరాజుపై తీవ్ర వ్యతిరేకత ఉన్నప్పటికీ టిడిపి కూటమిలో నెలకొన్న పరిణామాలు గెలుపోటములను తారుమారు చేసే అవకాశం ఉందని అంచనా వేస్తున్నారు. పోలవరం నియోజకవర్గంలో వైసిపి తరపున ప్రస్తుత ఎంఎల్‌ఎ తెల్లం బాలరాజు సతీమణి రాజ్యలక్ష్మి, కూటమి నుంచి జనసేన అభ్యర్థిగా చిర్రి బాలరాజు, కాంగ్రెస్ నుంచి దువ్వెల సృజన పోటీలో ఉన్నారు. టిడిపి నేతగా ఉంటూ జనసేన నుంచి టిక్కెట్ ఆశించి భంగపడిన మొడియం సూర్యచంద్రరావు రెబల్ అభ్యర్థిగా ఎన్నికల బరిలో ఉన్నారు. దీంతో గెలుపోటములపై లెక్కలు తారుమారు కానున్నట్లు అంచనా వేస్తున్నారు. గడిచిన ఐదేళ్లుగా పోలవరం ఎంఎల్‌ఎగా తెల్లం బాలరాజు ఉన్నారు. నిర్వాసితుల సమస్యల పరిష్కారానికి, గిరిజనుల భూసమస్యల పరిష్కారానికి, రోడ్ల అభివృద్ధి తదితర అంశాల్లో బాలరాజు పట్టించుకోకుండా నిర్లక్ష్యంగా వ్యవహరించారనే విమర్శలు ఉన్నాయి. వరదల సమయంలో నిర్వాసిత ప్రాంతాలకు వెళ్లినప్పుడు ఆ ప్రాంత ప్రజలు ఆయన్ను నిలదీసిన ఘటనలు సైతం చోటుచేసుకున్నాయి. బాలరాజుపై ప్రజల్లో తీవ్ర వ్యతిరేకత ఉందనే కారణంతో ఆయనకు వైసిపి నుంచి టిక్కెట్ వచ్చే అవకాశం లేదని ప్రచారం సాగింది. దీంతో తనకు కాకుండా తన సతీమణి తెల్లం రాజ్యలక్ష్మికి టిక్కెట్ వచ్చే విధంగా బాలరాజు చక్రం తిప్పారు. టిడిపి నుంచి బొరగం శ్రీనివాస్‌కు టిక్కెట్ ఇస్తే పోటీ గట్టిగా ఉంటుందని అంతా భావించారు. అనూహ్యంగా పొత్తులో భాగంగా పోలవరం టిక్కెట్ జనసేనకు కేటాయించడంతో కరాటం కుటుంబం అండతో చిర్రి బాలరాజు టిక్కెట్ దక్కించుకున్నారు. దీంతో టిడిపి అనుచరగణం తిరగుబావుటా ఎగురవేసింది. అయినప్పటికీ అభ్యర్థి మార్పు జరగలేదు. దీంతో టిడిపి నాయకులు జనసేనకు వ్యతిరేకంగా పని చేస్తున్నారనే చర్చ నియోజకవర్గంలో నడుస్తోంది. అదేక్రమంలో టిడిపి రెబల్ అభ్యర్థిగా మొడియం సూర్యచంద్రరావు ఎన్నికల బరిలో ఉండటం కూటమికి మరింత నష్టం చేకూర్చే పరిస్థితి ఏర్పడిందనే అభిప్రాయం వ్యక్తమవుతోంది. మొడియం సూర్యచంద్రరావుకు టిడిపి ఓట్లు ఎక్కువగా పడనున్నట్లు అంచనా వేస్తున్నారు. అదే జరిగితే కూటమి అభ్యర్థికి నష్టం చేకూరే అవకాశం ఉందని లెక్కలు కడుతున్నారు. ఇది వైసిపి అభ్యర్థికి కలిసొచ్చే అంశంగా చర్చ నడుస్తోంది. ఇటీవల కొయ్యలగూడెంలో పవన్ కల్యాణ్ పర్యటించినప్పటికీ పెద్దగా ప్రయోజనం లేకుండా పోయిందనే భావన వ్యక్తమవుతోంది.

తెల్లం రాజ్యలక్ష్మి

చిర్రి బాలరాజు

దువ్వెల సృజన

ఎం.సూర్యచంద్రరావు

**క్రాస్ ఓటింగ్ గుబులు**

పోలవరం నియోజకవర్గంలో టిడిపి సానుభూతిపరులంతా క్రాస్ ఓటింగ్ చేసే అవకాశం ఉందని అంచనా వేస్తున్నారు. ఎంపీ ఓటు టిడిపి అభ్యర్థి పుట్టా మహేష్‌యాదవ్‌కు వేసి, ఎంఎల్‌ఎ ఓటు రెబల్ అభ్యర్థి సూర్యచంద్రరావుకు వేయాలని భావిస్తున్నట్లు సమాచారం. టిడిపి నాయకులు సైతం తమ ప్రచారంలో అదేవిధంగా చెబుతున్నారనే చర్చ నడుస్తోంది. ఇది వైసిపి అభ్యర్థికి కలిసొచ్చే అంశంగా మారింది. అదే సమయంలో టిడిపి, వైసిపి పాలనలో పోలవరం నిర్వాసితులకు తీరని అన్యాయం జరిగింది. పునరావాస ప్యాకేజీగానీ, ఇళ్ల నిర్మాణంగానీ, యువతకు పరిహారంగానీ ఏఒక్కటీ అందించలేదు. దీంతో నిర్వాసితులు ఎటువైపు మొగ్గు చూపుతారోనని లెక్కలు కడుతున్నారు. ఇండియా బ్లాక్ నుంచి కాంగ్రెస్ అభ్యర్థిగా దువ్వెల సృజన ముమ్మరంగా ప్రచారం నిర్వహిస్తున్నారు. ప్రధాన పార్టీలపై వ్యతిరేకత కాంగ్రెస్‌కు కలిసొస్తుందా అనే చర్చ సైతం నడుస్తోంది. సృజనకు సిపిఎం, సిపిఐ నేతలు మద్దతు పలికి ప్రచారంలో ముమ్మరంగా పాల్గొంటున్నారు. భూపోరాటాలు, నిర్వాసితుల ఉద్యమాలు, స్థానిక సమస్యలపై ఆందోళనలతో సిపిఎంకు ఈ ప్రాంతంలో మంచి పట్టు ఉంది. దీనికితోడు పోలవరం పోరుకేక పేరిట సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు నేతృత్వంలో పాదయాత్ర ఏజెన్సీలో

4లో..

# జగన్‌కు ఓటెందుకు వేయాలి

మాట్లాడుతున్న కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి నాయుడు

- బిజెపి, టిడిపి, జనసేనలను ప్రజలు నమ్మే స్థితిలో లేరు
- నరసాపురం ఎంపీ స్థానాన్ని కైవసం చేసుకుంటాం
- జిల్లాను అన్ని రంగాల్లో అభివృద్ధి చేయడమే లక్ష్యం
- నీతి, నిజాయతీకి నిలువెత్తు నిదర్శనం వామపక్షాలు
- నేడు భీమవరం సభ: సిపిఎం అగ్రనేత రాఘవులు రాక
- కాంగ్రెస్ నరసాపురం ఎంపీ అభ్యర్థి కెబిఆర్.నాయుడు

**ప్రజాశక్తి - భీమవరం**

వైసిపికి 25 ఎంపీ స్థానాలున్నా ప్రత్యేక హోదా తీసుకురానందుకా.. విభజన హామీల అమలుకు నిధులు తేనందుకా.. పోలవరం ప్రాజెక్టు నిర్మాణం చేయనందుకా.. ఆంధ్రుల ఆత్మగౌరవంగా ఉన్న ఉక్కు ఫ్యాక్టరీని ప్రయివేటుపరం చేస్తున్నా చూస్తూ ఊరుకున్నందుకా.. అసలు జగన్‌కు ఎందుకు ఓటు వేయాలని కాంగ్రెస్ నరసాపురం ఎంపీ అభ్యర్థి కెబిఆర్.నాయుడు ప్రశ్నించారు. పదేళ్ల బిజెపి పాలన, ఐదేళ్ల వైసిపి పాలనలో రాష్ట్రానికి తీవ్ర అన్యాయం జరిగిందని, మోసపూరిత హామీలతో ప్రజల ముందుకొస్తున్న టిడిపి, జనసేన పార్టీలకు తగిన గుణపాఠం చెప్పాలని పిలుపునిచ్చారు. స్థానిక కాస్మోపాలిటిన్ క్లబ్‌లో గురువారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. రాష్ట్రానికి అన్యాయం చేస్తున్న బిజెపికి అధికార వైసిపి, ప్రతిపక్ష టిడిపి, జనసేన పార్టీలు వత్తాసు పలకడం అత్యంత దుర్మార్గమన్నారు. ప్రత్యేక హోదాతో ఎన్నో ఉపయోగాలు ఉన్నాయని, ఈ హామీని నీరుగార్చడం సిగ్గుచేటన్నారు. కేంద్రంలో కాంగ్రెస్ అధికారంలోకొచ్చిన వెంటనే రాష్ట్రానికి ప్రత్యేక హోదా కల్పిస్తూ రాహుల్‌గాంధీ మొదటి సంతకం పెట్టేందుకు హామీ ఇవ్వడంతోపాటు మేనిఫెస్టోలో కూడా పెట్టారన్నారు. గతంలో కాంగ్రెస్ ప్రభుత్వం రూ.78 వేల కోట్లు రుణమాఫీ చేసిందని గుర్తు చేశారు. బిసి రిజర్వేషన్లతోపాటు 50 శాతం మహిళా రిజర్వేషన్లు కూడా చేస్తామన్నారు. ఎస్‌సి, ఎస్‌టి సబ్‌ప్లాన్ నిధులు వారికే ఖర్చు చేసేలా చర్యలు చేపడతామన్నారు. ఆరు దశాబ్దాల నుంచి కాపుల రిజర్వేషన్లు కలగానే మిగిలిందని, దీనిపై కాంగ్రెస్ పార్టీ ఆలోచన చేస్తుందన్నారు. రైతులకు గిట్టుబాటు ధరతో పాటు పెట్టుబడిలో 50 శాతాన్ని పెట్టుబడి సాయంగా ఇచ్చేలా చట్టబద్ధత చేస్తామన్నారు. తాను ఇప్పటికే ప్రచారం పూర్తి చేశానని, ప్రజల నుంచి విశేష స్పందన లభించిందని చెప్పారు. అనేక సమస్యలను గుర్తించానని, ప్రధానంగా ఆక్వా, వరి, కొబ్బరి, ఇతర ఉద్యాన పంటల రైతులు అనేక ఇబ్బందులు పడుతున్నారన్నారు. తాను ఎంపీగా గెలిచిన తర్వాత అన్ని గ్రామాల అభివృద్ధికి కృషి చేస్తానన్నారు. ఐటి హబ్‌ల ఏర్పాటు, కోకోనట్ ప్రాసెసింగ్ యూనిట్, డెయిరీ ఫార్మ్ ఏర్పాటు, నరసాపురం-కోటిపల్లి రైల్వే లైన్ పనులు, కోల్డ్ స్టోరేజీలు ఏర్పాటు చేస్తామని తెలిపారు. టిడిపి, జనసేన, వైసిపిలకు ఓటేస్తే బిజెపికే వెళ్తుందన్న విషయాన్ని ప్రజలు గమనించాలన్నారు. నరసాపురం ఎంపీ స్థానాన్ని కైవసం చేసుకుంటామని స్పష్టం చేశారు. వామపక్షాల నాయకులు, కార్యకర్తలు నిష్పక్షపాతంగా ప్రచారంలో పాల్గొని ఇండియా వేదిక బలపర్చిన కాంగ్రెస్ విజయానికి ఎంతో కృషి

4లో..

# పోలింగ్‌కు సర్వంసిద్ధం

- విభిన్న ప్రతిభావంతులకు 1100 వీల్‌ఛైర్లు
- డిస్ట్రిబ్యూషన్ కేంద్రాల వద్ద పటిష్ట ఏర్పాట్లు
- ఏలూరు జిల్లా కలెక్టర్ ప్రసన్న వెంకటేష్

**ప్రజాశక్తి - ఏలూరు**

సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో ఈ నెల 13న పోలింగ్ సందర్భంగా జిల్లావ్యాప్తంగా ప్రశాంత వాతావరణంలో స్వేచ్ఛాయుతంగా ప్రజలు తమ ఓటుహక్కును వినియోగించుకునేందుకు పటిష్ట చర్యలు చేపట్టినట్లు జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి ప్రసన్న వెంకటేష్ తెలిపారు. ఎన్నికల నిర్వహణకు 72 గంటల ముందు చేయాల్సిన ఏర్పాట్లు, బందోబస్తు విస్తరణ, ప్రణాళిక అమలు

అంశాలపై జిల్లా ఎన్నికల అధికారులు, జిల్లా ఎస్‌పిలతో గురువారం రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి ముఖేష్ కుమార్ మీనా సమీక్షించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో ఏలూరు కలెక్టరేట్ నుంచి కలెక్టర్‌తోపాటు జిల్లా ఎస్‌పి డి.మేరీప్రశాంతి, డిఆర్‌ఒ డి.పుష్పమణి హాజరయ్యారు. ఈ సందర్భంగా కలెక్టర్ ప్రసన్న వెంకటేష్ మాట్లాడుతూ డిస్ట్రిబ్యూషన్ సెంటర్లకు సంబంధించిన ఏర్పాట్లు ప్రారంభమయ్యాయన్నారు. కేంద్రాల వద్ద హెల్త్ క్యాంపు, పబ్లిక్ అడ్రస్ సిస్టమ్, 108 వాహనం తదితర ఏర్పాట్లను చేస్తున్నామన్నారు. పోలింగ్ కేంద్రాల వద్ద క్యూలైన్లు లీనియర్ షామియానాతో కవరయ్యేలా చూడటంతోపాటు ప్రత్యేకించి తాగునీరు, ఒఆర్‌ఎస్,

4లో..

'ఇండియా' అభ్యర్థులను ఎందుకు గెలిపించాలంటే..!

మధ్యపేజీల్లో..

పగలంతా మైకుల గోల..

రాత్రి వేళ విందు భోజనాల హేల..

ఇండియా వేదికతోనే దేశం, రాష్ట్రం అభివృద్ధి

12లో..

# నేడు ఉండి, ఏలూరులో చంద్రబాబు పర్యటన

**ప్రజాశక్తి - ఏలూరు ప్రతినిధి**



ఎన్నికల ప్రచార అంకం ముగింపునకు సమయం దగ్గర పడటంతో పార్టీల అధినాయకులు జిల్లాకు క్యూ కట్టే పరిస్థితి నెలకొంది. శుక్రవారం టిడిపి అధినేత చంద్రబాబు ఉండి, ఏలూరులో పర్యటించనున్నారు. ఉదయం పది గంటలకు ఉండి ప్రధాన సెంటర్‌లో జరిగే సభలో పాల్గొంటారు. అనంతరం ఏలూరు చేరుకుని పన్నెండు పంపుల సెంటర్‌లో జరిగే సభలో పాల్గొంటారని సమాచారం. ముందుగా చింతలపూడిలో పర్యటించాలని భావించినప్పటికీ అది ఏలూరుకు మారినట్లు తెలిసింది.

**ఉండి:** ఉండి మెయిన్ సెంటర్లో శుక్రవారం జరిగే ప్రజా గళం సభను విజయవంతం చేయాలని ఉండి టిడిపి అభ్యర్థి కనుమూరి రఘురామకృష్ణంరాజు, టిడిపి జిల్లా అధ్యక్షులు, ఉండి ఎంఎల్‌ఎ మంతెన రామరాజు ఒక ప్రకటనలో కోరారు..సభలో మాజీ ముఖ్యమంత్రి టిడిపి అధినేత నారా చంద్రబాబు నాయుడు పాల్గొంటారని తెలిపారు.

# నేడు జగన్ గూడెం పర్యటన వాయిదా

**ప్రజాశక్తి - తాడేపల్లిగూడెం**

తాడేపల్లిగూడెంలో ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి శుక్రవారం నిర్వహించాల్సిన ఎన్నికల ప్రచారం వాయిదా పడినట్లు డిప్యూటీ సిఎం కొట్టు సత్యనారాయణ కార్యాలయం ఒక ప్రకటనలో తెలిపింది. జగన్ ఎన్నికల ప్రచారం శనివారం ఉండే అవకాశం ఉందని, దీనిపై అధికారిక ప్రకటన రావాల్సి ఉందని సమాచారం.

# Format C-1

Declaration about criminal cases(As per judgement dated 25th September, 2018, of Hon'ble Supreme Court in WP(Civil) No.536 of 2011 (Public Interest Foundation & Ors. Vs. Union of India & Anr.)

Name and address of candidate: Kanumuru Raghu Rama Krishna Raju S/o. KVS Suryanarayana Raju,D.No.4-50/2, Block -4, Ai Bhimavaram,Akividu Mandal, West Godavari Dist.Andhra Pradesh

Name of political party : Telugu Desam Party

Name of Election : ANDHRA PRADESH LEGISLATIVE ASSEMBLY-2024

Name of constituency : No.60 UNDI Assembly Constituency

I Kanumuru Raghu Rama Krishna Raju, a candidate for the abovementioned election, declare for public information the following details about my criminal antecedents:

(A) Pending Criminal Cases

| Sl. No. | Name of Court | Case No. and dated | Status of cases(s) | Section(s) of Acts concerned and brief description of offences(s) |
|---|---|---|---|---|
| 1 | NOT APPLICABLE | FIR NO.707/2022 DATED 04/07/2022 BEFORE CYBERABAD P.S. TELANGANA | CRIMINAL PETITION FILED BEFORE HIGH COURT OF TELANGANA SEEKING QUASHING OF FIR WAS DISMISSED BY ORDER DT: 08-07-2022 THE SAID ORDER WAS APPEALED BEFORE THE SUPREME COURT BY WAY OF SLP (CRL) NO. 6545/2022. BY INTERIM ORDER DT: 22-08-22, SUPREME COURT DIRECTED THAT NO COERCIVE ACTION SHALL BE TAKEN IN CONNECTION WITH THE FIR. THE SLP IS CURRENTLY PENDING. | 365, 332, 384, 323, 324, 342, 504, 506, 294 (B), R/W 34, 109 IPC ALLEGED VOLUNTARILY CAUSING HURT, WRONGFUL CONFINEMENT, CRIMINAL INTIMIDATION, EXTORTION AND KIDNAPPING WITH INTENT TO WRONGFULLY CONFINE A PERSON |
| 2 | NOT APPLICABLE | FIR NO.126/2022 DATED03/07/2022 BEFORE KALLA P.S. ANDHRA PRADESH | NO SUMMONS ISSUED TILL DATE | 143, 120B, 188IPC, R/W 149 OF IPC ALLEGED UNLAWFUL ASSEMBLY AND CRIMINAL CONSPIRACY |
| 3 | NOT APPLICABLE | FIR NO.125/2022 DATED 03/07/2022 BEFORE PENUMANTRA P.S. ANDHRA PRADESH | HIGH COURT STAY PENDING VIDE CRLP NO.1427/2023 | 143, 147, 148, 153A, 341, 506, 435 R/W 511, 109 R/W, 149 IPC ALLEGED RIOTING CRIMINAL INTIMIDATION, WRONGFUL RESTRAINT BY WAY OF ABETMENT AND UNLAWFUL ASSEMBLY |
| 4 | CC NO 13861/2022 XI MM MANORANJAN COMPLEX, TSPSC BUILDING, HYDERABAD | NOT APPLICABLE | NOT APPLICABLE | SEC 200 OF CR.P.C. R.W 138 AND 142 OF NI ACT AND 420 OF IPC AS AUTHORIZED SIGNATORY OF CHEQUE ISSUED BY IND BARATH POWER INFRA LIMITED ON ACCOUNT OF IND BARATH POWER (MADRAS) LIMITED IN WHICH MR. K RAGHU RAMA KRISHNA RAJU WAS A DIRECTOR |
| 5 | CC NO 9639/2022 XI MM MANORANJAN COMPLEX, TSPSC BUILDING, HYDERABAD | NOT APPLICABLE | NOT APPLICABLE | SEC 200 OF CRPC R.W. 138 AND 142 OF NI ACT AND 420 OF IPC AS AUTHORIZED SIGNATORY OF CHEQUE ISSUED BY IND BARATH ENERGY (UTKAL) LIMITED IN WHICH MR.K.RAGHURAMA KRISHNA RAJU WAS A DIRECTOR . PRESENTLY A-1 I.E. IND-BARATH ENERGY (UTKAL) LIMITED HAS BEEN ACQUIRED BY JSW ENERGY LIMITED PURSUANT TO THE RESOLUTION PLAN SUBMITTED UNDER IBC CODE 2016 AND APPROVED BY NCLT, HYDERABAD |
| 6 | CR NO.34/2022 47TH COURT, ADDL. CMM, ESPLANADE, MUMBAI | FIR NO.0040 DATED 27.01.2022 WITH ECONOMIC OFFENCE WING, GOREGAON POLICE STATION, THANE, MUMBAI | CRL.WP NO.2197/2022 WAS FILED BEFORE HIGH COURT OF BOMBAY FOR QUASHING OF THE FIR. BY INTERIM ORDER DT: 04.07.2022, THE HON'BLE COURT ACCEPTED THE STAND OF APP TO NOT ARREST IF PETITIONER APPEARS PURSUANT TO THE SUMMONS. | 406, 409, 420 & 34 OF IPC 1860 ALLEGED NON-PAYMENT OF AGREEMENT AMOUNT OF RS.25 CRORES BY COMPANIES, IND BARATH POWER GENCOM LIMITED AND IND BARATH THERMAL POWER LIMITED, OF WHICH MR.RAGHURAMA KRISHNA RAJU WAS A DIRECTOR |
| 7 | NOT APPLICABLE | FIR NO.18/2022 DATED 13.01.2022 BEFORE CHINTALAPUDI P.S, ANDHRA PRADESH | CRLP NO.641/2022 FILED BEFORE HIGH COURT OF ANDHRA PRADESH SEEKING QUASHING OF FIR. BY INTERIM ORDER DT:14.12.2022, THE COURT DIRECTED STAY OF ALL FURTHER PROCEEDINGS PURSUANT TO REGISTRATION OF FIR. | 153A, 500IPC, 3(1) (U) OF SCS STS (POA) ACT ON COMPLAINT ALLEGING THAT INTERVIEW GIVEN BY MR.K.RAGHURAMA KRISHNA RAJU IN ABN NEWS CHANNEL IS PROMOTING ENMITY AND ILL WILL BETWEEN TWO RELIGIONS, FIR REGISTERED FOR OFFENCE OF DEFAMATION AND PROMOTING ENMITY UNDER IPC AND SC ST POA ACT |
| 8 | NOT APPLICABLE | FIR NO.12/2021 DATED 14.05.2021 BEFORE C.I.D 2 P.S, MANGALAGIRI,ANDHRA PRADESH | CRIMINAL APPEAL NO.515 OF 2021 (ARISING OUT OF SLP (CRIMINAL) NO. 3785 OF 2021) FILED BEFORE HOM'BLE SUPREME COURT OF INDIA FOR SEEKING QUASHING OF FIR. BY ORDER DATED 21.05.2021 GRANTED BAIL BY WAY OF ENLARGEMENT. | 124A, 153A, 505 R/W 120B IPC ALLEGED PUBLIC MISCHIEF, SEDITION, PROMOTING ENMITY BETWEEN GROUPS ON GROUNDS OF RELIGION AND CRIMINAL CONSPIRACY; ON THE BASIS OF SPEECH ON NEWS CHANNELS. |
| 9 | NOT APPLICABLE | RCBD1/2021/E/002 DATED 24.3.2021 BEFORE CBI, BSFB, NEW DELHI | CRL OP NO. 28726/2023 WAS FILED BEFORE HON'BLE HIGH COURT OF MADRAS SEEKING QUASHING OF THE FIR | 120-B READ WITH 420, 467, 468, 471 OF IPC 1860 13(2) READ WITH 13(1) (D) OF PC ACT 1988 ALLEGED CRIMINAL CONSPIRACY, CHEATING, FORGERY OF VALUABLE SECURITY, FORGERY FOR THE PURPOSE OF CHEATING, USING FORGED DOCUMENTS AS GENUINE AND CRIMINAL MISCONDUCT BY PUBLIC SERVANT. |
| 10 | NOT APPLICABLE | FIR NO.32/2021 DATED 25.02.2021 BEFORE BEFORE BHIMAVARAM 2 TOWN P.S, ANDHRA PRADESH | CRLP NO 1580/2021 FILED BEFORE HIGH COURT OF ANDHRA PRADESH SEEKING QUASHING OF FIR. BY INTERIM ORDER DATED 18.03.2021 THE COURT GRANTED INTERIM DIRECTION TO NOT TO TAKE ANY COERCIVE STEPS AGAINST PETITIONER. | 420, 506 R/W 34 IPC & SEC 3(1)(R), 3(1) (S) AND 3 (2)(VA) OF SCS & STS (POA) AMENDMENT ACT 2015, ALLEGED CHEATING AND CRIMINAL INTIMIDATION AGAINST PERSON BELONGING TO SCHEDULED CASTE |
| 11 | NOT APPLICABLE | FIR NO.76/2021 DATED 25.02.2021 BEFORE PODURU P.S, ANDHRA PRADESH | CRLP NO 1578/2021 FILED BEFORE HIGH COURT OF ANDHRA PRADESH SEEKING QUASHING OF FIR. BY INTERIM ORDER DATED 18.03.2021 THE COURT GRANTED INTERIM DIRECTION TO NOT TO TAKE ANY COERCIVE STEPS AGAINST PETITIONER. | 153 (A) IPC ALLEGED PROMOTING ENMITY BETWEEN DIFFERENT GROUPS ON RELIGION AND CASTE. |
| 12 | NOT APPLICABLE | FIR NO.69/2021 DATED 25.02.2021 BEFORE ACHANTA P.S., ANDHRA PRADESH | HIGH COURT STAY PENDING VIDE CRLP NO.1581/2023 | 153 (A) IPC ALLEGED PROMOTING ENMITY BETWEEN GROUPS ON GROUNDS OF RELIGION; BY SPEECH ON NEWS CHANNELS |

మిగతా 3లో...

## టిడిపి, జనసేన కూటమిని ఆదరించాలి

**మాజీ ఎంఎల్ఎ బండారు మాధవ నాయుడు**

**మొగల్తూరు:** తొందర్లో జరగనున్న ఎన్నికల్లో టిడిపి, జనసేన కూటమిని ఆదరించాలని మాజీ ఎంఎల్ఎ బండారు మాధవ నాయుడు ప్రజలను కోరారు. గురువారం సాయంత్రం మండలంలోని శేరేపాలెం గ్రామంలో ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలోని ప్రతి ఇంటికీ వెళ్లి టిడిపి, జనసేన ఎన్నికల మేనిఫెస్టోని ప్రజలకు అందించి వాటిని వివరించారు. నర్సాపురం నియోజకవర్గ జనసేన ఎంఎల్ఎ అభ్యర్థి బొమ్మిడి నాయకర్, ఎంపీ అభ్యర్థి శ్రీనివాస వర్మలను ఆదరించాలని కోరారు. ఈ ప్రచారంలో మైలబత్తులా రాంబాబు, కోటి ఉన్నారు.

## పివిఎల్ ప్రచారం

**ఆకివీడు:**సంక్షేమ పథకాలు ప్రజలందరికీ అందాలనేదే తమ లక్ష్యమని వైసిపి అభ్యర్థి పివిఎల్ నరసింహారాజు అన్నారు. పథకాలు తిరిగి కొనసాగాలంటే జగన్ ముఖ్యమంత్రి కావాలన్నారు. మండలంలోని చెరుకుమల్లి, మందపాడు, అయిభీమవరంలో ఆయన ప్రచారం నిర్వహించారు. జగన్ ముఖ్యమంత్రి కావడానికి తమ అమూల్యమైన ఓట్లు వేసి గెలిపించాలని ఆయన ఓటర్లను విజ్ఞప్తి చేశారు.

## టిడిపిలోకి పలువురు

**ముసునూరు:** నారా చంద్రబాబు నాయుడు పరిపాలన బాగుంటుందనే ఉద్దేశంతో వైసిపి నుంచి టిడిపిలోకి వస్తున్నారని టిడిపి నూజివీడు నియోజకవర్గం ఎంఎల్ఎ అభ్యర్థి కొలుసు పార్థసారథి అన్నారు. గురువారం ముసునూరు మండలం గోగులంపాడు గ్రామానికి చెందిన పెద్దినేని కృష్ణమోహన్(సొసైటీ ప్రెసిడెంట్), పెద్దినేని చంద్రశేఖర్, పెద్దినేని వెంకట సత్యనారాయణ, పెద్దినేని సాయిబాబు, వీరుతో పాటు మరో 50 కుటుంబాల వారు టిడిపి కార్యాలయంలో పార్థసారథి సమక్షంలో టిడిపిలో చేరారు.

# ఇండియా బ్లాక్ అభ్యర్థులను గెలిపించాలి

### కాంగ్రెస్ ఉండి ఎంఎల్ఎ అభ్యర్థి వేగేశ్న వెంకట గోపాలకృష్ణంరాజు

**ప్రజాశక్తి - కాళ్ల**

ప్రజాస్వామ్యం మనుగడ సాధించాలంటే ఇండియా బ్లాక్ అభ్యర్థులను గెలిపించాలని ఓటర్లను కాంగ్రెస్ ఉండి ఎంఎల్ఎ అభ్యర్థి వేగేశ్న వెంకట గోపాలకృష్ణంరాజు కోరారు. మండలంలోని సోమరాజు గరువు, కాళ్ళకూరు గ్రామాల్లో గురువారం ప్రచారం నిర్వహించారు. భావితరాల భవిష్యత్తు మారాలంటే పాలన మారాలని ఇంటింటా ప్రచారం నిర్వహించారు. కాంగ్రెస్ మేనిఫెస్టోలో వివరాలతో కూడిన కరపత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రానికి ప్రత్యేక హోదా అమలు చేయడంతో పాటు ప్రభుత్వ రంగ సంస్థ విశాఖ ఉక్కును ప్రయివేటు పరం కాకుండా కాపాడేది కాంగ్రెస్ మాత్రమేనని పునరుద్ఘాటిస్తూ కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపించాలని అభ్యర్థించారు. ఈ ప్రచారంలో ఆకివీడు మండల కాంగ్రెస్ అధ్యక్షులు చింతా అది శేషు, జిల్లా నాయకులు కొండా రాజేష్, వేగేశ్న రామరాజు, బొర్రా పార్థు పాల్గొన్నారు.



ఎన్నికల ప్రచారంలో గోపాలకృష్ణంరాజు

# బిజెపి పొత్తు, తొత్తు పార్టీలకు గుణపాఠం చెప్పాలి

### సిఐటియు జిల్లా అధ్యక్షులు జెఎన్‌వి గోపాలన్

**ప్రజాశక్తి - ఉండి**

కార్మిక చట్టాలను నిర్వీర్యం చేసే బిజెపి, దానికి సహకరించే పొత్తు, తొత్తు పార్టీలకు ఎన్నికల్లో తగిన గుణపాఠం చెప్పాలని సిఐటియు జిల్లా అధ్యక్షులు జెఎన్‌వి గోపాలన్ అన్నారు. గురువారం ఉండి మండలం మహదేవపట్నం గ్రామంలోని కార్మికులతో ఆయన మాట్లాడుతూ ఎన్నో ప్రాణ త్యాగాలతో సాధించుకున్న కార్మిక చట్టాలను నాలుగు లేబర్ కోడ్‌లుగా మార్చి, యజమానులకు అనుకూలంగా కార్మికులపై పనిభారం మోపేందుకు సిద్ధపడిన కేంద్రంలోని బిజెపి ప్రభుత్వానికి, దానికి ప్రత్యక్షంగా, పరోక్షంగా సహకరిస్తున్న టిడిపి, జనసేన, వైసిపిలకు ఈనెల 13వ తేదీన జరిగే సార్వత్రిక ఎన్నికల్లో తగిన గుణపాఠం చెప్పాలని కార్మికులను కోరారు. బిజెపి ప్రభుత్వ రంగ సంస్థలను ప్రయివేటీకరిస్తూ, కార్పొరేట్లకు చౌక ధరలకు ధారాదత్తం చేస్తుందని, ఇండియా కూటమితోనే ప్రభుత్వ రంగ సంస్థల ప్రయివేటీకరణకు అడ్డుకట్ట పడుతోందన్నారు. ప్రతిఒక్కరూ ఇండియా వేదిక అభ్యర్థుల విజయానికి సహకరించాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా నాయకులు ధనికొండ శ్రీనివాస్, కార్మికులు పాల్గొన్నారు.

కరపత్రాలు అందిస్తున్న గోపాలన్

# మళ్లీ జగనన్నను ముఖ్యమంత్రిని చేయాలి

### గుడాల మంగతాయారు

**ప్రజాశక్తి - పాలకొల్లు రూరల్**

మునుపెన్నడూ లేనివిధంగా జగనన్న ప్రభుత్వం ప్రజల కోసం పనిచేసిందని, ప్రజలకు మంచి చేసింది కాబట్టే ప్రజలు జగనన్నను మళ్లీ ముఖ్యమంత్రిని చేస్తామని మాకు చెప్పడం చాలా ఆనందంగా ఉందని వైసిపి ఎంఎల్ఎ అభ్యర్థి గుడాల శ్రీహరి గోపాలరావు(గోపి) సతీమణి గుడాల మంగతాయారు అన్నారు. పాలకొల్లు మండలం యాళ్ళవానీ గరువు ఎన్నికల ప్రచార కార్యక్రమంలో భాగంగా మంగతాయారు ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా మంగతాయారు మాట్లాడుతూ మీ ఇంటి బిడ్డగా మీకు సేవచేసుకోనే అవకాశం ఇవ్వండని ఆమె ఓటర్లను అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి చిట్టూరి కనకమహాలక్ష్మి ఏడుకొండలు, రాష్ట్ర మహిళా కార్యదర్శి మద్దా చంద్రకళ పాల్గొన్నారు.

## ముమ్మరంగా టిడిపి అభ్యర్థుల ప్రచారం

**కామవరపుకోట:**మండలంలోని 15 గ్రామ పంచాయతీల్లో టిడిపి మేనిఫెస్టోలో పెట్టిన సూపర్ సిక్స్ పథకాల గురించి, టిడిపి ఏలూరు పార్లమెంట్ అభ్యర్థి పుట్టా మహేష్ యాదవ్, టిడిపి చింతలపూడి నియోజకవర్గ అభ్యర్థి సొంగా రోషన్ కుమార్‌లను గెలిపించాలని కోరుతూ ప్రచారం ముమ్మరం చేశారు. ప్రతి టిడిపి నాయకుడు, కార్యకర్త ప్రతి ఇంటికీ వెళ్లి ఎన్నికల ప్రచారం ఉత్సాహంగా నిర్వహిస్తున్నారు. రామన్నపాలెం గ్రామపంచాయతీలో గ్రామ కమిటీ అధ్యక్షుడు జాలపర్తి రాంబాబు, మాజీ ఎంపిపి మద్దిపోటి నాగేశ్వరరావు, టిడిపి నాయకుల ఆధ్వర్యంలో బుధవారం రాత్రి ప్రచారం ముమ్మరంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు మద్దిపోటి నాగలింగేశ్వరరావు, టిడిపి, జనసేనకు చెందిన నాయకులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్‌తోనే చేతివృత్తులకు ఉపాధి

### నరసాపురం నియోజకవర్గ అభ్యర్థి కానూరి బుజ్జి

**నరసాపురం:** కాంగ్రెస్ ప్రభుత్వంలో చేతివృత్తుల వారికి ఉపాధి అవకాశాలు కల్పిస్తామని కాంగ్రెస్ నరసాపురం నియోజకవర్గ అభ్యర్థి కానూరి ఉదయ భాస్కర్ కృష్ణ ప్రసాద్(బుజ్జి) అన్నారు. పట్టణంలో నందమూరి కాలనీ, రైతు బజార్ ప్రాంతంలో కానూరి బుజ్జి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా బుజ్జి మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే గృహ లక్ష్మీ పథకం, పెన్షన్ పథకం అమలు చేస్తామన్నారు. కరోనా తర్వాత వ్యాపారాలు నష్టపోయారని, కాంగ్రెస్ ప్రభుత్వంలో వ్యాపారాలకు అండగా ఉంటామన్నారు. వ్యాపారుల సమస్యలు ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి, ఆర్థికంగా నిలబడేందుకు కృషి చేస్తానన్నారు. కార్యక్రమంలో కవురు పెద్దిరాజు పాల్గొన్నారు.

ప్రచారంలో కానూరి బుజ్జి

2 తరువాయి...


| | | | | |
|---|---|---|---|---|
| 13 | NOT APPLICABLE | FIR NO.66/2021 DATED 25.02.2021 BEFORE PENUGONDA P.S. ANDHRA PRADESH | HIGH COURT STAY PENDING VIDE CRLP NO.1579/2023 | 153 (A) IPC ALLEGED PROMOTING ENMITY BETWEEN GROUPS ON GROUNDS OF RELIGION AND CASTE AND CAUSING BREACH TO THE TRANQUILITY OF THE PUBLIC IN THE SOCIETY |
| 14 | NOT APPLICABLE | FIR NO.50/2021 DATED 25.02.2021 BEFORE PENUMANTRA P.S. ANDHRA PRADESH | HIGH COURT STAY PENDING VIDE CRLP NO.1577/2021 | 153 (A) IPC ALLEGED PROMOTING ENMITY BETWEEN GROUPS ON GROUNDS OF RELIGIOUS GROUPS AND CASTES BY THIS WORDS |
| 15 | NOT APPLICABLE | FIR NO.38/2021 DATED 25.02.2021 BEFORE NARASAPURAM RURAL P.S. ANDHRA PRADESH | CRLP NO 1576/2021 FILED BEFORE HIGH COURT OF ANDHRA PRADESH SEEKING QUASHING OF FIR. BY INTERIM ORDER DATED 18.03.2021 THE COURT GRANTED INTERIM DIRECTION TO NOT TO TAKE ANY COERCIVE STEPS AGAINST PETITIONER. | 153-A, 295-A, 298, 505(2) OF IPC & SEC 67 OF THE INFORMATION TECHNOLOGY ACT ALLEGED PROMOTING ENMITY BETWEEN GROUPS ON GROUNDS OF RELIGION AND ACTS TO OUTRAGE RELIGIOUS FEELINGS |
| 16 | NOT APPLICABLE | RCBD1/2020/E/0006 DATED 06.10.2020 BEFORE CBI, BSFB, NEW DELHI | CHALLENGING THE CRIMINAL PROCEEDINGS, WRIT PETITION WAS FILED AND AGAINST THE ORDER DATED 06.12.2021 PASSED BY HIGH COURT, SLP WAS PREFERED BY WAY OF INTERIM ORDER DT: 30.09.2022, HON'BLE SUPREME COURT DIRECTED CBI NOT TO PROCEED FURTHER IN THE MATTER FOR THE TIME BEING. | 120-B & 420 OF IPC, 1860; 13(2) READ WITH 13(1) (D) OF PC ACT, 1988 ALLEGED CRIMINAL CONSPIRACY, CHEATING AND CRIMINAL MISCONDUCT BY UNKNOW PUBLIC SERVANTS. |
| 17 | NOT APPLICABLE | FIR NO.151/2020 DATED 29.08.2020 BEFORE PODURU P.S. ANDHRA PRADESH | CRLP NO 1873/2021 FILED BEFORE HIGH COURT OF ANDHRA PRADESH SEEKING QUASHING OF FIR. BY INTERIM ORDER DATED 24.03.2021 THE COURT GRANTED STAY OF ALL FURTHER INVESTIGATION. | U/S 500, 505(1) ipc & SEC 156 (3) CRPC ALLEGED DEFAMATION, PUBLIC MISCHIEF AND RIOTING |
| 18 | NOT APPLICABLE | NOT APPLICABLE | NOT APPLICABLE | 190(1) CRPC FOR THE OFFENCE, PUNISHABLE UNDER SECTIONS 500 AND 505(1) IPC ALLEGED CORRUPTION, ALLEGATIONS LEVELLED AGAINST COMPLAINANT AND HIS SON AND ABUSING THE COMPLAINANT AND OTHER MEMBER(S) OF LEGISLATIVE ASSEMBLY OF TADEPALLIGUDEM, TANUKU, BHIMAVARAM AND NARASAPURAM AND TO PROMOTE ENMITY BETWEEN THE DIFFERENT CASTES AND SECTIONS OF PEOPLE |
| 19 | NOT APPLICABLE | RCBD1/2019/E/0003 DATED 29.04.2019 BEFORE CBI, BSFB, NEW DELHI | NOT APPLICABLE | 420,406 & 120-B OF IPC 1860 ALLEGED CHEATING, CRIMINAL BREACH OF TRUST AND CRIMINAL CONSPIRACY |

(B) Details about cases of conviction for criminal offences

| Sl. No. | Name of Court & date(s) of order(s) | Description of offence(s) & punishment imposed | Maximum punishment Imposed |
|---|---|---|---|
| 1 | NOT APPLICABLE | NOT APPLICABLE | NOT APPLICABLE |

Sd/- Kanumuru Raghu Rama Krishna Raju
No.60 Undi Assembly TDP Contesting Candidate

# 13,656 పోస్టల్ బ్యాలెట్ ఓట్లు

## కలెక్టర్ సుమిత్‌కుమార్

**ప్రజాశక్తి - భీమవరం**

ఉద్యోగులు పోస్టల్ బ్యాలెట్ విజయవంతంగా కొనసాగుతుందని గురువారం నాటికీ జిల్లాలో 13,656 మంది ఉద్యోగులు పోస్టల్ బ్యాలెట్ ఓటును వినియోగించుకున్నారని జిల్లా ఎన్నికల అధికారి సుమిత్ కుమార్ తెలిపారు. ఈ నెల 6 నుంచి 8వ తేదీ వరకు నాలుగు రోజులుగా నియోజకవర్గాల వారీగా ఏర్పాటుచేసిన ఫెసిలిటేషన్ సెంటర్లలో పోస్టల్ బ్యాలెట్‌ను 13,177 మంది వినియోగించుకోవడం జరిగిందని తెలిపారు. గురువారం నిర్వహించిన పోస్టల్ బ్యాలెట్‌లో 479 మంది పోస్టల్ బ్యాలెట్‌ను వినియోగించుకోగా మొత్తం 13,656 మంది వినియోగించుకున్నారని చెప్పారు. ఆచంటలో 28 మంది, పాలకొల్లులో 30 మంది, నరసాపురంలో 37 మంది, భీమవరంలో 255 మంది, ఉండిలో 34 మంది, తణుకులో 32 మంది, తాడేపల్లిగూడెంలో 63 మంది పోస్టల్ బ్యాలెట్‌ను వినియోగించుకున్నారన్నారు. శుక్ర, శనివారాల్లో కూడా సంబంధిత నియోజకవర్గాల రిటర్నింగ్ అధికారుల కార్యాలయాలలో పోస్టల్ బ్యాలెట్ నిర్వహించడం జరుగుతుందని, అర్హులైన ఉద్యోగులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.

# ‘టిడిపి కూటమి విజయానికి సహకరించాలి’

**ప్రజాశక్తి - మొగల్తూరు**

టిడిపి కూటమి విజయానికి ప్రజలు సహకరించాలని టిడిపి రాష్ట్ర కార్యనిర్వాహణాధికారి కొవ్వలి యతిరాజ రామ్మోహన్‌నాయుడు, నియోజకవర్గ ఇన్‌ఛార్జి పొత్తూరి రామరాజు కోరారు. జనంలోకి జనసేన కార్యక్రమంలో భాగంగా గురువారం ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు టిడిపి కూటమి ఎన్నికల మేనిఫెస్టో ప్రజలకు వివరించారు. రానున్న ఎన్నికల్లో జనసేన నరసాపురం ఎంఎల్ఎ అభ్యర్థి బొమ్మిడి నాయకర్‌ను, బిజెపి నరసాపురం ఎంపీ అభ్యర్థి శ్రీనివాసవర్మలను గెలిపించాలని కోరారు. ఈ ప్రచారంలో నాయకులు గుబ్బల నాగరాజు, మామిడిశెట్టి సత్యనారాయణ, కత్తిమండ ముత్యాలరావు, నిప్పులేడు తారక రామారావు, పాల రాంబాబు, పంపన భగవాన్, టిడిపి, జనసేన నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ప్రచారంలో టిడిపి నాయకులు

# సమస్యల పరిష్కారానికి కృషి చేస్తా

## ఫార్వర్డ్ బ్లాక్ ఉండి ఎంఎల్ఎ అభ్యర్థి శివరామరాజు




ప్రచారంలో శివరామరాజు

**ప్రజాశక్తి - ఆకివీడు**

నియోజకవర్గంలో సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని,అభివృద్ధికి పాటు పడతానని, రానున్న ఎన్నికల్లో తనను ఎంఎల్ఎగా గెలిపించాలని ఫార్వర్డ్ బ్లాక్ ఉండి ఎంఎల్ఎ అభ్యర్థి వేటుకూరి శివరామరాజు కోరారు. మండలంలోని చెరుకుమిల్లి, అయిభీమవరం, మందపాడు, దుంపగడప గ్రామాల్లో ఆయన గురువారం పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రానున్న ఎన్నికల్లో తనను గెలిపించాలని కోరారు.

# ప్రజలకు అండగా ఉంటాం

## కృష్ణంరాజు సతీమణి శ్యామలాదేవి

**ప్రజాశక్తి - మొగల్తూరు**

ప్రజలకు అండగా కీర్తిశేషులు, కేంద్ర మాజీ మంత్రి యువి.కృష్ణంరాజు కుటుంబ సభ్యులు ఎప్పుడూ ఉంటారని ఆయన సతీమణి శ్యామలాదేవి అన్నారు. మొగల్తూరులోని ఆమె ఇంటి వద్ద గురువారం సాయంత్రం నిర్వహించిన విలేకర్ల సమావేశంలో ఆమె మాట్లాడారు. రాష్ట్రంలో టిడిపి కూటమి అధికారంలోకి వస్తుందన్నారు. అనంతరం గ్రామంలో ఆమె ఎన్నికల ప్రచారం చేశారు. జనసేన నరసాపురం ఎంఎల్ఎ అభ్యర్థి బొమ్మిడి నాయకర్‌ను, బిజెపి నరసాపురం ఎంపీ అభ్యర్థి శ్రీనివాసవర్మలను గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు దాసరి బాబి, తిరుమని స్వామి, కవురు శ్రీను, మామిడిశెట్టి నరసింహరావు, సత్యనారాయణ పాల్గొన్నారు.



ప్రచారంలో శ్యామలాదేవి

## ఉండిలో ముగిసిన పోస్టల్ బ్యాలెట్ పోలింగ్

**ప్రజాశక్తి - ఉండి**

రాష్ట్ర ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు ఉండి తహశీల్దార్ కార్యాలయంలో రిటర్నింగ్ అధికారి ఛాంబర్‌లో గురువారం నాలుగో రోజు పోస్టల్ బ్యాలెట్ పోలింగ్ ప్రక్రియను కొనసాగించినట్లు అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారి కె.శ్రీనివాస్ తెలిపారు. ఉండి నియోజకవర్గంలో ఎన్నికల విధులు నిర్వహిస్తున్న 34 మంది ఉద్యోగులు పోస్టల్ బ్యాలెట్‌ను వినియోగించుకున్నారని చెప్పారు. నాలుగు రోజులుగా పోలైన పోస్టల్ బ్యాలెట్ ఓట్లు 1657, అందులో ఉండి నియోజకవర్గానివి 1453 ఓట్లు, ఇతర జిల్లాలవి 204 ఓట్లు అని ఉండి నియోజకవర్గ అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారి కె.శ్రీనివాస్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు.

## డైమండ్స్, బంగారం, వెండి పట్టివేత

**ప్రజాశక్తి - భీమవరం రూరల్**

ఎన్నికల తనిఖీల్లో భాగంగా లోసరి చెక్‌పోస్ట్ వద్ద గురువారం రాత్రి పోలీసులు సుమారు రూ.1,87,74,436 విలువైన డైమండ్స్, బంగారం, వెండి వస్తువులను రూరల్ సిఐ వై.సత్తికిషోర్, ఎస్ఐ డి.రాజు స్వాధీనం చేసుకున్నారు. తనిఖీల్లో భాగంగా ఒక వాహనంలో ఇఎస్ఎంఎస్ కొరియర్ సర్వీస్‌లో 179 గ్రాముల డైమండ్స్, 2.5 కిలోల బంగారం, 5.5 కిలోల వెండి వస్తువులను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. వీటికి కొరియర్ దగ్గర సరైన పత్రాలు లేవని దీంతో ఈ వస్తువులను స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు.

## నరసాపురంలో ‘మన కోసం మన నాయకర్’

**ప్రజాశక్తి - నరసాపురం**

పట్టణంలోని 15వ వార్డులో మన కోసం మన నాయకర్ కార్యక్రమం గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా జనసేన నరసాపురం ఎంఎల్ఎ అభ్యర్థి బొమ్మిడి నాయకర్, టిడిపి నియోజకవర్గ ఇన్‌ఛార్జి పొత్తూరి రామరాజు, టిడిపి నాయకులు కొవ్వలి యతిరాజా రామ్మోహన్‌నాయుడు ఇంటిటికి తిరుగుతూ ప్రచారం చేపట్టారు. ఈ కార్యక్రమంలో శ్రీమన్నారాయణ, కొప్పాడి రవి, కొల్లు పెద్దిరాజు, షేక్ హుస్సేన్, వీరాస్వామి, బొమ్మిడి కృష్ణమూర్తి, పోలిశెట్టి సాంబ, బొమ్మిడి కృష్ణ కుమారి, కొప్పాడి కృష్ణవేణి, తోట అరుణ పాల్గొన్నారు.

## బాధిత కుటుంబాలకు పరామర్శ

**ప్రజాశక్తి - మొగల్తూరు**

కీర్తిశేషులు, కేంద్ర మాజీ మంత్రి యువి.కృష్ణంరాజు శిష్యుడు కొల్లాటి చెన్నకేశవ సోదరుడు కొల్లాటి చంద్రరాజు ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు. చెన్నకేశవ, చంద్రరాజు కుటుంబసభ్యులను కృష్ణంరాజు సతీమణి శ్యామలాదేవి గురువారం కలిసి పరామర్శించారు.



ప్రచారంలో నిమ్మల రామానాయుడు

## టిడిపి కూటమికి 165 స్థానాలు : నిమ్మల

**ప్రజాశక్తి - పాలకొల్లు**

రాష్ట్రంలో 175 స్థానాలకు 165 స్థానాలు టిడిపి కూటమి కైవసం చేసుకుంటుందని ఎంఎల్ఎ నిమ్మల రామానాయుడు చెప్పారు. పాలకొల్లు నియోజకవర్గంలో గురువారం భారీ మోటార్ సైకిల్ ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీ పాలకొల్లు అంబేద్కర్ కళ్యాణ మండపం నుంచి ప్రారంభమైంది. పట్టణంలోని ప్రధాన రహదారి మీదుగా పెనుమదం ద్వారా నియోజకవర్గంలోని 32 గ్రామాల మీదుగా ర్యాలీ కొనసాగింది. ర్యాలీ అగ్రభాగాన ఎంఎల్ఎతో పాటు బిజెపి నరసాపురం ఎంపీ అభ్యర్థి భూపతిరాజు శ్రీనివాసవర్మ, మాజీ ఎంఎల్‌సి అంగర రామ్మోహన్, జనసేన, బిజెపి నేతలు ఉన్నారు. ఈ సందర్భంగా ఎంఎల్ఎ నిమ్మల మాట్లాడుతూ జగన్‌ను ఇంటికి సాగనంపేందుకు 13వ తేదీన జరగబోయే పోలింగ్ కోసం అన్ని తరగతుల ప్రజలు ఎదురు చూస్తున్నారఅన్నారు. జగన్‌కు అన్ని సర్వేలతో ఓటమి భయం పట్టుకుందన్నారు. జగన్ ప్రభుత్వంలో రైతులు, ఉద్యోగులు, కార్మికులు, బిసి, ఎస్‌సి, మహిళలు మోసపోయారన్నారు. జగన్ మళ్లీ వస్తే భూ యాజమాన్య హక్కు చట్టం అమలుతో ప్రజల ప్రయివేట్ ఆస్తులు వైసిపి నాయకుల చేతుల్లోకి వెళ్తాయన్నారు.

**నిమ్మల సతీమణి ప్రచారం**

**పోడూరు :** టిడిపి పాలకొల్లు ఎంఎల్ఎ అభ్యర్థి నిమ్మల రామానాయుడు విజయాన్ని కాంక్షిస్తూ ఆయన సతీమణి సూర్యకుమారి గురువారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. మండలంలోని పెనుమదం గ్రామంలో టిడిపి, జనసేన, బిజెపి శ్రేణులతో కలిసి ఆమె ఇంటింటికి వెళ్లి ఓట్లు అభ్యర్థించారు. రానున్న ఎన్నికల్లో నిమ్మల రామానాయుడును గెలిపించాలని కోరారు. టిడిపి కూటమితోనే రాష్ట్రాభివృద్ధి సాధ్యమన్నారు. ఈ ప్రచార కార్యక్రమంలో కడలి ఆంజనేయులు, పాల నాగలక్ష్మి, దేవరపు పద్మ, బాలం వరలక్ష్మి, దొంగ లావణ్య, యార్లగడ్డ విజయ కుమారి, పాముల దుర్గ పాల్గొన్నారు.

## ‘పోలవరం’.. కలవరం..!

(మొదటి పేజీ నుంచి)

వేలేరుపాడు, కుక్కునూరు, జీలుగుమిల్లి, బుట్టాయగూడెం మండలాల మీదుగా సాగింది. ఇది నిర్వాసితుల అంశం ఎజెండాలోకి తేవడంతోపాటు జగమొండిగా పేరొందిన వైసిపి ప్రభుత్వం సైతం నేతలతో నిర్వాసితుల సమస్యలపై చర్చించింది. దీంతో సిపిఎం పట్ల నిర్వాసితుల్లో సానుకూలత ఉంది. ఇది కాంగ్రెస్ అభ్యర్థికి కలిసొచ్చే అంశం. మోడీపై వ్యతిరేకతతో నిర్వాసిత కుటుంబాలు కాంగ్రెస్‌కు ఓటు వేసే అవకాశం ఉందని అంచనా వేస్తున్నారు. ఎంఎల్ఎ ఓటు సైతం అదేరీతిలో పడితే కాంగ్రెస్ అభ్యర్థికి పెద్దఎత్తున ఓట్లు వచ్చే అవకాశం ఉంటుంది. దీంతో పోలవరంలో గెలుపుపై రకరకాల ఊహాగానాలు నడుస్తున్నాయి. ఏం జరగనుందో తెలియాలంటే జూన్ నాలుగో తేదీ వరకూ ఆగాల్సిందే.

## జగన్‌కు ఓటెందుకు వేయాలి

(మొదటి పేజీ నుంచి)

చేస్తున్నారన్నారు. సిపిఎం, సిపిఐలు నీతి, నిజాయతీకి నిలువెత్తు నిదర్శనమన్నారు. మాజీ ఎంపీ కనుమూరి బాపిరాజు అందిస్తున్న సేవలు మరులేనివన్నారు.

**జిల్లా సమస్యలపై అవగాహన ఉన్న వ్యక్తి నాయుడు**

**సిపిఎం జిల్లా కార్యదర్శి బి.బలరాం**

కాంగ్రెస్ పార్టీలో సుదీర్ఘకాలం నుంచి పని చేస్తూ నరసాపురం పార్లమెంటు నియోజకవర్గం నుంచి కాంగ్రెస్ అభ్యర్థిగా పోటీ చేస్తున్న కెబిఆర్.నాయుడు జిల్లా సమస్యలపై అవగాహన ఉన్న వ్యక్తి అని సిపిఎం పశ్చిమగోదావరి జిల్లా కార్యదర్శి బి.బలరాం అన్నారు. ఢిల్లీ స్థాయిలో పని చేసిన నాయుడు ఎంపీ అభ్యర్థిగా గెలిస్తే జిల్లా సమస్యలను ఢిల్లీ దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించేందుకు కృషి చేస్తారన్నారు. ఎంపీ అభ్యర్థి నాయుడుతోపాటు భీమవరం ఎంఎల్ఎ అభ్యర్థి అంకెం సీతారాం, ఇతర ఆరు అసెంబ్లీ స్థానాలకు సంబంధించిన కాంగ్రెస్ అభ్యర్థులకు ఓట్లు వేసి గెలిపించాలని కోరారు. ఇండియా వేదికలో భాగస్వాములైన సిపిఎం, సిపిఐ బలపరిచిన కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపించాలని కోరుతూ శుక్రవారం భీమవరంలో నిర్వహించబోయే భారీ బహిరంగ సభను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. పట్టణంలో సాయంత్రం నాలుగు గంటలకు భారీ ర్యాలీ, అనంతరం ప్రకాశంచౌక్‌లో నాలుగున్నర గంటలకు ఏర్పాటు చేసిన బహిరంగ సభకు సిపిఎం పొలిట్‌బ్యూరో సభ్యులు బివి.రాఘవులు ముఖ్యవక్తగా విచ్చేస్తున్నారని చెప్పారు. రాజస్థాన్ మాజీ ఎంపీ ముల్చంద్ మీనా, సిపిఐ జిల్లా కార్యదర్శి కోనాల భీమారావు, కాంగ్రెస్ భీమవరం ఎంఎల్ఎ అభ్యర్థి అంకెం సీతారాం పాల్గొన్నారు.

## పోలింగ్‌కు సర్వంసిద్ధం

(మొదటి పేజీ నుంచి)

ప్రథమ చికిత్సా సేవలను అందుబాటులో ఉంచుతున్నామన్నారు. వెయ్యికి మించి ఓట్లున్న పోలింగ్ కేంద్రాల వద్ద ఫ్లడ్‌లైట్లు, జనరేటర్లు అందుబాటులో ఉంచుతున్నామన్నారు. ఆశాలు, ఎఎన్ఎంలను పోలింగ్ కేంద్రాల వద్ద అత్యవసర మందులతో అందుబాటులో ఉంచడంతోపాటు ఒకే ప్రాంతంలో ఎక్కువ పోలింగ్ కేంద్రాలు ఉన్నచోట మెడికల్ ఆఫీసరును కూడా అందుబాటులో ఉంచుతున్నామన్నారు. ప్రతి పోలింగ్ కేంద్రం వద్ద ఆయా పాఠశాలల్లో ఉన్న పబ్లిక్ అడ్రస్ సిస్టమ్‌లను వినియోగించుకోవాలన్నారు. ప్రతి పోలింగ్ కేంద్రం వద్ద బిఎల్ఒ, పిఒ, ఎస్‌హెచ్‌ఒ తదితరుల ఫోన్ నెంబర్లను అందుబాటులో ఉంచుతున్నట్లు తెలిపారు. వంద మీటర్ల పరిధిలో బారికేడింగులు ఏర్పాటుతోపాటు ఓటర్ల జాబితా మార్కిడి కాపీలను శుక్రవారంకల్లా పూర్తి చేస్తున్నామన్నారు. ఓటర్ల స్లిప్పుల పంపిణీ 99 శాతం పూర్తయిందన్నారు. 1083 పోలింగ్ ప్రాంతాల్లో విభిన్నప్రతిభావంతులు ఓటు వేసేందుకు సౌకర్యంగా 1100 వీల్ ఛైర్‌లను, రెడ్‌క్రాస్ కార్యకర్తలను అందుబాటులో ఉంచుతున్నామన్నారు. ఇవిఎంల భద్రతకు మూడంచెల భద్రతను కల్పిస్తున్నామన్నారు. పోలింగ్ పూర్తయి డిస్ట్రిబ్యూషన్ కేంద్రానికి చేరుకున్న ముఖ్యంగా మహిళా సిబ్బందిని ఆయా హెడ్ క్వార్టర్లకు చేర్చేందుకు బస్సు సౌకర్యం కల్పిస్తున్నామన్నారు. జిల్లా ఎస్‌పి డి.మేరీప్రశాంతి మాట్లాడుతూ ఎన్నికల నేపథ్యంలో జిల్లాలో శాంతిభద్రతల నిర్వహణకు పటిష్ట రక్షణ చర్యలు తీసుకున్నట్లు వివరించారు. సమస్యాత్మక పోలింగ్ కేంద్రాల వద్ద అదనపు కేంద్ర బలగాలతో భద్రతా ఏర్పాట్లు చేశామన్నారు. అన్ని పోలింగ్ కేంద్రాల పరిధిలో ఇప్పటికే ఫ్లాగ్‌మార్చ్ నిర్వహించారన్నారు.

## 'జగన్ హయాంలో అభివృద్ధి శూన్యం'

**బుట్టాయగూడెం:** రాష్ట్రంలో గడిచిన ఐదు సంవత్సరాల కాలంలో జగన్ రెడ్డి పాలనలో అన్నివర్గాల ప్రజలు తీవ్రమైన ఇబ్బందులు ఎదుర్కొన్నారని, ముఖ్యంగా రాష్ట్రానికి జీవనాడి అయిన పోలవరం ప్రాజెక్టు నిర్మాణం చంద్రబాబు హయాంలో 72 శాతం పూర్తి చేస్తే, జగన్ ముఖ్యమంత్రి అయ్యాక ప్రాజెక్ట్ నిర్మాణాన్ని నిర్లక్ష్యం చేశారని మాజీమంత్రి దేవినేని ఉమా మహేశ్వరరావు, పశ్చిమగోదావరి జిల్లా మాజీ డిసిసిబి ఛైర్మన్ కరాటం రాంబాబు అన్నారు. బుట్టాయగూడెంలోని టిడిపి నియోజకవర్గం కన్వీనర్ బొరగం శ్రీనివాసులు క్యాంపు కార్యాలయంలో జరిగిన మీడియా సమావేశంలో వారు మాట్లాడుతూ చింతలపూడి లిఫ్ట్ ఇరిగేషన్ నిర్మాణాన్ని గాలికి వదిలేశారని, రైతుల నోట్లో మట్టి కొట్టారని, పోలవరం ప్రాజెక్టు నిర్వాసితుల బాధలు వర్ణనాతీతమని అన్నారు. ఐదు సంవత్సరాల జగన్ పాలనకు చరమగీతం పాడటానికి ఈనెల 13వ తేదీన అందరూ టిడిపి ఏలూరు పార్లమెంట్ కూటమి ఎంపీ అభ్యర్థి పుట్టా మహేష్ కుమార్ యాదవ్ ఎన్నికల గుర్తు సైకిల్, పోలవరం నియోజకవర్గం కూటమి ఎంఎల్ఎ అభ్యర్థి చిర్రి బాలరాజుని గాజుగ్లాసు గుర్తుపై ఓట్లు వేసి భారీ మెజారిటీతో గెలిపించాలన్నారు. నియోజకవర్గంలో వరదల సమయంలో కానీ, పార్టీ కార్యక్రమాల పట్ల కానీ బొరగం శ్రీనివాసులు చేసిన సేవలు అభినందనీయమని అన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి నియోజకవర్గం పరిశీలకులు అనపర్తి వెంకటనారాయణ, జనసేన నియోజకవర్గ పరిశీలకులు సౌజన్య ఉన్నారు.

## ప్రభుత్వ ఐటిఐలో అడ్మిషన్లు ప్రారంభం

ప్రజాశక్తి - ఆచంట

ఆచంటలోని ప్రభుత్వ పారిశ్రామిక శిక్షణా సంస్థ(ఐటిఐ)లో 2024-2025 విద్యా సంవత్సరం మొదటి విడత కౌన్సిలింగ్‌కు ఆన్‌లైన్ వెబ్ సైట్ iti. ap. gov.in ద్వారా అడ్మిషన్లు ప్రారంభిస్తున్నట్లు ఐటిఐ ప్రిన్సిపల్ వెంకట సత్యనారాయణ రాజు గురువారం విలేకరులకు తెలిపారు. పదో తరగతి ఉత్తీర్ణులైన విద్యార్థులు ఎస్ఎస్‌సి మార్కుల మెమో, టీసీ, ఆధార్ కార్డ్, స్టడీ, కుల ధృవీకరణ పత్రాల జిరాక్స్ కాపీలతో రెండు పాస్‌పోర్ట్ ఫోటోలు జతపరిచి జిరాక్స్ కాపీలను జూన్ 10వ తేదీ సోమవారం సాయంత్రం ఐదు గంటల లోపు ప్రభుత్వ ఐటిఐ ఆచంట కాలేజీలో అందించాలని ఆయన వివరించారు. కౌన్సిలింగ్ వివరాలు త్వరలో తెలియపరుస్తామన్నారు. మరిన్ని వివరాలకు 9490111002 కు సంప్రదించాలని తెలిపారు.

**శిక్షణ ఇచ్చే ట్రేడులు:** ఎలక్ట్రీషన్, ఫిట్టర్, ఆర్ అండ్ ఏసి మెకానిక్, మోటార్ మెకానిక్, డ్రాఫ్ట్ మ్యాన్ సివిల్ ట్రేడ్లు అందుబాటులో ఉన్నాయన్నారు. కోర్సుల వ్యవధి రెండు సంవత్సరాలు. ఆచంట పరిసర ప్రాంతాల విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ప్రిన్సిపల్ వెంకట సత్యనారాయణ రాజు కోరారు.

## టిడిపిలోకి పలువురు

**టి.నరసాపురం:** మండలంలోని రాజుపోతేపల్లి గ్రామంలో మాజీ జెడ్‌పిటిసి సభ్యులు నల్లూరి వెంకట చలపతి రావు ఆధ్వర్యంలో నల్లూరి వెంకటేశ్వరరావుతో పాటు 50 కుటుంబాలు వైసిపి నుంచి టిడిపిలోకి గురువారం చేరారు. టిడిపి పోలవరం నియోజకవర్గం ఇన్‌చార్జి బొరగం శ్రీనివాసులు వారికి పార్టీ కండవా కప్పి సాధారంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా శ్రీనివాసులు మాట్లాడుతూ ఎన్‌డిఏ కూటమితోనే రాష్ట్రాభివృద్ధి సాధ్యం అన్నారు. ఈ కార్యక్రమంలో నాయుడు రామకృష్ణారావు గౌడ్, బొంతు సత్యనారాయణ పాల్గొన్నారు.

## ఇండియా వేదిక అభ్యర్థులను గెలిపించాలి

### సిఐటియు మండల కార్యదర్శి కె.తవిటి నాయుడు

ప్రజాశక్తి - ఆకివీడు

ఈనెల 13వ తేదీన జరగనున్న సార్వత్రిక ఎన్నికల్లో ఇండియా వేదిక బలపరిచిన అభ్యర్థి వేగేసిన వెంకట గోపాలకృష్ణన్ రాజుకు ఓటు వేసి గెలిపించాలని సిఐటియు మండల కార్యదర్శి కె.తవిటి నాయుడు విజ్ఞప్తి చేశారు. గురువారం స్థానిక బజారు ముఠా, రైస్ మిల్లు కార్మికుల వద్దకు వెళ్లి ప్రచారం ప్రారంభించి, కరపత్రాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా తవిటి నాయుడు మాట్లాడుతూ గత పది సంవత్సరాల్లో మోడీ రాష్ట్రానికి చేసింది ఏమీ లేదన్నారు. ఇచ్చిన హామీలు ఒక్కటీ అమలు చేయలేదని, పైగా అధికభారాలు వేసి ప్రజలను పీడించారన్నారు. ప్రత్యేక హామీ పేరుతో ప్రజలను మోసం చేశారన్నారు. అవకాశం వచ్చినప్పుడల్లా రాష్ట్ర ప్రజలను మోడీ దగా చేశారని, మరోసారి దగా పడద్దన్నారు. రానున్న ఎన్నికల్లో కేంద్రంలో బిజెపి ప్రభుత్వానికి, రాష్ట్రంలో వైసిపి, టిడిపిలను ఓడించి కాంగ్రెస్ బ్లాక్ అభ్యర్థిని గెలిపించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు మండల అధ్యక్షులు పెంకె అప్పారావు, సభ్యులు బర్నాల అప్పలనాయుడు, బివి వర్మ, తమ్మిశెట్టి కృష్ణ, పంపన రమణ, మణిపూరి సత్యం పాల్గొన్నారు.



కార్మికులకు కరపత్రాలు అందిస్తున్న తవిటినాయుడు

## సమయం లేదు.. జగన్‌ను సాగనంపుదాం : బొలిశెట్టి

ప్రజాశక్తి - తాడేపల్లిగూడెం

రాష్ట్రాన్ని పట్టి పీడించిన అవినీతి అనకొండ, మన యువత భవిష్యత్తు హరించిన వైరస్ జగన్‌ను సాగనంపేందుకు సమయం లేదు అంతా సన్నద్ధం కావాలని జనసేన ఎంఎల్ఎ అభ్యర్థి బొలిశెట్టి శ్రీనివాస్ కోరారు. పెంటపాడు మండలం, రామచంద్రాపురం, మీన వల్లూరు, బి.కొండేపాడు, కోరుమిల్లి, రావిపాడు, చింతపల్లి గ్రామాల్లో టిడిపి నియోజకవర్గ కన్వీనర్ ఈతకోట వలవల బాబ్జి, బిజెపి నియోజకవర్గ ఇన్‌ఛార్జి తాతాజీలతో కలిసి గురువారం ఆయన ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా బొలిశెట్టి శ్రీనివాస్ మాట్లాడుతూ ప్రపంచంలో ఎక్కడా లేని ప్రజాస్వామ్యం మనదేశంలో ఉండటం మనం గర్వించదగ్గ అంశమని, అలాంటి ప్రజాస్వామ్యాన్ని కూడా హేళన చేసే విధంగా వైసిపి తాడేపల్లిగూడెం అభ్యర్థి కొట్టు సత్యనారాయణ ప్రత్యర్థులకు డమ్మీలు వేయిస్తూ తన భయాన్ని చాటుకోవడంతోపాటు ప్రజల నుంచి ఛీత్కారాలు పొందుతున్నారన్నారు. ప్రజలు ఇచ్చిన అధికారాన్ని సద్వినియోగం చేసుకోకుండా వారికి సేవ చేసే భాగ్యం మరిచి రాష్ట్రంలో జగన్, నియోజకవర్గంలో కొట్టు సత్యనారాయణ అవినీతి అనకొండల్లా తయారయ్యారన్నారు. ఐదేళ్లపాటు ప్రజలను మద్యం, ఇసుక, మైనింగ్ అన్ని రంగాల్లో దోచుకున్నారన్నారు. జగన్‌ను సాగనంపేందుకు ఉద్యోగులంతా ఇప్పటికే భారీ స్థాయిలో ఓటింగ్ వేసి తమ వ్యతిరేకతను చాటుకున్నారని, ఇక ప్రజలు కూడా తమ బాధ్యత నిర్వర్తించాలని సూచించారు. కార్యక్రమంలో జనసేన నేతలు పాల్గొన్నారు.

## టిడిపి కూటమిని గెలిపించాలి

### మాజీ ఎంఎల్ఎ అంజిబాబు

ప్రజాశక్తి - భీమవరం రూరల్

ఎపిలో మాఫియా రాజ్యం నడుస్తోందని, వైసిపికి కౌంట్‌డౌన్ మొదలైందని టిడిపి భీమవరం నియోజకవర్గ ఎంఎల్ఎ అభ్యర్థి పులపర్తి రామాంజనేయులు(అంజిబాబు) అన్నారు. భీమవరంలోని 23, 24, 25 వార్డుల్లో టిడిపి, జనసేన, బిజెపి నాయకులతో కలిసి గురువారం ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ ఎంఎల్ఎ అంజిబాబు మాట్లాడుతూ భీమవరం ప్రజలు గ్లాస్ గుర్తుపై ఓటు వేయాలని, ప్రజలు ప్రశాంతంగా జీవించేలా చేస్తానని, ప్రజలు స్వేచ్ఛగా బతకాలన్నా కూటమిని గెలిపించాలని ఆయన కోరారు. డబుల్ ఇంజిన్ ప్రభుత్వంతోనే ఎపి అభివృద్ధి సాధ్యమని, ఎపి సిఎంగా చంద్రబాబు బాధ్యతలు స్వీకరించడం తథ్యమని ఆయన ధీమా వ్యక్తం చేశారు. జగన్‌ని నమ్మితే అన్నింటా మునిగిపోవడమేనని, ఈ ఐదేళ్లలో ప్రజలంతా ఎంతో నష్టపోయారని అన్నారు. దొంగల ప్రభుత్వం, దోపిడీ ప్రభుత్వం జగన్ ప్రభుత్వాన్ని ప్రజలంతా తరిమికొట్టడం ఖాయమని, ప్రజా శ్రేయస్సు కోరే కూటమి రావడం తథ్యమని అన్నారు. నియోజకవర్గంలోని ప్రతి పేద కుటుంబానికి సంక్షేమం అందాలన్నా అది కేవలం కూటమితోనే సాధ్యమని తెలిపారు. ఈ కార్యక్రమంలో జనసేన పట్టణ అధ్యక్షులు చెన్నమల చంద్రశేఖర్, వబిలిశెట్టి రామకృష్ణ, బండి రమేష్ కుమార్, జనసేన మండల అధ్యక్ష, కార్యదర్శులు మోకా శ్రీను పాల్గొన్నారు.

## విజయ్‌కుమార్ మృతికి సంతాపం

ప్రజాశక్తి - కామవరపుకోట

ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం సీనియర్ నాయకుడు, కృష్ణాజిల్లా ఈడుపుగల్లు మాజీ సర్పంచి మేరుగు విజయ్ కుమార్ మృతికి సిపిఐ ఏలూరు జిల్లా కామవరపుకోట మండల కార్యదర్శి టివిఎస్ రాజు ప్రగాఢ సంతాపం తెలిపారు. విజయ్ కుమార్ యువజన రంగాల్లో ఉత్సాహంగా పనిచేసే వారని, ఆ తర్వాత గ్రామ సర్పంచిగా గ్రామాభివృద్ధికి కృషి చేశారన్నారు. వ్యవసాయ కార్మిక సంఘం ఉమ్మడి కృష్ణాజిల్లా బాధ్యతలు స్వీకరించిన ఆయన ఉమ్మడి కృష్ణాజిల్లా గ్రామీణ ప్రాంతంలో ఇళ్ల స్థలాల కోసం, భూమిలేని నిరుపేదలకు భూమికోసం నిర్విరామంగా అలుపెరుగని పోరాటం చేశారన్నారు. విజయ్ కుమార్ మృతికి ఏలూరు జిల్లా కార్యదర్శి కంకిపాటి బుచ్చిబాబు, సిపిఐ మండల కార్యవర్గ సభ్యులు జి.సత్యనారాయణ, చలమాల శ్రీనివాసరావు, ఏమండ్ర స్వామి దాసు, మీనుగుల దుర్గారావు, టి.రాములమ్మ, వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు కరీటి నరసింహులు, గదుల సత్యనారాయణ, నల్లమోతుల శ్రీనివాసరావు, హర్యామన్ రైట్స్ అసోసియేషన్ కార్యదర్శి శెట్టి నాగ బాలాజీ, రైస్‌మిల్ వర్కర్స్ యూనియన్ నాయకులు కోతాటి వెంకటేశ్వరరావు, నల్లమోతుల అప్పన్న, వానరాశి రాంబాబు, మారం సత్యనారాయణ సంతాపం తెలిపి, వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపారు.

## విద్యుత్‌కు అంతరాయం

**ఆచంట:** ఈనెల 10వ తేదీన 33 కేవీ పెనుగొండ-వల్లూరు ఫీడర్ లైన్స్, ఆచంట, వల్లూరు సబ్ స్టేషన్ పరిధిలోని 11 కేవీ ఫీడర్స్ లైన్స్ మరమ్మత్తులు, చెట్ల కొమ్మలు తొలగించుట నిమిత్తం విద్యుత్‌కు అంతరాయం ఏర్పడుతుందని మండల విద్యుత్‌శాఖ అధికారి నాగేశ్వరరావు గురువారం విలేకరులకు తెలిపారు. శుక్రవారం ఉదయం 6:30 నుంచి 12:30 వరకు విద్యుత్ నిలిపివేయబడునన్నారు. మండల పరిధిలోని గ్రామాలైన ఆచంట, ఆచంట వేమవరం, కొడమంచిలి, కోడేరు, పెదమల్లం, వల్లూరు, భీమలాపురం, కరుగోరుమిల్లి, అయోధ్యలంక, పోడూరు మండలంలోని వద్దిపర్రు గ్రామాలలో కరెంటు నిలిపివేయబడును కావున ప్రజలు సహకరించాలని ఆయన కోరారు.

## దత్తసాయి మందిరంలో అన్న సమారాధన

**మొగల్తూరు:** మొగల్తూరులోని కోట రోడ్‌లో ఉన్న శ్రీదత్త సాయి మందిరంలో గురువారం అన్న సామారాధన చేశారు. ఈ సందర్భంగా బాబా వారిని యాత్రికులు దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం ఏర్పాటు చేసిన అన్న సమారాధనలో అధిక సంఖ్యలో ప్రజలు పాల్గొన్నారు. అన్న సమారాధనలో పాల్గొన్న ప్రజలకు ఎటువంటి అసౌకర్యాలు కలగకుండా ఆలయ కమిటీ సభ్యులు ప్రత్యేక ఏర్పాట్లు చేశారు.


**FORMAT C-1**

**Declaration about Criminal Cases**

[As per the judgment dated 25th September, 2018, of Hon'ble Supreme Court in WP [ Civil ]No.536 of 2011 ( Public Interest Foundation & Ors. Vs. Union of India & Anr.]

Name and Address of Candidate: UMABALA GUDURI
401, PCR Pride, PP Road, Bhimavaram

Name of political party: YUVAJANA SHRAMIKA RYTHU CONGRESS PARTY

Name of Election: General Parliament Elections May 2024

Name of Constituency: 09-Narasapuram Constituency

I, Umabala Guduri, a candidate for the above mentioned elections, declare for public information the following details about my criminal antecedents:

[A] Pending criminal cases

| Sl.No | Name of Court | Case No & Date | Status of case(s) | Section(s)of Acts concerned and brief description of offences |
|---|---|---|---|---|
| 1. | I Addl. Chief Metropolitan Magistrate Court Judge, Visakhapatnam | 1) CC 1227/2021<br>2) DVC/86/2022 | Summons<br>Call withMPs | 1) 498-A, 354(a), 506 IPC in CC 1227/2021<br>2) Under the provisions of Domestic Violence Act in DVC 86/2021 |

[B] Details about cases of conviction for criminal offences

| Sl.No | Name of Court & date(s) of order(s) | Description of offence(s) & punishment imposed | Maximum Punishment Imposed |
|---|---|---|---|
| NOT APPLICABLE | | | |

Published by contesting candidate of 09 Narasapuram on behalf of **Yuvajana Shramika Rythu Congress** Party, **UMABALA GUDURI**

# టిడిపి కూటమితోనే రాష్ట్రాభివృద్ధి

**టిడిపి చింతలపూడి అభ్యర్థి రోషన్‌కుమార్**

ప్రచారంలో రోషన్‌కుమార్

ప్రజాశక్తి - చింతలపూడి

టిడిపి కూటమితోనే రాష్ట్రాభివృద్ధి సాధ్యమని టిడిపి చింతలపూడి ఎంఎల్ఎ అభ్యర్థి సొంగ రోషన్‌కుమార్ అన్నారు. మండలంలోని పలు గ్రామాల్లో గురువారం ఆయన ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సిఎం జగన్ పాలనలో రాష్ట్రం అధోగతి పాలైందన్నారు. విద్యా వ్యవస్థను నాశనం చేశారన్నారు. ఉద్యోగ నియామకాలు లేక, పరిశ్రమలు రాక, పెట్టుబడులు తరిమేసి యువతను రోడ్డున పడేశారన్నారు. రైతులకు గిట్టుబాటు ధరలు లేవన్నారు. కూలీలకు కనీసం పనులు కూడా లేవన్నారు. ఉద్యోగులకు జీతాలు సకాలంలో ఇవ్వకుండా ఇబ్బందులకు గురి చేశారన్నారు. జగన్‌ను రాష్ట్రం నుంచి తరిమేందుకు ప్రజలంతా సిద్ధంగా ఉన్నారన్నారు. జగన్ మరోసారి ముఖ్యమంత్రి అయితే రాష్ట్రంలోని యువత మొత్తం పొరుగు రాష్ట్రాల్లో కూలి పనులు చేసుకోవాల్సి వస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. రానున్న ఎన్నికల్లో టిడిపి కూటమిని గెలిపించాలని, రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపించుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎఎంసి మాజీ ఛైర్మన్ జగ్గవరపు ముత్తారెడ్డి, ఊర్లగూడెం సర్పంచి యువరాజు, నందిపం నాగేశ్వరరావు పాల్గొన్నారు.

## ప్రతిఒక్కరూ ఓటు హక్కు వినియోగించుకోవాలి

**జిల్లా ఎస్‌పి డాక్టర్ వేజెండ్ల అజిత**

ప్రజాశక్తి - భీమవరం రూరల్

ఓటు ఎంతో విలువైందని, ప్రతిఒక్కరూ ఓటు హక్కును వినియోగించుకోవాలని జిల్లా ఎస్‌పి డాక్టర్ వేజెండ్ల అజిత పిలుపునిచ్చారు. ఈ మేరకు గురువారం ఒక ప్రకటన విడుదల చేశారు. ఎన్నికలను ప్రశాంత వాతావరణంలో నిర్వహించేందుకు ప్రజలందరూ సహకరించాలని, ప్రజలు ఎటువంటి అపోహలకూ గురి కావొద్దని, ప్రతి ఒక్కరికీ రక్షణ కల్పించాల్సిన బాధ్యత పోలీసు వారిదేనని పేర్కొన్నారు. ప్రజలంతా నిర్భయంగా తమ ఓటు హక్కు వినియోగించుకోవాలని సూచించారు. రాజ్యాంగం ద్వారా సంక్రమించిన ఓటు హక్కును ప్రజలు స్వేచ్ఛగా వినియోగించుకోవాలని ఆకాంక్షించారు. సార్వత్రిక ఎన్నికలు సజావుగా జరిగేందుకు ప్రతిఒక్కరూ ఎన్నికల ప్రవర్తన నియమావళి పాటించాలని విజ్ఞప్తి చేశారు. ప్రతిఒక్కరూ పోలీసు శాఖకు సహకరించాలని కోరారు.

## ప్రకటనలకు అనుమతి తీసుకోవాలి: కలెక్టర్లు

ప్రజాశక్తి - ఏలూరు, భీమవరం

ఈ నెల 12, 13 తేదీల్లో పోలింగ్ రోజు, పోలింగ్‌కు ముందురోజు పత్రికలలో ప్రచురించే ప్రకటనలకు పోటీ చేసే అభ్యర్థులు రెండు రోజులు ముందుగా ఎంసిఎంసి ధ్రువీకరణ, అనుమతి తప్పనిసరిగా తీసుకోవాలని ఏలూరు, పశ్చిమగోదావరి జిల్లాల కలెక్టర్లు ప్రసన్నవెంకటేష్, సుమిత్‌కుమార్ గురువారం వేర్వేరు ప్రకటనల్లో తెలిపారు. పత్రికల యాజమాన్యాలు కూడా ఎంసిఎంసి ధ్రువీకరణ ముందస్తు అనుమతి లేకుండా పత్రికల్లో రాజకీయ పార్టీల, అభ్యర్థుల, వారి అనుచరులు, అభిమానుల ప్రకటనలు ప్రచురించకూడదని కోరారు.

# ఇండియా వేదికతోనే దేశ రక్షణ

**సిపిఎం, కాంగ్రెస్ ఆధ్వర్యాన రోడ్‌షో**

ప్రజాశక్తి - నిడమర్రు

రానున్న ఎన్నికల్లో ఇండియా వేదిక బలపరిచిన కాంగ్రెస్ ఉంగుటూరు ఎంఎల్ఎ అభ్యర్థి పాతపాటి హరికుమార్‌రాజును గెలిపించాలని కోరుతూ నిడమర్రు, భువనపల్లి, చానమిల్లి, తోకలపల్లి పలు గ్రామాల్లో సిపిఎం, కాంగ్రెస్ కార్యకర్తలు గురువారం రోడ్ షో నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇండియా వేదిక అధికారంలోకొస్తేనే దేశానికి రక్షణ అని అన్నారు. ముందుగా నిడమర్రు ప్రజా సంఘాల కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో సిపిఎం, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల సమావేశంలో హరికుమార్‌రాజ్ మాట్లాడారు. దేశాన్ని రక్షించుకోవడం కోసం బిజెపిని సాగనంపాలన్నారు. ఈ సమావేశంలో సిపిఎం మండల కన్వీనర్ నారపల్లి రమణారావు, పి.నరసింహమూర్తి, ఎం.పెంటారావ్, చంద్రశేఖర్, బి.చిట్టిబాబు, వెలగలేటి మోహన, గుత్తుల శ్రీను పాల్గొన్నారు.

ప్రచారంలో హరికుమార్‌రాజు

# పగలంతా మైకుల గోల.. రాత్రి వేళ విందు భోజనాల హేల..

ప్రజాశక్తి - పెనుమంట్ర

సాధారణ ఎన్నికల పోలింగ్ తేదీ దగ్గర పడుతోంది. దీంతో ఆటో, రిక్షా, వ్యాన్లలో మైకులతో పార్టీ అభ్యర్థులు చేసే ప్రచారం పగలంతా సాగుతూ ప్రజల చెవిలో జోరీగల్లా రొదపెడుతోంది. రాత్రయితే ఏదో పక్క, ఎక్కడో ఒక చోట కులం పేరిట భోజనాల కార్యక్రమం జరుగుతూ భోజనప్రియులను ఆకట్టుకుంటున్నారు. ప్రధాన పార్టీలు రెండూ ఎక్కడా తగ్గేదే లేదు అన్నట్లుగా భోజనాల కార్యక్రమాలు, చీరల పంపిణీ చేస్తూనే ఒకరిపై ఒకరు ఆరోపణలు చేసుకుంటున్నారు. దీన్నిచూసి ప్రజాస్వామ్యవాదులు విస్తుపోతున్నారు. ఇదిలా ఉండగా పెద్ద ఓటు బ్యాంకు అయిన కాపు, శెట్టిబలిజ, రెడ్డి, ఎస్‌సి, ఎస్‌టి, ముస్లిం సామాజిక తరగతులకు విందు భోజనాలు పెట్టి పార్టీల నేతలు మిగిలిన కులాలకు అలాంటి భాగ్యం లేకుండా చేయడం ఏంటని వారంతా ప్రశ్నిస్తున్నారు.

# ఓటుహక్కుపై మహిళలకు ముగ్గుల పోటీలు

**విజేతలకు కలెక్టర్ చేతుల మీదుగా బహుమతులు**

**స్వీప్ నోడల్ అధికారి తూతిక శ్రీనివాస విశ్వనాథ్**

ప్రజాశక్తి - ఏలూరు

ప్రజాస్వామ్యంలో ఓటుహక్కు వినియోగం అనే అంశంపై మహిళలకు ముగ్గుల పోటీలు నిర్వహిస్తున్నట్లు స్వీప్ నోడల్ అధికారి, జిల్లా గ్రామ పంచాయతీ అధికారి తూతిక శ్రీనివాస విశ్వనాథ్ తెలిపారు. గురువారం జిల్లా అధికారుల బృందం ఏలూరు సెయింట్ థెరిసా మహిళా డిగ్రీ కళాశాలలో ముగ్గుల పోటీల నిర్వహణకు స్థల పరిశీలన చేసింది. ఈ సందర్భంగా శ్రీనివాస విశ్వనాథ్ మాట్లాడుతూ రానున్న ఎన్నికల్లో పోలింగ్ శాతం పెంచాలనే లక్ష్యంతో ఓటర్లలో చైతన్యం పెంచే దిశగా అనేక కార్యక్రమాలు జిల్లావ్యాప్తంగా నిర్వహించామని తెలిపారు. దానిలోభాగంగా జిల్లా ఎన్నికల అధికారి ప్రసన్న వెంకటేష్ ఆదేశాల మేరకు ఈ నెల 11వ తేదీ శనివారం ఉదయం తొమ్మిది గంటల నుండి 11 గంటల వరకు సెయింట్ థెరిస్సా మహిళా డిగ్రీ కాలేజీలో మహిళలకు ముగ్గుల పోటీలు నిర్వహించనున్నామని తెలిపారు. పోటీల్లో పాల్గొనే మహిళలు ముందుగా 9849903321 ఫోన్ నంబరుకు కాల్ చేసి పేరు, వివరాలు నమోదు చేసుకోవాలన్నారు. పోటీల్లో గెలిచిన వారికి ప్రథమ బహుమతిగా రూ.20 వేలు, ద్వితీయ, తృతీయ బహుమతులుగా రూ.15 వేలు, రూ.10 వేలు చొప్పున నగదు ప్రోత్సాహకం కలెక్టర్ చేతుల మీదుగా అందించనున్నట్లు వివరించారు. పోటీల్లో పాల్గొనువారు రంగులు, సామగ్రి వెంట వారే సమకూర్చుకోవాల్సి ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో డిఆర్‌డిఎ పీడీ డాక్టర్ ఆర్.విజయరాజు, ఐసిడిఎస్ పీడీ కె.పద్మావతి, జిల్లా ఉద్యానశాఖ అధికారి రామ్మోహన్ పాల్గొన్నారు.



స్థలాన్ని పరిశీలిస్తున్న జిల్లా అధికారుల బృందం



# సార్వత్రిక సంగ్రామం

# 'ఇండియా' అభ్యర్థులను ఎందుకు గెలిపించాలంటే..!

**ఫోకస్**

రాష్ట్రానికి ప్రత్యేక హోదా సాధన, విశాఖ ఉక్కు పరిరక్షణ, ప్రత్యేక రైల్వేజోన్, వెనుకబడిన జిల్లాల అభివృద్ధికి ప్రత్యేక నిధులు, రాష్ట్ర రాజధాని నిర్మాణం, పోలవరం నిర్వాసితులకు పునరావాసం, పరిహారం చెల్లింపు, ప్రాజెక్టు నిర్మాణం తదితర అంశాలతోపాటు ప్రజల దైనందిన సమస్యలు పరిష్కారం కావాలంటే సార్వత్రిక ఎన్నికల్లో తమను గెలిపించాలని ఇండియా వేదిక అభ్యర్థులు కోరుతున్నారు. సిపిఎం, సిపిఐ బలపర్చిన కాంగ్రెస్ అభ్యర్థులు పశ్చిమగోదావరి జిల్లాలోని నరసాపురం ఎంపీ స్థానంతోపాటు ఏడు అసెంబ్లీ నియోజకవర్గాల్లోనూ బరిలో ఉన్నారు. ఇప్పటికే ముమ్మర ప్రచారం నిర్వహించిన ఆయా అభ్యర్థులు తమను ఎందుకు గెలిపించాలంటున్నారో వారి మాటల్లోనే..

## ప్రజలకు నిత్యం అందుబాటులో ఉంటా

**నరసాపురం ఎంఎల్ఎ అభ్యర్థి కానూరి బుజ్జి**



**నరసాపురం:** నియోజకవర్గ ప్రజలకు నిత్యం అందుబాటులో ఉంటూ అండగా ఉంటానని కాంగ్రెస్ నరసాపురం ఎంఎల్ఎ అభ్యర్థి కానూరి ఉదయభాస్కర్ కృష్ణప్రసాద్ (బుజ్జి) అన్నారు. గురువారం ప్రజాశక్తితో ఆయన మాట్లాడారు. నాయకుడు అంటే భయభ్రాంతులకు గురి చేసేలా కాకుండా ఆపదలో అండగా ఉంటూ, కష్టంలో ధైర్యం చెప్పేలా ఉండాలన్నారు. నియోజకవర్గంలో మత్స్య సంపద, లేసు అల్లికలు, కొబ్బరి, మామిడి, ఆక్వా, ఉప్పు రైతుల సమస్యల పరిష్కారానికి నిర్విరామ కృషి చేస్తానని చెప్పారు. మార్కెటింగ్ సౌకర్యం పెంచేందుకు ప్రత్యేక చర్యలు చేపడతానన్నారు. ప్రచారంలో ప్రజల స్పందన బాగుందన్నారు. తాను స్థానికుడిని కావడం, విద్యావేత్త కావడం కలిసొచ్చే అంశాలుగా కన్పిస్తున్నాయన్నారు. పలు సేవా కార్యక్రమాల ద్వారా ప్రజలందరితో సన్నిహిత సంబంధాలు, పరిచయాలు తనకు మెండుగా ఉన్నాయన్నారు. జాతీయ రహదారి 216 కోసం తొలుత 2002లోనే తాను పోరాటం చేశానన్నారు. పట్టణంలో టెన్నిస్ క్రీడాకారులకు టెన్నిస్ కాంప్లెక్స్ ఏర్పాటుకు కృషి చేశానన్నారు. కరోనా సమయంలో పేదలకు అండగా పలు సేవా కార్యక్రమాలు నిర్వహించానని చెప్పారు. వైద్యం, విద్య, పర్యాటక రంగాల్లో నియోజకవర్గ అభివృద్ధికి కృషి చేస్తానన్నారు. నరసాపురం నియోజకవర్గంలో చిన్నపాటి పరిశ్రమలు తెచ్చి మహిళలకు, నిరుద్యోగులకు ఉపాధి కల్పిస్తామన్నారు. బిజెపి ప్రభుత్వ హయాంలో జనరల్ బోగీలు తగ్గించడం, ప్యాసింజర్ రైళ్లు తొలగించడంతో ప్రయాణికులు ఇబ్బంది పడుతున్నారన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి రాగానే ఎక్స్‌ప్రెస్ రైళ్లలో జనరల్ బోగీలు పెంచడంతోపాటు ప్యాసింజర్ రైళ్లన్నీ పునరుద్ధరిస్తామన్నారు. తీర ప్రాంతంలో తాగునీరు రోడ్ల సమస్యతోపాటు నరసాపురంలో వశిష్ట వారధి నిర్మాణం జరిగేలా కృషి చేస్తానని హామీ ఇచ్చారు.

## 'ఉండి' సమగ్రాభివృద్ధికి కృషి

**ఉండి ఎంఎల్ఎ అభ్యర్థి వేగేశ్న వెంకట గోపాలకృష్ణంరాజు**



**కాళ్ల:** ఉండి నియోజకవర్గ సమగ్రాభివృద్ధే తన ప్రధాన అజెండా అని కాంగ్రెస్ ఎంఎల్ఎ అభ్యర్థి వేగేశ్న వెంకట గోపాలకృష్ణంరాజు తెలిపారు. ఆయన ప్రజాశక్తితో మాట్లాడుతూ ఎన్నికల ప్రచారంలో ప్రజలు ఎదుర్కొంటున్న కష్టనష్టాలు తెలుసుకుంటున్నానని చెప్పారు. తనను ఎంఎల్ఎగా గెలిపిస్తే ఆయా అంశాలకు ప్రాధాన్యమచ్చి సమస్యలు పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. కేంద్రంలోని బిజెపి, రాష్ట్రంలోని వైసిపి ప్రభుత్వాలు ప్రజా, రైతు వ్యతిరేక విధానాలను అవలంబించాయని విమర్శించారు. సాగునీటి సంఘాలను రద్దు చేయడంతోపాటు సహకార బ్యాంకులకు ఎన్నికలు నిర్వహించకుండా త్రిసభ్య కమిటీలతో వైసిపి ప్రభుత్వం కాలం గడిపేసిందన్నారు. ఈ ప్రాంతంలో దశాబ్ద కాలంగా పట్టిపీడిస్తున్న తాగు, సాగునీటి సమస్య పరిష్కారానికి ప్రణాళికాబద్ధంగా కృషి చేస్తానన్నారు. తాగునీటి కలుషితం వల్ల కిడ్నీ బాధితుల సంఖ్య క్రమేపీ పెరుగుతుందని ఆందోళన వ్యక్తం చేశారు. ఉప్పుటేరు ఆధునికీకరణ చేపట్టకపోవడంతో ప్రతియేటా వరి రైతులు నష్టపోతున్నారన్నారు. వరి, ఆక్వా రైతుల కోసం ఒక కమిషన్ ఏర్పాటు చేసి రైతులను ఆదుకుంటామన్నారు. ఉండి, కోపల్లె వంతెనల నిర్మాణానికి కృషి చేస్తానని తెలిపారు. ఆకివీడు ట్రాఫిక్ సమస్య పరిష్కారానికి బైపాస్ రోడ్డు నిర్మిస్తామని హామీ ఇచ్చారు. సిపిఎం, సిపిఐ మద్దతుతో సాగిస్తున్న ప్రచారానికి ప్రజల నుంచి మంచి స్పందన లభిస్తుందని తెలిపారు.

## వెనుకబడిన 'ఆచంట'ను అభివృద్ధి చేస్తా

**ఆచంట ఎంఎల్ఎ అభ్యర్థి నెక్కంటి వెంకట సత్యనారాయణ**



**ఆచంట:** 'ఆచంట నియోజకవర్గం అనేక సమస్యలతో వెనుకబడి ఉంది, నన్ను ఎంఎల్ఎగా గెలిపిస్తే మోడల్ నియోజకవర్గంగా తీర్చిదిద్దుతాను' అని ఇండియా వేదిక బలపర్చిన కాంగ్రెస్ ఎంఎల్ఎ అభ్యర్థి నెక్కంటి వెంకట సత్యనారాయణ (సతీష్) అన్నారు. ఆయన ప్రజాశక్తితో మాట్లాడుతూ తాను ఎంఎల్ఎగా గెలుపొందగానే నియోజకవర్గంలోని అన్ని గ్రామాల్లో సమస్యలను ప్రాధాన్యతక్రమంలో పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. నియోజకవర్గ కేంద్రమైన ఆచంటలో బస్టాండ్ లేక ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. 1995 అక్టోబర్లో ఆచంట కచేరీ సెంటర్లో టిడిపి హయాంలో మాజీ మంత్రి కోటగిరి విద్యాధరరావు బస్టాండ్ నిర్మాణానికి శంకుస్థాపన చేశారన్నారు. సుమారు 29 సంవత్సరాలవుతున్నా బస్టాండ్ మాత్రం నిర్మాణానికి నోచుకోలేదని, అప్పటి ఎంఎల్ఎ మోచర్ల జోహార్వతి హయాంలో బస్ కాంప్లెక్స్ నిర్మాణానికి కొంత చొరవ చూపినా కార్యరూపం దాల్చలేదన్నారు. నియోజకవర్గ పరిధిలో ఏదైనా అగ్ని ప్రమాదం సంభవిస్తే మంటలు ఆర్పే దిక్కు లేదని, ప్రమాదాలు జరిగినప్పుడు నష్టం భారీగా ఉంటుందని తెలిపారు. నియోజకవర్గ కేంద్రంలో అగ్నిమాపక కేంద్రం లేకపోవడం బాధాకరమని, తాను ఎంఎల్ఎగా గెలుపొందితే ఈ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. నియోజకవర్గ కేంద్రంలో అధ్వానంగా ఉన్న డ్రెయినేజీ వ్యవస్థ స్థానంలో అండర్ గ్రౌండ్ డ్రెయినేజీ నిర్మాణం చేపడతానన్నారు. రాష్ట్ర ప్రభుత్వం పనికిరాని ఇళ్ల స్థలాలు ఇచ్చిందని, కనీస మౌలిక సదుపాయాలు లేవని అన్నారు. ఇండియా వేదిక బలపర్చిన తనను గెలిపిస్తే సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని ఆయన హామీ ఇచ్చారు.

## తాగునీటి సమస్య పరిష్కారానికి కృషి

**పాలకొల్లు ఎంఎల్ఎ అభ్యర్థి కొలుకులూరి అర్జునరావు**

**పాలకొల్లు:** రాష్ట్ర విభజనకు ఇచ్చిన హామీలు కేంద్ర ప్రభుత్వం అమలు చేయకపోవడంతో రాష్ట్రం అభివృద్ధి చెందలేదని, అందుకే కాంగ్రెస్‌కు ఓటు వేయాలని కాంగ్రెస్ పాలకొల్లు ఎంఎల్ఎ అభ్యర్థి కొలుకులూరి అర్జునరావు చెప్పారు. కేంద్రంలో కాంగ్రెస్ అధికారంలోకి వస్తే తొలి సంతకం ప్రత్యేక హోదాపై పెడతామని ఇప్పటికే రాహుల్‌గాంధీ హామీ ఇచ్చిన విషయం గుర్తు చేశారు. ప్రత్యేక హోదా వస్తే పరిశ్రమలు వస్తాయని, తద్వారా నిరుద్యోగ సమస్య పరిష్కారమవుతుందని చెప్పారు. పాలకొల్లులో తనను గెలిపిస్తే పట్టణంతోపాటు పరిసర గ్రామాల ప్రజలకు స్వచ్ఛమైన తాగునీరు అందిస్తానని హామీ ఇచ్చారు. పట్టణంలో పెండింగులో ఉన్న దమయపత్రి డ్రెయిన్ నిర్మాణం పూర్తి చేయడంతోపాటు మురుగు నీరు పోయేందుకు అవసరమైన చర్యలు చేపడతామన్నారు. పట్టణంలో ఎన్నో సంవత్సరాలుగా పెండింగులో ఉన్న డంపింగ్ యార్డు సమస్యను పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. పాలకొల్లులో నిర్మాణంలో ఉన్న ప్రభుత్వ ఆసుపత్రి, దగ్గులూరులో వైద్య కళాశాల పనులు పూర్తి చేసి వైద్యం అందరికీ అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకుంటానని తెలిపారు.

## ఒక్క అవకాశమివ్వండి

**తాడేపల్లిగూడెం ఎంఎల్ఎ అభ్యర్థి మార్నీడి శేఖర్**

**తాడేపల్లిగూడెం:** 'నాకు ఎంఎల్ఎగా ఒక్క అవకాశమివ్వండి.. తాడేపల్లిగూడెం నియోజకవర్గాన్ని అభివృద్ధిపథంలో నడిపి చూపుతాను' అని కాంగ్రెస్ తాడేపల్లిగూడెం ఎంఎల్ఎ అభ్యర్థి మార్నీడి శేఖర్ (బాబ్జీ) కోరారు. ఆయన ప్రజాశక్తితో మాట్లాడుతూ గతంలో తాడేపల్లిగూడెం ఎంఎల్ఎలుగా గెలిచిన వారు అభివృద్ధి అనే మాటను మరిచారన్నారు. తాను ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటానని, సరైన నాయకుడిని ఎన్నుకుంటేనే సమాజం అభివృద్ధి చెందుతుందని తెలిపారు. తనను గెలిపిస్తే నియోజకవర్గంలోని పట్టణంతోపాటు తాడేపల్లిగూడెం, పెంటపాడు మండలాలను ప్రణాళికాబద్ధంగా సమగ్ర అభివృద్ధికి కృషి చేస్తానన్నారు. రైతులకు గిట్టుబాటు ధర అందేలా చూస్తానని, మోటార్ పంపుసెట్లకు కరెంటు బిల్లులు తగ్గేలా చూస్తానని అన్నారు. తాడేపల్లిగూడెం నుండి ప్రతి గ్రామానికీ రోడ్లు వేయిస్తానని హామీ ఇచ్చారు. తాగునీటి సమస్య పరిష్కరిస్తామని, దీనికి అవసమైన సెకండ్ సమ్మర్ స్టోరేజీ వాటర్ ట్యాంక్ నిర్మాణం చేపడతామని తెలిపారు. మురుగునీటి పారుదలకు అండర్‌గ్రౌండ్ డ్రెయినేజీ నిర్మిస్తామన్నారు. తాడేపల్లిగూడెం పట్టణాన్ని దోమలు, దుమ్ము రహితంగా అభివృద్ధి చేస్తామన్నారు. ప్రధాన పార్టీల ఇద్దరు అభ్యర్థుల్లో ఒకరు మున్సిపల్ ఛైర్మన్‌గను, మరొకరు ఎంఎల్ఎగా పని చేసి పట్టణాన్ని ఏమి అభివృద్ధి చేశారో ప్రజలు గమనిస్తున్నారన్నారు. తాను సామాన్యుడిగా అడుగుతున్నానని, తనకు ఒక అవకాశం ఇవ్వాలని కోరారు.

# పశ్చిమ అభివృద్ధికి సమగ్ర ప్రణాళిక

**రైతులకు రుణాలు, విత్తనాల అందజేతే లక్ష్యం**

**పొగాకు రైతుల సమస్యల పరిష్కారానికి కృషి**

**ప్రజలకు, రైతులకు మరిన్ని సేవలందించేందుకు గెలిపించండి**

**కాంగ్రెస్ నరసాపురం ఎంపీ అభ్యర్థి కెబిఆర్.నాయుడు**

ప్రజాశక్తి - భీమవరం

పశ్చిమగోదావరి జిల్లా సమగ్ర అభివృద్ధే తన లక్ష్యమంటున్న ఇండియా వేదిక బలపర్చిన కాంగ్రెస్ నరసాపురం ఎంపీ అభ్యర్థి కెబిఆర్.నాయుడు రైతులకు విశేష సేవలందించడంలో కీలక పాత్ర పోషించారు. రైతులకు నాణ్యమైన విత్తనాలు సరఫరా చేయడంతోపాటు సాగుకు అవసరమైన రుణాలు అందించి వారి అభివృద్ధికి దోహదపడ్డారు. ముఖ్యంగా పొగాకు రైతుల సమస్యల పరిష్కారానికి ఎనలేని కృషి చేశారు. రాజీవ్‌గాంధీ అఖిలభారత కాంగ్రెస్ అధ్యక్షులుగా ఉన్న సమయంలో కెబిఆర్ నాయుడు ఎఐసిసి ఆర్థిక విభాగానికి ప్రోగ్రాం కోఆర్డినేటర్‌గా నియమితులయ్యారు. అప్పటి నుంచి నాయుడు రాజకీయ ప్రస్థానం మొదలైంది. ఈ సందర్భంగా ప్రజాశక్తి చిట్‌చాట్‌లో ఆయన పలు విషయాలు వెల్లడించారు

**ప్రశ్న: మీ రాజకీయ ప్రస్థానం, ఇప్పటి వరకూ చేపట్టిన పదవుల గురించి వివరిస్తారా?**

**నాయుడు:** ప్రస్తుతం ఎఐసిసి సభ్యునిగా, ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ కోఆర్డినేషన్ కమిటీ సభ్యునిగా పని చేస్తున్నాను. నాలుగు దశాబ్దాలుగా కాంగ్రెస్ పార్టీలోనే అనేక కీలక పదవులు చేపట్టాను. కేంద్ర వ్యవసాయ మంత్రిత్వ శాఖ ఆధీనంలోని భారత పొగాకు అభివృద్ధి మండలి ఛైర్మన్‌గా గతంలో రెండుసార్లు పని చేశాను. ఎంతోమంది పొగాకు రైతులకు అనేక సేవలందించి పొగాకు సాగుకు వెన్నుదన్నుగా నిలిచాను. రైతులకు సహాయ సహకారాలు అందించడానికి నిర్విరామ కృషి చేశాను. కేంద్ర వ్యవసాయ మంత్రిత్వ శాఖ ఆధీనంలో ఉన్న రాష్ట్ర ఫార్మ్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియన్ లిమిటెడ్‌కు ఛైర్మన్‌గా కొంతకాలం పని చేశాను. ఆ కాలంలో రైతులకు నాణ్యమైన విత్తనాలను సరఫరా చేసి సాగుకు అండగా నిలిచాను. ఓరింటిల్ బ్యాంక్ ఆఫ్ కామర్స్ డైరెక్టర్‌గా బాధ్యతలు నిర్వర్తించాను. రాష్ట్రంలో పలు బ్రాంచీల ఏర్పాటుకు విశేష కృషి చేశాను. ముఖ్యంగా ఉభయగోదావరి జిల్లాల్లోని భీమవరం, తాడేపల్లిగూడెం, రాజమండ్రి, మండపేట, అమలాపురంలో బ్రాంచీలను ప్రారంభించాం. కిసాన్‌మేళాలు ఏర్పాటు చేసి రైతులను ప్రోత్సహించి వారి అభివృద్ధికి దోహద పడే విధంగా రుణాలందించేందుకు కృషి చేశాను. ప్రస్తుతం ఇండియా వేదిక మద్దతుతో సిపిఎం, సిపిఐ బలపరిచిన కాంగ్రెస్ అభ్యర్థిగా నరసాపురం ఎంపీ స్థానం నుంచి పోటీ చేస్తున్నాను.

**ప్రశ్న: మీ ప్రచారం ఎలా సాగుతుంది, ప్రజా స్పందన ఎలా ఉంది?**

**నాయుడు:** సిపిఎం, సిపిఐ సహకారంతో జిల్లాలో ప్రచారం ముమ్మరంగా నిర్వహించాను. రైతులకు, ప్రజలకు సేవ చేసుకునే అవకాశం తనకు కల్పించాలని కోరుతున్నాను. ప్రజల నుంచి మంచి స్పందన ఉంది. జిల్లాలో రాజకీయపరంగా, బంధుత్వపరంగా ఎంతోమంది సన్నిహితులు నా విజయాన్ని కాంక్షిస్తున్నారు.

**ప్రశ్న: నియోజకవర్గ ప్రజలకు మీ అభ్యర్థన ఏమిటి?**

**నాయుడు:** ప్రతిఒక్కరూ ఇండియా వేదిక బలపర్చిన హస్తం గుర్తుపై ఓటు వేసి నన్ను గెలిపించాలి. రాష్ట్రానికి ప్రత్యేక హోదా చాలా కీలకం. ఈ నేపథ్యంలో ఇండియా వేదిక గెలుపు చాలా అవసరం. దీంతోపాటు ఈ ప్రాంత అభివృద్ధికి కట్టుబడి ఉన్నాను. నియోజకవర్గ అభివృద్ధితోపాటు దైనందిన సమస్యల పరిష్కారానికి నన్ను గెలిపించాలని కోరుతున్నాను.

# బిజెపికి ఓట్లడిగే హక్కు లేదు

**ఇండియా వేదికతోనే సమస్యల పరిష్కారం**

**సిపిఎం, సిపిఐ బలపరిచిన కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపించాలి**

**సిపిఎం పశ్చిమగోదావరి జిల్లా కార్యదర్శి బి.బలరాం**

ప్రజాశక్తి - భీమవరం

సమాజంలో ఓటు అడిగే హక్కు అందరికీ ఉంటుందని, అయితే దేశానికి, రాష్ట్రానికి తీవ్ర అన్యాయం చేసిన బిజెపికి ఓటు అడిగే నైతిక హక్కు లేదని సిపిఎం పశ్చిమగోదావరి జిల్లా కార్యదర్శి బి.బలరాం అన్నారు. రాష్ట్రానికి ప్రత్యేక హోదా ఇవ్వకుండా దగా చేసి, పోలవరం నిర్మాణాన్ని గాలికొదిలేసి, కడప స్టీల్‌ప్లాంట్ నిర్మాణాన్ని మరిచి, విశాఖ స్టీల్‌ప్లాంట్‌ను అమ్మకానికి పెట్టి, గంగవరం, కృష్ణా పోర్టులను ప్రయివేటుపరం చేస్తూ, ఎల్ఐసి, బిఎస్ఎన్ఎల్, రైల్వే ఇలా అన్ని ప్రభుత్వ సంస్థలను కార్పొరేట్లకు దారాదత్తం చేస్తూ బిజెపి ఓట్లు అడగడం సిగ్గుచేటన్నారు. రాష్ట్రానికి బిజెపి అన్యాయం చేస్తున్నా కనీసం మాట్లాడని టిడిపి, జనసేన మళ్లీ తిరిగి బిజెపితో పొత్తు పెట్టుకోవడం దారుణమన్నారు. అధికార వైసిపి కూడా బిజెపి విధానాలను అమలు చేస్తూ దానికి అనుకూలంగా వ్యవహరించడం అత్యంత హేయమన్నారు. ప్రస్తుత ఎన్నికల్లో ఈ పార్టీలను తరిమికొట్టాలన్నారు. ఇండియా వేదిక గెలుపుతోనే సమస్త అభివృద్ధి సాధ్యమవుతుందని చెప్పారు. గురువారం మీడియాతో బలరాం మాట్లాడారు. ప్రజా సమస్యలు పరిష్కరించాల్సిన బిజెపి నియంతృత్వ పాలన సాగిస్తుందని విమర్శించారు. ధరలు తగ్గిస్తానని చెప్పి పెను భారాన్ని మోపిందన్నారు. విదేశాల్లో మూలుగుతున్న నల్లధనాన్ని వెలికి తెస్తానని తేకపోగా ఎన్నికల బాండ్ల పేరుతో రూ.వేల కోట్లు లూటీ చేసిందన్నారు. ఏడాదికి రెండు కోట్ల ఉద్యోగావకాశాలు కల్పిస్తామని చెప్పి మోసం చేసిందన్నారు. ఉపాధి హామీ చట్టాన్ని దెబ్బతీసిందన్నారు. ఉద్యోగ, ఉపాధ్యాయుల సమస్యలను పక్కకు నెట్టి కాలయాపన చేసిందన్నారు. దళితులు, గిరిజనులు, మైనార్టీలు, మహిళలపై దాడులు చేస్తూ నిరంకుశంగా వ్యవహరిస్తుందన్నారు. జిల్లాలో కాలుష్యం విపరీతంగా పెరిగిందన్నారు. తాగడానికి కనీసం గుక్కెడు నీళ్లు కూడా దొరికే పరిస్థితి లేదన్నారు. వ్యాధులు విపరీతంగా పెరిగాయన్నారు. రూ.లక్షలు ఆసుపత్రికి ఖర్చు చేస్తూ ప్రాణాలు పోగొట్టుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఆక్వా, వరి రైతుల పరిస్థితి దారుణంగా మారిందన్నారు. కొబ్బరి పరిశ్రమ సంక్షోభంలో పడిందన్నారు. ప్రస్తుత ఎన్నికల్లో ఇండియా వేదిక విజయం సాధిస్తుందని చెప్పారు. అధికారం చేపట్టిన తర్వాత జిల్లాలో నెలకొన్న సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామన్నారు. ప్రధానంగా ఆక్వా, వరి, కొబ్బరి ఇతర ఉద్యాన పంటల రైతులకు అండగా ఉంటామన్నారు. జిల్లాను ప్రధానంగా వేధిస్తున్న కాలుష్య సమస్య పరిష్కారానికి కృషి చేస్తామన్నారు. జిల్లాలో పర్యాటక రంగ అభివృద్ధికి చర్యలు చేపడతామన్నారు. ఇవన్నీ జరగాలంటే ఇండియా వేదిక అధికారంలోకి రావాలని, ఆ విధంగా అందరూ సహకరించాలని కోరారు. ఇండియా వేదిక ద్వారా వామపక్షాలు బలపరిచిన అభ్యర్థులను గెలిపించాలని కోరారు.

## ప్రమాదంలో ప్రజాస్వామ్యం : సిపిఐ జిల్లా కార్యదర్శి భీమారావు

**భీమవరం :** బిజెపి నిరంకుశ, నియంతృత్వ పాలనతో ప్రజాస్వామ్యం ప్రమాదంలో పడిందని, ఈ నేపథ్యంలో అంతా ఏకతాటిపైకి వచ్చి దేశాన్ని కాపాడుకోవాలని సిపిఐ జిల్లా కార్యదర్శి కోనాల భీమారావు అన్నారు. సిబిఐ, ఇడి అంటూ తప్పుడు కేసులు బనాయించి ప్రశ్నించే గొంతును బిజెపి నొక్కుతుండటం దారుణమన్నారు. ఇండియా వేదికతో సమూల మార్పులు వచ్చాయని, మోడీ ప్రభుత్వానికి కాలం చెల్లిందని అన్నారు. గురువారం భీమారావు మీడియాతో మాట్లాడారు. ఇండియా వేదికను గెలిపించి అభివృద్ధికి పట్టం కట్టాలన్నారు. విభజన హామీలను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు గాలికొదిలేశాయని విమర్శించారు. రాష్ట్ర ఆర్థిక వ్యవస్థ గాడిలో పడాలంటే ప్రత్యేక హోదా అవసరమన్నారు. 25 ఎంపీ సీట్లు ఇవ్వండి కేంద్రం మెడలు వంచుతానన్న జగన్ మోడీకి పొర్లుదండాలు పెడుతున్నారన్నారు. లౌకికతత్వం ప్రశ్నార్థకమై భిన్నత్వంలో ఏకత్వానికి తూట్లు పడుతున్నాయన్నారు. జిల్లాలో పోటీలో ఉన్న కాంగ్రెస్ ఎంపీ, ఎంఎల్ఎ అభ్యర్థులను గెలిపించాలని కోరారు.

## నియోజకవర్గ అభివృద్ధికి కృషి

**భీమవరం ఎంఎల్ఎ అభ్యర్థి అంకెం సీతారాం**



ప్రజాశక్తి - భీమవరం రూరల్

భీమవరం నియోజకవర్గ అభివద్ధికి తన శాయశక్తులా కృషి చేస్తానని కాంగ్రెస్ భీమవరం ఎంఎల్ఏ అభ్యర్థి అంకెం సీతారాం అన్నారు. ఆయన ప్రజాశక్తితో మాట్లాడుతూ ఎన్నికల ప్రచారంలో ప్రజలు పలు సమస్యలను తన దృష్టికి తీసుకొచ్చారని, తనను గెలిపిస్తే వాటి పరిష్కారానికి కృషి చేస్తానని తెలిపారు. యనమదుర్రు కాలువపై ఉన్న వంతెనలకు అప్రోచ్ రోడ్లు వేయడానికి గత పాలకులు నిర్లక్ష్యం వహించారు. తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తక్షణమే అప్రోచ్ రోడ్లు నిర్మాణం చేపడతామని, డంపింగ్ యార్డ్ సమస్యను పరిష్కరిస్తామని చెప్పారు. నియోజకవర్గంలో కనీసం తాగునీరు కూడా అందించ లేనిస్థితిలో గత పాలకులు ఉన్నారని, ప్రకాష్ నగర్ వంటి ప్రాంతంలో పైపులైనే లేదని చెప్పారు. తాను అధికారం చేపట్టిన వెంటనే తాగునీటి సమస్యను పూర్తిస్థాయిలో పరిష్కరిస్తామని తెలిపారు. వీరవాసరం, భీమవరం మండలాల్లో గుర్తించిన సమస్యల పరిష్కారానికీ కృషి చేస్తానని వివరించారు.

## ప్రణాళికాబద్ధంగా తణుకు అభివృద్ధి

**ఎంఎల్ఎ అభ్యర్థి కడలి రామారావు**

**తణుకు:** ప్రణాళికాబద్ధంగా తణుకు నియోజకవర్గాన్ని అభివృద్ధి చేస్తానని కాంగ్రెస్ తణుకు ఎంఎల్ఎ అభ్యర్థి కడలి రామారావు తెలిపారు. ఆయన ప్రజాశక్తితో మాట్లాడుతూ ప్రత్యేక హోదా, విభజన హామీలు అమలు కాకపోవడం, పోలవరం ప్రాజెక్టు నిర్మాణం అసంపూర్తిగా ఉండటం వంటి అంశాలపై కాంగ్రెస్ చేపట్టిన ప్రచారానికి ప్రజల నుంచి మంచి స్పందన లభిస్తోందన్నారు. ప్రధాన పార్టీలతో సమానంగా నియోజకవర్గంలో ఇండియా వేదిక ఆధ్వర్యంలో ప్రచారం అన్ని గ్రామాల్లో విస్తృతంగా నిర్వహించామన్నారు. ప్రచారంలో సిపిఎం, సిపిఐ శ్రేణుల సహకారం ఎనలేనిదన్నారు. కార్మిక సంఘాలతో ఆత్మీయ సమావేశాలు నిర్వహిస్తూ ప్రచారంలో తనను ముందుండి నడిపిస్తున్నారని వివరించారు. తనను ఎంఎల్ఎగా గెలిపిస్తే ప్రణాళికాబద్ధంగా నియోజకవర్గాన్ని అభివృద్ధి చేస్తానన్నారు. ప్రజల ఆకాంక్షలు నెరవేరాలంటే కాంగ్రెస్‌కు ఓటు వేసి గెలిపించాలని విజ్ఞప్తి చేశారు.

# ఎన్నికల విధులు సజావుగా నిర్వహించాలి

## పిఒలు, ఎపిఒలు కీలకం
## ఎన్నికల పరిశీలకులు ఎల్.నిర్మల్‌రాజ్


ఉండి : మాట్లాడుతున్న నిర్మల్‌రాజ్

ప్రజాశక్తి - ఉండి

ఎలాంటి లోటుపాట్లు లేకుండా ఎన్నికల విధులు నిర్వహించే బాధ్యత పిఒలు, ఎపిఒలదేనని సాధారణ ఎన్నికల పరిశీలకులు ఎల్.నిర్మల్‌రాజ్ అన్నారు. ఉండి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ప్రిసైడింగ్, సహాయ ప్రిసైడింగ్ అధికారులతో ఇవిఎంల మాక్‌పోల్, తప్పులు లేకుండా ధ్రువీకరణ పత్రాలు రాసే విధానం గురించి రెండో రోజు శిక్షణ తరగతుల కార్యక్రమాన్ని ఉండి, తణుకు, తాడేపల్లిగూడెం నియోజకవర్గల సాధారణ ఎన్నికల పరిశీలకులు ఎల్.నిర్మల్‌రాజ్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇవిఎంలు మాక్‌పోల్, తప్పులు లేకుండా ధ్రువీకరణ పత్రాలు రాసే విధానం గురించి పిఒలు, ఎపిఒలకు దిశా నిర్దేశం చేశారు. 12వ తేదీ మాక్ పోలింగ్, 13న జరగబోయే పోలింగ్ రోజున ఎలాంటి లోటుపాట్లు లేకుండా ఎన్నికల విధులు అత్యంత బాధ్యతగా నిర్వహించాలన్నారు. ఎన్నికల సంఘం నియమ నిబంధనలు తూచ తప్పకుండా అమలు చేయాలన్నారు. పోలింగ్ కేంద్రంలో ఎన్నికల విధులు సజావుగా నిర్వహించాల్సిన బాధ్యత ప్రిసైడింగ్, సహాయ పోలింగ్ అధికారులపై ఉందన్నారు. పిఒలు, ఎపిఒలు చేపడుతున్న పనులపై సెక్టార్ అధికారులు ప్రత్యేక దృష్టి సారించి ఎటువంటి సమస్యలు ఉత్పన్నం కాకుండా ముందస్తు చర్యలు చేపట్టాలన్నారు. తొలుత ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాలపై మాక్ పోలింగ్ ఎలా నిర్వహించాలో స్వయంగా వారి చేతుల మీదుగా తెలుసుకోవాలన్నారు. మాక్ పోలింగ్ చేశాక ఆ స్లిప్పులను జాగ్రత్తగా భద్రపరచాలన్నారు. అనంతరం సిఆర్‌సి (క్లోజ్ రిజల్ట్ క్లియర్) తప్పనిసరిగా చేసిన తర్వాతనే సాధారణ పోలింగ్ మొదలు పెట్టాలన్నారు. పోలింగ్ జరిగే సమయంలో ఇవిఎంలు మొరాయిస్తే ఏం చేయాలో ప్రతి ఒక్క పిఒ, ఎపిఒకు తెలియాల్సి ఉందన్నారు. ఇవిఎంలో ఒక ఓటు పడిన తర్వాత ఏదైనా సమస్య తలెత్తితే రెండో ఇవిఎం వినియోగించాలని, పోలింగ్ పూర్తయిన అనంతరం మొదటి ఇవిఎంతో పాటు రెండో ఇవిఎంను కూడా రిసెప్షన్ కేంద్రంలో అప్పగించాల్సిన బాధ్యత పిఒపై ఉందన్నారు. పోలింగ్ జరిగే సమయంలో అనుకోని సంఘటనలు ఏమైనా జరిగితే ఆ విషయం వెంటనే సంబంధిత సెక్టార్ అధికారికి, ఎఆర్‌ఒకు, రిటర్నింగ్ అధికారికి తప్పనిసరిగా తెలియజేయాలన్నారు. మాక్ పోలింగ్‌లో ఎన్ని ఓట్లు వేశామో, తిరిగి లెక్కింపులో ఆ ఓట్లు లెక్క సరిపోవాలని, ఈ ప్రక్రియ అంతా పోటీలో ఉన్న వివిధ పార్టీల అభ్యర్థులు, వారి ప్రతినిధుల సమక్షంలో జరగాలని, వారికున్న సందేహాలను వెనువెంటనే నివృత్తి చేయాలని తెలిపారు. ఈ శిక్షణ తరగతుల్లో సహాయ రిటర్నింగ్ అధికారులు, సెక్టార్ అధికారులు, మాస్టర్ ట్రైనర్స్, తహశీల్దార్లు, ఎంపిడిఒలు, పిఒలు, ఎపిఒలు, డిప్యూటీ తహశీల్దార్లు, ఎలక్షన్ సిబ్బంది పాల్గొన్నారు.

**ప్రిసైడింగ్, సహాయ ప్రిసైడింగ్ అధికారుల పాత్ర కీలకం**

**ఆచంట రిటర్నింగ్ అధికారి స్వామినాయుడు**

**ఆచంట :** సాధారణ ఎన్నికల పోలింగ్ సంబంధించి ప్రిసైడింగ్ అధికారులు, సహాయ ప్రిసైడింగ్ అధికారుల పాత్ర కీలకమైందని ఆచంట నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి వి.స్వామినాయుడు అన్నారు. స్థానిక ఎంవిఆర్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ప్రిసైడింగ్ అధికారులకు రెండో విడత శిక్షణ కార్యక్రమం గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా స్వామినాయుడు మాట్లాడుతూ పోలింగ్ ముందు రోజున రిసెప్షన్ సెంటర్‌కు సకాలంలో చేరుకోవాలని, ఆలస్యంగా వస్తే రిజర్వ్‌లో పెడతారనే అపోహాలు వీడాలని, ఆలస్యంగా వచ్చిన వారికి షోకాజ్ నోటీసులు జారీ చేస్తారని తెలిపారు. వికలాంగులు, గర్భిణులు, క్యాన్సర్, తదితర దీర్ఘకాల అనారోగ్య సమస్యలు కలవారికి మాత్రమే మినహాయింపు ఉంటుందని తెలిపారు. పొరపాటు జరిగినప్పుడు అనవసర ఆందోళనలకు గురికాకుండా నిజాయితీగా రిపోర్టు చేయాలని, ఉద్దేశపూర్వకంగా పొరపాటు చేస్తే సహించబోమని చెప్పారు. బ్యాలెట్ యూనిట్ వివి ప్యాట్, కంట్రోల్ యూనిట్లను కనెక్ట్ చేయడంలో సరైన అవగాహన కలిగి ఉండాలన్నారు. ఇవిఎం ల్యాబ్ శిక్షణ శిబిరంలో ఇవిఎం రిప్లేస్‌మెంట్‌పై అవగాహన కల్పించామన్నారు. ఈ శిక్షణా కార్యక్రమానికి 207 మంది హాజరయ్యారని, మరో తొమ్మిది మంది గైర్హాజరయ్యారని వీరిపై చర్యలు తీసుకుంటామని చెప్పారు. ఈ కార్యక్రమంలో శిక్షణ సిబ్బంది కె.సాయిరెడ్డి, జి.పెద్దిరాజు, ఎం.వెంకట్రావు, ఎన్.శ్రీనివాస్, టి.వెంకటరామయ్య, పి.పోతురాజు, సిహెచ్‌వి.నాగేంద్ర, బిఐఎస్.గుప్తా, వి.శ్రీనివాసరావు, ఎలక్షన్ డిప్యూటీ తహశీల్దార్ ఎం.రాంప్రసాద్‌రాజు పాల్గొన్నారు.

ఆచంట : మాట్లాడుతున్న స్వామినాయుడు

ప్రతిభకు అవార్డు అందిస్తున్న సిఐ వెంకట్రావు

## విద్యలో రాణిస్తేనే బంగారు భవిష్యత్తు

### భీమవరం సిఐ వెంకట్రావు

ప్రజాశక్తి -భీమవరం

విద్యలో రాణించినప్పుడు భవిష్యత్తు బంగారు బాట అవుతుందని తద్వారా దేశానికి, రాష్ట్రానికి మంచి సేవలు అందించవచ్చని భీమవరం రిజర్వ్‌డ్ సిఐ కె.వెంకట్రావు అన్నారు. భీమవరం హెచ్‌డిఎఫ్‌సి లైఫ్ ఇన్సూరెన్స్ కార్యాలయంలో ఇంటర్-2024 ద్వితీయ సంవత్సరం పరీక్ష ఫలితాల్లో ఉత్తమ ప్రతిభ కనబరచిన భీమవరం విద్యార్థిని దేవబర్ల్కిన ప్రతిభను సన్మానించి హెచ్‌డిఎఫ్‌సి లైఫ్ ఇన్సూరెన్స్ స్మార్ట్ స్టూడెంట్ అవార్డును కె.వెంకట్రావు చేతుల మీదుగా అందించారు. విశ్రాంతి ఆధ్యాపకులు నడింపల్లి వెంకట సుబ్బరాజు కుమారి దేవబర్ల్కిన ప్రతిభను దుశ్శాలువతో సన్మానించి, మెమెంటోను అందించారు. విశ్రాంత ప్రధానోపాధ్యాయులు పొట్టి బాబ్జి రూ.ఐదు వేలు నగదు పురస్కారాన్ని అందించారు. ఈ సందర్భంగా సిఐ కె.వెంకట్రావు మాట్లాడుతూ విద్యతోనే అభివృద్ధి సాధ్యమన్నారు. తద్వారా దేనినైనా సాధించవచ్చన్నారు. తాము చదువుకునే రోజుల్లో ఎన్నో కష్టాలు పడ్డామని, ఇప్పుడు ఎన్నో అవకాశాలు ఉన్నాయని, అవి అందుపుచ్చుకుని విద్యార్థి దశ నుంచే కష్టపడి చదివి ఉన్నత స్థితికి ఎదిగి దేశం, రాష్ట్రంతో పాటు పుట్టిన గ్రామానికి మంచి సేవలు అందించాలని కోరారు. హెచ్‌డిఎఫ్‌సి లైఫ్ అసోసియేట్ సర్కిల్ మేనేజర్ మేరుగు రాజేష్ మాట్లాడుతూ బాగా చదివే విద్యార్థులను ప్రోత్సహించేందుకు ప్రతిభ అవార్డులను అందించాలని నిర్ణయించినట్లు చెప్పారు. దీనిలో భాగంగా గురువారం దేవబర్ల్కిన ప్రతిభకు ప్రతిభా అవార్డును హెచ్‌డిఎఫ్‌సి లైఫ్ ఇన్సూరెన్స్ తరపున అందించినట్లు చెప్పారు. ఉన్నత చదువుల్లో మరింత ప్రతిభ సాధించి ఉన్నత స్థాయికి ఎదిగి తల్లిదండ్రులకు మంచి పేరు తేవాలని ఎం.రాజేష్ కోరారు. ఈ కార్యక్రమంలో విశ్రాంత ప్రధానోపాధ్యాయులు పొట్టి బాబ్జి, విశ్రాంత అధ్యాపకులు నడింపల్లి వెంకట సుబ్బరాజు, హెచ్‌డిఎఫ్‌సి లైఫ్ అసోసియేట్ సర్కిల్ మేనేజర్ మేరుగు రాజేష్, విద్యార్థిని తండ్రి దేవపర్తిని రాజేష్, రిటైర్డ్ ఎంఇఒ దండు సీతారామరాజు, హెచ్‌డిఎఫ్‌సి లైఫ్ ఇన్సూరెన్స్ సిబ్బంది పాల్గొన్నారు.

## ముదినేపల్లిలో వర్షం

ప్రజాశక్తి - ముదినేపల్లి

మండల కేంద్రమైన ముదినేపల్లితో పాటు మండలంలోని పలు గ్రామాల్లో గురువారం ఉదయం అకస్మాత్తుగా వర్షం కురిసింది. సుమారు గంటపాటు వర్షం పడడంతో లోతట్టు ప్రాంతాలు జలమయమయ్యాయి. ముదినేపల్లిలోని గుడివాడ రోడ్డులోని గుంతల్లో వర్షపు నీరు చేరింది. దీంతో ద్విచక్ర వాహనదారులు ఇబ్బందులు పడ్డారు. ఈ రహదారిలో కిలోమీటర్ మేరా గుంతల్లో వర్షపు నీరు చేరి రోడ్డు అధ్వానంగా తయారైంది. దీంతో ఈ మార్గంలో ప్రయాణించే వాహన చోదకులు తీవ్ర అవస్థలు పడ్డారు. పలు పల్లపు ప్రాంతాల్లో నివాసాల్లోకి నీరు చేరడంతో నివాసితులు ఇక్కట్లు పడ్డారు.

## టిడిపి కూటమిని గెలిపించాలని ప్రచారం

ప్రజాశక్తి - పెనుమంట్ర

చేనేతదార్ల వృత్తికి, భవిష్యత్తుకు చంద్రబాబు పాలనే భరోసా అని రాష్ట్ర కర్ణిబత్తుల సంఘ అధ్యక్షులు శివన్నారాయణ అన్నారు. రానున్న ఎన్నికల్లో టిడిపి ఆచంట ఎంఎల్‌ఎ అభ్యర్థి పితాని సత్యనారాయణ, బిజెపి నరసాపురం ఎంపీ అభ్యర్థి భూపతిరాజు శ్రీనివాసవర్మలను గెలిపించాలని కోరుతూ మండలంలోని జుత్తిగ గ్రామంలో గురువారం వారు ఎన్నికల ప్రచారం నిర్వహించారు. చేనేత సామాజిక తరగతికి సూపర్ సిక్స్ పథకాలు వివరించారు. రానున్న ఎన్నికల్లో టిడిపి కూటమిని గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సత్యనారాయణ, కోటయ్య, గుడిమెట్ల సుబ్బారాయుడు, రోష్ని భాస్కరరావు, దేవాంగ సాధికారిక సమితి కన్వీనర్ నాయుడు, సత్యనారాయణ, అల్లాడ రామకృష్ణ పాల్గొన్నారు.

## అభివృద్ధి, సంక్షేమం చూసి ఓటేయాలి

### వైసిపి నరసాపురం ఎంపీ అభ్యర్థి ఉమాబాల

ప్రజాశక్తి - నరసాపురం

వైసిపి ప్రభుత్వం చేసిన అభివృద్ధి, సంక్షేమ పథకాలు చూసి వైసిపికి ఓట్లు వేయాలని ఆ పార్టీ నరసాపురం ఎంపీ అభ్యర్థి గూడూరి ఉమాబాల అన్నారు. నరసాపురం ఎంఎల్‌ఎ అభ్యర్థి ముదునూరి ప్రసాదరాజుతో కలిసి ఆమె గురువారం రోడ్ షో నిర్వహించారు. మండలంలోని వేములదీవి, దర్భరేవు రాజులలంక, లక్ష్మణేశ్వరం మీదుగా రోడ్ షో నరసాపురం పట్టణానికి చేరుకుంది. ఈ సందర్భంగా ఉమాబాల మాట్లాడుతూ 99 శాతం మేనిఫెస్టోలో ఇచ్చిన పథకాలను అమలు చేశామన్నారు. టిడిపి కూటమి బూటక మాటలను, అమలు సాధ్యం కాని మేనిఫెస్టోను ప్రజలు నమ్మే ప్రసక్తి లేదన్నారు. రానున్న ఎన్నికల్లో వైసిపిని గెలిపించాలని కోరారు. ముదునూరి ప్రసాదరాజు మాట్లాడుతూ గతంలో ఎన్నడూ లేని విధంగా నియోజకవర్గంలో అభివృద్ధి చేశామన్నారు. రానున్న ఎన్నికల్లో గెలిపిస్తే మరింత అభివృద్ధి చేస్తామని చెప్పారు.

**'రానున్నది వైసిపి ప్రభుత్వమే'**

**మొగల్తూరు :** రాష్ట్రంలో రానున్నది వైసిపి ప్రభుత్వమేనని ఆ పార్టీ నరసాపురం ఎంపీ అభ్యర్థి గూడూరి ఉమాబాల, ఎంఎల్‌ఎ అభ్యర్థి ముదునూరి ప్రసాదరాజు అన్నారు. మండలంలోని పాతపాడు గ్రామంలో గురువారం వారు ప్రజ ఆశీర్వాద కార్యక్రమంలో భాగంగా ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వైసిపి ప్రభుత్వం అమలు చేసిన సంక్షేమ పథకాలే తమ గెలుపునకు బాటలవుతాయన్నారు. పాతపాడులో ప్రారంభమైన రోడ్ షో కాళీపట్నం, కొత్తోట, ముత్యాలపల్లి, మొగల్తూరు, రామన్నపాలెం, కెపిపాలెం, పేరుపాలెం తూర్పు తాళ్ళ మీదుగా నరసాపురం చేరుకుంది. ఈ ప్రచారంలో జెడ్‌పిటిసి సభ్యులు తిరుమని బాపూజీ, మున్సిపల్ ఛైర్‌పర్సన్ వెంకటరమణ, మోటుపల్లి రామభాస్కరరావు, ప్రజాప్రతినిధులు, నాయకులు అభిమానులు, కార్యకర్తలు పాల్గొన్నారు.


**FORMAT –C1**

(For Candidate to publish in newspapers, TV)

***DECLARATION ABOUT CRIMINAL CASES:***

(As per the Judgment dated 25th September 2018 of the Hon'ble Supreme Court in W.P.(Civil) No.536 of 2011 (Public Interest Foundation & Ors. Vs. Union of India and Anr)

Name and address of candidate : **UNDURTHI PRASANNA KUMAR**
Name of political party : **Independent Candidate**
Name of Election : **GENERAL ELECTION 2024**
*Name Constituency : **09 - NARASPURAM**

I, **UNDURTHI PRASANNA KUMAR,** a candidate for the Above mentioned election, declare for public information the Following Details about my criminal Antecedents.

**(A) Pending criminal cases**

| Sl. No | Name of Court | Case No. and dated | Status of case(s) | Section(s) of Acts concerned and brief description of offence(s) |
|---|---|---|---|---|
| 1 | II Additional Judicial 1st Class Magistrate at Tanuku of W.G.Dt. | Crime No. 35/2012 of Tanuku Town P.S. | Acquitted | Under Sections 447, 427, 506 (2), 323 and 324 r/w Sec. 149 of I.P.C. |
| 2 | Tanuku Town P.S. | Crima No. 127/2023 | U/I | Sections 143, 147, 323, 324, 452, 506 (2) and Sec-153-a r/w Sec. 149 of I.P.C. |

**(B) DETAILS ABOUT CASES OF CONVICTION FOR CRIMINAL OFFENCES**

| Sl. No | Name of Court & date (s) of Order (s) | DESCRIPTION OF OFFENCE(S) & PUNISHMENT IMPOSED | MAXIMUM PUNISHMENT IMPOSED |
|---|---|---|---|
| 1. | NIL | NIL | Not Applicable |

ప్రసాద్‌ను సన్మానిస్తున్న ప్రముఖులు

## కవి ప్రసాద్‌కు ఘన సన్మానం

**ప్రజాశక్తి - తణుకు**

తణుకు పట్టణానికి చెందిన కవి ప్రసాద్‌ను తెలుగు కన్నడ శతాధిక కవి సమ్మేళనంలో ఘనంగా సన్మానించారు. హైదరాబాదులో జరిగిన కవి సమ్మేళనంలో కవితా వైభవం అనే కవితను చదివి వినిపించి ప్రశంసలు అందుకున్నారు. తెలుగు భాష విశిష్టతను, ప్రాముఖ్యతను ఈ సమ్మేళనంలో చాటారు. కళావేదిక అంతర్జాతీయ అధ్యక్షులు కత్తిమండ ప్రతాప్ ఆధ్వర్యంలో తెలుగు కన్నడ ద్వి భాషా సమ్మేళనంలో ప్రశంసలు అందుకున్నారు. కళా వేదిక జాతీయ కల్చరల్ డైరెక్టర్ దేబా విజయకుమార్, తెలుగు కన్నడ రచయిత్రి జోషుల ప్రభాశాస్త్రి, కళావేదిక జాతీయ మహిళా విభాగం అధ్యక్షురాలు చిట్టే లలిత, కన్నడ కవి పివి ప్రదీప్ కుమార్, ధనాశి ఉషారాణి, వడ్డే సుధాకర్ ప్రసాద్‌కు జ్ఞాపిక అందజేసి అభినందించారు.


ప్రచారంలో టిడిపి శ్రేణులు

## టిడిపి అభ్యర్థులను గెలిపించాలని ప్రచారం

**ప్రజాశక్తి - కామవరపుకోట**

కామవరపుకోట మండలంలోని 15 గ్రామ పంచాయతీల్లో టిడిపి మేనిఫెస్టోలో పెట్టిన సూపర్ సిక్స్ పథకాల గురించి, టిడిపి ఏలూరు పార్లమెంట్ అభ్యర్థి పుట్టా మహేష్ యాదవ్, టిడిపి చింతలపూడి నియోజకవర్గ అభ్యర్థి సొంగా రోషన్ కుమార్‌లను గెలిపించాలని కోరుతూ ప్రచారం ముమ్మరం చేశారు. ప్రతి టిడిపి నాయకుడు, కార్యకర్త ప్రతి ఇంటికీ వెళ్లి ఎన్నికల ప్రచారం ఉత్సాహంగా నిర్వహిస్తున్నారు. కళ్లచెరువు గ్రామపంచాయతీలో గ్రామ కమిటీ అధ్యక్షుడు రాజులపాటి లక్ష్మీనారాయణ, టిడిపి నాయకుల ఆధ్వర్యంలో ప్రచారం ముమ్మరంగా నిర్వహిస్తున్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు చెలికాని కిరణ్, మల్లారెడ్డి పెదబాబు, ముప్పానేని మధు మహిపాల్, రాజులపాటి గంగాభవాని, తదితర టిడిపి, జనసేనకు చెందిన నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## పలు గ్రామాల్లో వైసిపి ప్రచారం

**ప్రజాశక్తి - ముదినేపల్లి**

మండలంలోని పలు గ్రామాల్లో గురువారం వైసిపి శ్రేణులు ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ప్రచారంలో భాగంగా సింగరాయపాలెంలో గ్రామ సర్పంచి బోయిన విమల రామరాజు ఆధ్వర్యంలో పార్టీ శ్రేణులు ఇంటింటికీ తిరుగుతూ ఓటర్లను కలిసి ఓట్లు అభ్యర్థించారు. ఎన్నికల్లో రెండు ఓట్లు ఫ్యాన్ గుర్తుపై వేసి కైకలూరు ఎంఎల్ఎ అభ్యర్థి దూలం నాగేశ్వరరావు, ఏలూరు ఎంపీ అభ్యర్థి కారుమూరి సునీల్ కుమార్ యాదవ్‌లను గెలిపించాలని గడప గడపకూ వెళ్లి ప్రచారం చేశారు. ఈ ఎన్నికల ప్రచారంలో గ్రామ పెద్దలు, వైసిపి శ్రేణులు పాల్గొన్నారు.

# వైసిపి పాలనలో ప్రజలు స్వేచ్ఛను కోల్పోయారు

### ఆరిమిల్లి రాధాకృష్ణ సతీమణి కృష్ణతులసి

**ప్రజాశక్తి - తణుకురూరల్**

ఐదేళ్ల వైసిపి పాలనలో ప్రజలు స్వేచ్ఛను కోల్పోయారని తణుకు మాజీ ఎంఎల్ఎ ఆరిమిల్లి రాధాకృష్ణ సతీమణి కృష్ణతులసి అన్నారు. గురువారం తణుకు మండలం వేల్పూరు గ్రామంలో ఆమె ప్రచారం నిర్వహించారు. టిడిపి, జనసేన, బిజెపి కూటమికి మద్దతు ఇవ్వాలని ఇంటింటికీ వెళ్లి అభ్యర్థించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఐదేళ్ల వైసిపి పాలనలో ఆరాచకాలు ఎండగట్టారు. సంక్షేమం పేరుతో ప్రజలను బ్లాక్‌మెయిల్ చేస్తున్నారని, మాట్లాడే స్వేచ్ఛను ప్రజలు కోల్పోయారని వివరించారు. ఇటువంటి పరిస్థితి ఎప్పుడూ చూడలేదని ఆమె పేర్కొన్నారు. వైసిపి గురించి మాట్లాడితే చాలు కేసులు పెడతామని బెదిరిస్తున్నారని, ఇటువంటి దుర్మార్గాలకు ఈనెల 13వ తేదీన తెరపడుతుందని ఆమె అన్నారు. సమాజ స్వేచ్ఛ కోసం, సుపరిపాలన కోసం ప్రజలంతా ఆలోచించాలని ఆమె కోరారు. వచ్చే ఎన్నికల్లో టిడిపి, జనసేన, బిజెపి కూటమిని బలపరచాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ప్రచార కార్యక్రమంలో కృష్ణతులసి

# ఏలూరు బార్ అసోసియేషన్ మద్దతు వైసిపికే

**ప్రజాశక్తి - ఏలూరు సిటీ**

జగన్మోహన్ రెడ్డి లా నేస్తం ప్రవేశపెట్టి జూనియర్ లాయర్స్ అభ్యున్నతి కోసం ఎంతో సహాయపడ్డారని, తాను శక్తి వంచన లేకుండా కృషి చేస్తానని వైసిపి ఏలూరు పార్లమెంట్ అభ్యర్థి కారుమూరు సునీల్ కుమార్ అన్నారు. స్థానిక ఏలూరు బార్ అసోసియేషన్ వైసిపి లీగల్ సెల్ వారి ఆధ్వర్యంలో ఏలూరు జిల్లా బార్ అసోసియేషన్ మీటింగ్ హాల్‌లో జిల్లా బార్ అసోసియేషన్ అధ్యక్షులు అభినేని విజయ్ కుమార్ అధ్యక్షతన న్యాయవాదుల సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా వైసిపి ఏలూరు ఎంఎల్ఎ అభ్యర్థి ఆళ్ల కాళీ కృష్ణ శ్రీనివాస్ నాని, వైసిపి ఏలూరు పార్లమెంట్ అభ్యర్థి కారుమూరు సునీల్ కుమార్ ప్రత్యేక అతిథులుగా విచ్చేశారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి కారుమూరు సునీల్ కుమార్ మాట్లాడుతూ పెద్దలు ఆళ్ల నాని సూచనలు, సలహాలతో ఏలూరు పార్లమెంటును అభివృద్ధి చేస్తానని, మీ అందరికీ అందుబాటులో ఉంటానని తెలిపారు. అనంతరం వైసిపి ఏలూరు ఎంఎల్ఎ అభ్యర్థి ఆళ్ల నాని మాట్లాడుతూ ఎప్పుడు ఇక్కడికి వచ్చినా నా సొంత మనుషుల దగ్గరకి వచ్చినట్లు ఉంటుందని, వారి నాన్నగారికి ఏలూరు బార్ అసోసియేషన్‌కు విడదీయరాని అనుబంధం ఉందని అన్నారు. బార్ అసోసియేషన్‌కు సంబంధించి ఏ విధమైన సహాయ సహకారాలు కావాలన్నా అందిస్తానని, ప్రభుత్వ పరంగా కూడా సహాయపడతానని, మీరందరూ విచక్షణతో ప్రత్యేకంగా ఆలోచించి వైసిపి జగన్ గెలుపు కోసం కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ బార్ కౌన్సిల్ నెంబర్, ఏలూరు జిల్లా రెడ్‌క్రాస్ ఛైర్మన్ బివి.కృష్ణారెడ్డి, వైసిపి లీగల్ సెల్ జిల్లా అధ్యక్షులు పితాని దుర్గాప్రసాద్ పాల్గొన్నారు.

న్యాయవాదులతో ఎంఎల్ఎ, ఎంపీ అభ్యర్థులు

## స్లాబు కూలి ఎంఇఒకు గాయాలు

**ప్రజాశక్తి - కలిదిండి**

స్థానిక ఎంఆర్‌సి కార్యాలయంలో స్లాబు లోపలి భాగం కూలడంతో ఎంఇఒ పిడుగు ప్రభాకర బాబు గాయాలపాలయ్యారు. తలకు తీవ్ర గాయం కావడంతో స్థానిక ప్రయివేటు ఆసుపత్రికి తరలించారు. ఆయన ప రిస్థితి ప్రస్తుతం నిలకడగా ఉన్నట్లు కార్యాలయ సిబ్బంది తెలిపారు. గతంలోనే కార్యాలయ పైభాగం పగుళ్లు వచ్చాయని, మరమత్తులు చేయాలని స్థానిక అధికారులకు, నాయకులకు తెలిపారన్నారు. కూలిన దశలో అక్కడ కార్యాలయ సిబ్బంది లేకపోవడంతో పెద్ద ప్రమాదం తప్పింది. ఈ విధంగా ఉన్న కార్యాలయంలో విధులు నిర్వహించేందుకు భయబ్రాంతులకు గురవుతున్నట్లు కార్యాలయ సిబ్బంది ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ముఖద్వారం వద్ద పిల్లర్లు సైతం పెచ్చులూడి ఇనుప ఊచలు కానవస్తున్నాయి. మూడు కంప్యూటర్‌లతో పాటు ఫర్నీచర్ పూర్తిగా ధ్వంసమైనట్లు తెలిపారు. విధులు నిర్వహించేందుకు ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చూపాలని కార్యాలయ సిబ్బంది కోరుతున్నారు.

చికిత్స అనంతరం ఎంఇఒ

కూలిన స్లాబు పై పెచ్చు

## టిడిపి నాయకుల ప్రచారం

**ప్రజాశక్తి - ముదినేపల్లి**

మండలంలోని గురజ, ముదినేపల్లి, ఇతర గ్రామాల్లో నమూనా బ్యాలెట్‌లతో కూటమి నాయకులు ఇంటింటికీ తిరుగుతూ ప్రచారం నిర్వహించారు. కైకలూరు అసెంబ్లీ అభ్యర్థి కామినేని శ్రీనివాస్, పార్లమెంట్ అభ్యర్థి మహేష్ కుమార్ యాదవ్‌లకు ఓటు వేసి గెలిపించాలని కోరుతూ ఇంటింటా ప్రచారం నిర్వహించారు. ఈ ప్రచారంలో యెర్నేని కిషోర్ బాబు, బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి కోటప్రోలు కృష్ణ, కోడూరు శేషుబాబు, ఈడే సుధాకర్, బిజెపి మండల అధ్యక్షులు సత్యవోలు నాగలక్ష్మి, బేతిన శ్రీనివాస్, డాక్టర్ సుందర రావు, అట్లూరి లోకేష్, మీసాల సత్యనారాయణ, కారుమూరి వెంకటేశ్వర రావు, అడుసుమిల్లి సాయి, కొల్లిపర నాగరాజు, గద్దె రాజు పాల్గొన్నారు.

## గుర్వాయిపాలెంలో నోబుల్ ప్రచారం

**ప్రజాశక్తి - కలిదిండి**

మండలంలోని గుర్వాయిపాలెం పంచాయతీ పరిధి మద్దవానిగూడెం, రాంరెడ్డి నగర్‌లో ఇండియా వేదిక బలపరిచిన కాంగ్రెస్ కైకలూరు నియోజకవర్గ ఎం ఎల్ఎ అభ్యర్థి బొడ్డు నోబుల్ విస్తృత ప్రచారం నిర్వహించారు. ఇం టింటికీ తిరుగుతూ కరపత్రాలను పంపిణీ చేస్తూ హస్తం గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు. కాంగ్రెస్ అధికారంలోకి వస్తే ఉపాధి అవకాశాలు వస్తాయన్నారు. స్థానిక సమస్యల పరిష్కారంతో పాటు గ్రామాల్లో మౌలిక వసతుల కల్పనకు కృషి చేస్తానని నోబుల్ అన్నారు. కాంగ్రెస్ ఎన్నికల గుర్తైన హస్తంకు ఓటు వేసి ఏలూరు ఎంపీ అభ్యర్థి కావూరి లావణ్యను, తనను గెలిపించాలని కోరారు. గ్రామ పర్యటనల్లో ప్రజల నుంచి అపూర్వ స్పందన వస్తోందని బొడ్డు నోబుల్ అన్నారు. నాయకుడు నేతల యాకోబు ఆధ్వర్యంలో సాగిన ముమ్మర ప్రచారంలో గ్రామ పెద్దలు, మహిళలు పాల్గొన్నారు.

ప్రచారం నిర్వహిస్తున్న నోబుల్

## వైసిపిలోకి పలువురు

**కుక్కునూరు:** ఎన్నికలు సమీపిస్తున్న నేపథ్యంలో టిడిపికి భారీ షాక్ తగిలింది. జగన్ ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి, ఇస్తున్న సంక్షేమ పథకాలు, టిడిపి, వైసిపి అని తారతమ్యం లేకుండా ఇంటింటికీ అందుతున్న అభివృద్ధి సంక్షేమ పథకాలు అదేవిధంగా గోమ్ముగూడెం పంచాయతీలో ఇప్పటికే పోలవరం నిర్వాసితులకు సంబంధించి ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీ ఇవ్వడం జరిగింది. ఎట్టకేలకు తమ బాధలు తీర్చిన జగనన్నకే సపోర్టుగా ఉంటామని, అలాగే గొమ్ముగూడెం పంచాయతీ నుంచి 30 కుటుంబాలు వైసిపిలోకి చేరారు. అదేవిధంగా గ్రామ గ్రామాల్లోనూ వైసిపి విస్తృత ప్రచారం జరుగుతుంది. ప్రతి గడపగడపకూ వెళ్లి జగనన్న చేస్తున్న అభివృద్ధి గురించి తెలియజేస్తున్నారు. ప్రజలు మరలా జగన్ రావాలని కోరుకుంటున్నామన్నారు. కార్యక్రమంలో నరసింహారాజు పాల్గొన్నారు.


**FORMAT –C1**

***Declaration about criminal cases:***

(As per the Judgment dated 25th September 2018 of the Hon'ble Supreme Court in W.P.(Civil) No.536 of 2011 (Public Interest Foundation & Ors. Vs. Union of India and Anr)

Name and address of candidate : **MEDAPATI VENKATA VARAHALA REDDY**
S/. Ramakrishna Reddy, D.No. 1-10A,
Pemmaraju Polavaram
Poduru Mandalam, W.G.Dt., AP-534338

Name of political party : **INDEPENDENT**

Name of Election : **GENERAL ELECTION TO HOUSE OF PEOPLE (PARLIAMENT) - 2024**

*Name Constituency : **9 - NARASAPURAM PARLIAMENT CONSTITUENCY**

I, **MEDAPATI VENKATA VARAHALA REDDY** (NAME of the Candidate), a candidate for the Above mentioned election,declare for public information the Following Details about my criminal Antecedents.

**(A) Pending criminal cases**

| Sl. No | Name of Court | Case No. and dated | Status of case(s) | Section(s) of Acts concerned and brief description of offence(s) |
|---|---|---|---|---|
| 1 | Principal Judicial First Class Magistrate, Palakollu | FIR No. 133/2020, C.C. 491/2021 | Appearance of accused Posted to 21-05-2024 | Sec. 188, 406 R/w 34 of I.P.C. and Sec. 21(1) Mines and Minerals |

*Sd/-* **MEDAPATI VENKATA VARAHALA REDDY**
Independent MP Contesting Candidate, Narasapuram Parliament Constituency - 2024

# బిజెపి పొత్తు, తొత్తు పార్టీలను ప్రజలు నమ్మరు

## కాంగ్రెస్ నరసాపురం ఎంపీ అభ్యర్థి కెబిఆర్ నాయుడు

ప్రజాశక్తి - తణుకురూరల్

బిజెపి, టిడిపి, జనసేన, పరోక్షంగా కలిసి నడుస్తున్న వైసిపిలను ప్రజలు నమ్మే పరిస్థితిలో లేరని, కేంద్రంలో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన వెంటనే పశ్చిమగోదావరి జిల్లాను అన్ని రంగాల్లోను అభివృద్ధి చేస్తానని కాంగ్రెస్ నరసాపురం ఎంపీ అభ్యర్థి కెబిఆర్ నాయుడు అన్నారు. గురువారం స్థానిక చిట్టూరి ఇంద్రయ్య కళాశాల నుంచి ఇండియా వేదిక బలపరిచిన ఎంపీ అభ్యర్థి కెబిఆర్ నాయుడు, ఎంఎల్ఎ అభ్యర్థి కడలి రామారావును గెలిపించాలని రోడ్డు షో నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బిజెపి, వైసిపి పాలనలో ప్రజలందరికీ తీవ్ర అన్యాయం జరిగిందన్నారు. టిడిని, జనసేన, బిజెపి కూటమి, వైసిపిలను ప్రజలు నమ్మే పరిస్థితిలో లేరన్నారు. కేంద్రంలో కాంగ్రెస్ అధికారంలోకి వస్తుందని, నియోజకవర్గ పరిధిలో అన్ని ప్రాంతాల అభివృద్ధికి కృషి చేస్తానన్నారు. ఆక్వా రంగంలో సమస్యలను పరిష్కరించడంతో పాటు వ్యవసాయ రంగాన్ని పరిరక్షించేందుకు కృషి చేస్తానన్నారు. యువతకు ఉద్యోగావకాశాలు కల్పిస్తానన్నారు. రైతులు, కార్మికుల సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకుంటానన్నారు. పార్లమెంట్, అసెంబ్లీ ఎన్నికల్లో బిజెపి, వైసిపి, టిడిపి, జనసేన అభ్యర్థుల్ని ఓడించాలని, సిపిఎం, సిపిఐ బలపరచిన ఇండియా వేదిక అభ్యర్థులను గెలిపించాలని కోరారు.

ప్రచార కార్యక్రమంలో మాట్లాడుతున్న బలరాం

సిపిఎం జిల్లా కార్యదర్శి బి.బలరాం మాట్లాడుతూ.. మన రక్షణ కోసం ఎనిమిది జాతీయ సమ్మెలను చేసుకున్నామని, మన కార్మికుల రక్షణ, చట్టాల రక్షణ, మన దేశ రక్షణ, ప్రజల రక్షణ మన శక్తి ద్వారా విజయవంతం చేసుకున్నామన్నారు. ఆ విజయవంతమైన వాటికి ఈ ఎన్నికలు ఒక ముఖ్యమైన సందర్భమన్నారు. ఈ ఎన్నికల్లో కూడా మనం ఎన్‌డియేని, మోడీ ప్రభుత్వాన్ని తిప్పికొడితే విజయం సాధించినట్లవుతాదన్నారు. చట్టాల్ని, మన బతుకుల్ని కాపాడుకున్నట్లు అవుతాదన్నారు. ఇండియా వేదిక అభ్యర్థుల విజయానికి హస్తం గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పివి ప్రతాప్, కోనాల భీమారావు, బొద్దాని నాగరాజు, గార రంగారావు, కామన మునిస్వామి, పిఎల్ నర్సింహారావు, పి.దక్షిణామూర్తి, సంకు మనోరమ, గుబ్బల గోపి, వల్లూరి వెంకటేశ్వరరావు, దిర్శిపో రామకృష్ణ పాల్గొన్నారు.

## జనసేనలోకి పలువురు

ప్రజాశక్తి - ద్వారకాతిరుమల రూరల్

మండలంలోని రామన్నగూడెం మేజర్ పంచాయతీలో గురువారం గోపాలపురం నియోజకవర్గం ఇన్‌ఛార్జి దొడ్డిగర్ల సువర్ణ రాజు ఆధ్వర్యంలో మండల అధ్యక్షులు దాకారపు నరసింహ మూర్తి ఆధ్వర్యాన వైసిపి నుంచి జనసేనలోకి చేరారు. గతంలో వైసిపిలో వైసిపి సేవాదళ్ కమిటీ బిసి సెల్ అధ్యక్షులుగా పనిచేసినా ఎటువంటి గుర్తింపు రాలేదన్నారు. వైసిపి అరాచకాలు, ప్రజల్లో వ్యతిరేకత బీసీలకు పెద్దపీట అని చెప్పుకునే జగన్ అంతా బూటకం అని చెబుతూ పవన్ కళ్యాణ్ సిద్ధాంతాలు నచ్చి జనసేనలోకి రావడం జరిగిందన్నారు. జిత్తుగా శ్రీనివాస్ రావు, రామకృష్ణ, జిత్తుగా రామకృష్ణ, అశోక్ కుమార్, లక్ష్మీనారాయణ, చిరంజీవి, పెటచి నాగరాజు, జుత్తుగా విజయకుమార్, కేతా సత్యనారాయణ, కేత నాగ శ్రీనివాసరావు, జుట్టుగా సత్యనారాయణ ,జుట్టుగా సుబ్రహ్మణ్యం జనసేలోకి రావడం జరిగింది.

## 'బిసిలందరూ ఏకమైతే టిడిపి విజయం తథ్యం'

ప్రజాశక్తి - నూజివీడు

పార్థసారధిని సత్కరిస్తున్న గౌడసంఘం నేతలు

బిసిలందరూ ఏ కమైతే నూజివీడులో టిడిపి జెండా ఎగురుతుందని అవనిగడ్డ ఎంపీ అభ్యర్థి కొనకళ్ళ నారాయణరావు, టిడిపి నూజివీడు నియోజకవర్గం ఎంఎల్ఎ అభ్యర్థి కొలుసు పార్థసారధిలు అన్నారు. నూజివీడు పట్టణంలోని వి కన్వెన్షన్ ఫంక్షన్ హాల్‌లో గౌడ సంఘం ఆధ్వర్యంలో ఆత్మీయ సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పాల్గొన్న కొలుసు పార్థసారధి, కొనకళ్ళ నారాయణ, మచిలీపట్నం మాజీ ఎంపీ, మరీదు శివరామకృష్ణ, జనసేన, టిడిపి నాయకులు ఆరేపల్లి శ్రీనివాసరావు, తోటపల్లి సర్పంచి, కందుల కృష్ణ, నియోజకవర్గ గౌడ సంఘ అధ్యక్షులు, పులిచెర్ల భూచక్రధర్ రావు, చలమాల వెంకటేశ్వరరావు, కొనకళ్ళ నరసింహారావు, పామర్తి వెంకట నాగేంద్రరావు, మరిది శివ నాగమణి, కాపా శ్రీనివాసరావు, నూతక్కి వేణుగోపాలరావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా గౌడ సంఘం నాయకులందరూ మా ట్లాడుతూ ఈనెల 13వ తేదీన జరగబోవు అసెంబ్లీ ఎన్నికల్లో పార్థసారధి విజయానికి కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో గౌడ సంఘం నాయకులు, టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

**టిడిపిలోకి పలువురు:** టిడిపి అధికారంలోకి రావటం ఖాయమని టిడిపి నూజివీడు నియోజకవర్గ ఎంఎల్ఎ అభ్యర్థి కొలుసు పార్థసారథి అన్నారు. గురువారం నూజివీడు టిడిపి కార్యాలయంలో పట్టణంలోని 30వ వార్డుకు చెందిన పొన్నూరి లక్ష్మణరావు, తల్లిబోయిన కృష్ణ, నక్క కృష్ణ, పొన్నూరి శ్రీనివాసరావు, నిమ్మగడ్డ నాగేశ్వరావు, గరికపూడి కృష్ణ, మున్నూరు కామరాజు, అయ్యప్ప, శ్రీనివాసరావు, మహేష్, 20 కుటుంబాల వారు పార్థసారథి సమక్షంలో టిడిపిలో చేరారు.

## ఎన్నికల స్ట్రాంగ్ రూమ్ పరిశీలన

ప్రజాశక్తి - భీమవరం రూరల్

సాధారణ ఎన్నికల స్ట్రాంగు రూమ్‌లు, కౌంటింగు కేంద్రాలు, రిసెప్షన్ సెంటర్‌ను జిల్లా కలెక్టర్ జిల్లా ఎన్నికల అధికారి సుమిత్ కుమార్ గురువారం పరిశీలించారు. స్థానిక డాక్టర్ బివి.రాజు ఫౌండేషన్ బి.సీతా పాలిటెక్నిక్ కాలేజీలో ఆచంట నియోజకవర్గం సంబంధించి స్ట్రాంగు రూమ్‌లు, కౌంటింగు కేంద్రాలు, రిసెప్షన్ సెంటరును పరిశీలించి, అధికార్లకు కలెక్టర్ దిశానిర్దేశం చేశారు. పోలింగు ఏజెంట్లు వచ్చే మార్గం, చుట్టు పక్కల శాంతి భద్రత పరిరక్షణ చర్యలు గురించి జిల్లా కలెక్టర్ ఆరా తీశారు. బస్సు రూట్లు, వాహన పార్కింగ్, పోలింగ్ సామాగ్రిని తీసుకునే స్టాల్స్, బ్యాలెట్ బాక్సులు, ఈవిఎంలు భద్రపరచు స్ట్రాంగు రూమ్‌లు, మైక్రో అబ్జర్వర్లు వేచివుండు గదులు, భోజన స్టాల్స్, కౌంటింగ్ హాలులో సీసీ కెమెరాల ఏర్పాట్లు, పోస్టల్ బ్యాలెట్స్ కౌంటింగు హాలు, కౌంటింగ్ హాలులో ఆర్‌ఒలు వుండు స్థలం, రిజల్ట్ బోర్డు ఏర్పాటు, పోలీస్ కంట్రోల్ రూమ్, తదితర ఏర్పాట్లను యుద్ధప్రాదిపతిన పనులు పూర్తి చేయాలని సంబంధిత అధికారులకు ఆదేశించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ పోలింగ్ ముగిసిన తదుపరి అన్ని అసెంబ్లీ నియోజకవర్గాలకు సంబంధించి వారికి కేటాయించి స్ట్రాంగు రూమ్‌లకు ఎన్నికల సంఘం నియమ నిబంధనలను అనుసరించి, ప్రోటోకాల్ ప్రకారం పూర్తి భద్రతతో చేర్చాలన్నారు. ఆయా నియోజకవర్గాల స్ట్రాంగు రూమ్‌లకు తరలింపు చేసేందుకు ముందుగానే రూట్ మ్యాప్ సిద్ధం చేసుకోవాలని ఆదేశించారు. ఎలక్ట్రానిక్ ఓటింగు మిషన్లు స్ట్రాంగు రూమ్‌కు చేరుకోగానే ముందుగా రిసెప్షన్ సెంటర్‌కు అప్పజెప్పాలని, అక్కడ ఈవియంలు భద్రపరచు మ్యాప్ ప్రకారం ఆర్ఒ సూచనల ప్రకారం స్ట్రాంగు రూమ్‌లో భద్రపరచడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ తెలిపారు. ఆచంట నియోజకవర్గ ఆర్ఒ వి.స్వామినాయుడు, తహశీల్దారు ఐపి.శెట్టి, ఎలక్షన్స్ అధికారులు పాల్గొన్నారు.

## 'గ్రామాల్లోని సమస్యల పరిష్కారానికి కృషి'

కాళ్ళ :గ్రామాల్లో నెలకొన్న సమస్యల పరిష్కారానికి కృషిచేస్తానని టిడిపి ఉండి ఎంఎల్ఎ అభ్యర్థి కనుమూరు రఘురామకృష్ణంరాజు అన్నారు. మండలంలోని కలవపూడి, మోడీ, మాలవాని తిప్ప, ఎస్‌సి బోస్ కాలనీ, ఇసుక దిబ్బ, ఆనందపురం, మేకల దిబ్బ, ఎల్ఎన్ పురం గ్రామాల్లో గురువారం విస్తృతంగా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. పలు గ్రామాల్లో ప్రజలు పలు సమస్యలను ఆయన దృష్టికి తీసుకెళ్లగా, కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ఒక్కొక్కటిగా అన్నింటినీ పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. టిడిపి అభ్యర్థులను గెలిపించాలని కోరారు.

## ఘనంగా మహారాణా ప్రతాప్ జయంతి

టి.నరసాపురం:మండలంలోని కృష్ణాపురంలో గురువారం బంజారా బజరంగీ భేరీ సంఘం ఆధ్వర్యంలో రాజపుత్ర వీరుడు మహారాణా ప్రతాప్ 485వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న బజరంగీ భేరీ సంఘం జిల్లా నాయకులు భూక్యా నాగరాజు నాయక్ మాట్లాడుతూ సామ్రాజ్యవాద పాలనకు వ్యతిరేకంగా పోరాడి తన రాజ్యాన్ని కాపాడుకున్న మొట్టమొదటి భారతీయ వీరుడు మహా రాణా ప్రతాప్ అని అన్నారు.

## నేడు విద్యుత్ సరఫరా నిలిపివేత

ప్రజాశక్తి - యలమంచిలి

మండలంలోని ఇలపకుర్రు సబ్ స్టేషన్ 33/11 కేవీ విద్యుత్ లైను మరమ్మతులతో పాటు ట్రీ కటింగ్ చేస్తున్నందున శుక్రవారం ఉదయం 7 గంటల నుంచి మధ్యాహ్న 12 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేయడం జరుగుతుందని యలమంచిలి ఎలక్ట్రికల్ ఎఇ డి.రాజీవ్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఇలపకుర్రు సబ్‌స్టేషన్ పరిధిలోని గ్రామస్తులంతా సహకరించాలని ఆయన విజ్ఞప్తి చేశారు.


**FORMAT C-1**

***Declaration about Criminal Cases***

(As per the judgement dated 25th September, 2018, of Hon'ble Supreme Court in WP (Civil) No. 536 of 2011 (Public Interest Foundation& Ors. Vs. Union of India & Anr.)

Name and Address of candidate : **VETUKURI VENKATA SIVARAMA RAJU**

Name of political party : **ALL INDIA FORWARD BLOG**

Name of Election : **Legeslative Assembly General AP May-2024**

* Name of Constituency : **60-UNDI**

I, **VETUKURI VENKATA SIVARAMA RAJU,** a candidate for the above mentioned election, declare for public information the following details about my criminal antecedents:

(A) Pending criminal cases

| S.No. | | Cr.No. | Sec. of Law | State of the Case |
|---|---|---|---|---|
| 1. | UNDI P.S | 276/2022 | 188, 341, 353, 332, 143, 144, 147, 148, R/W 149 IPC and Sec 32 of the Police Act. 1861 of Undi P.S | Case is under Investigation (CC No is awaited) |
| 2. | UNDI P.S | 277/2022 | 188, 341, 143, R/W 149, IPC of UNDI P.S | Case is under Investigation |
| 3. | Kalla P.S | 101/2024 | 188, 143, 290 R/W 149 IPC of Kalla P.S | Case is under Investigation |
| 4. | Palakoderu P.S. | 110/2024 | U/S 188, 143, 290 R/W 149 IPC and 341 IPC of Palakoderu P.S | Case is under Investigation |

Published by contesting candidate of 60 UNDI on behalf of All India Forward Blog **VETUKURI VENKATA SIVARAMA RAJU**

## టిడిపి కూటమిని బలపరచాలి

### హరిరామ జోగయ్య

**పాలకొల్లు :** రాష్ట్రంలో 25 శాతం ఓటింగ్ ఉన్న కాపులు టిడిపి కూటమిని బలపరచాలని మాజీ మంత్రి, కాపు బలిజ సంక్షేమ సేన అధ్యక్షులు చేగొండి హరిరామ జోగయ్య గురువారం ఓ ప్రకటనలో పేర్కొన్నారు. వైసిపి ప్రభుత్వం కాపు వ్యతిరేకంగా పనిచేసిందన్నారు. కాపులకు ద్రోహం చేసిన ముద్రగడ పద్మనాభం వైసిపిలో ఉన్నారన్నారు. కాపులకు దక్కాల్సిన ఐదు శాతం రిజర్వేషన్ కూడా జగన్ తీసివేసి కనీసం మేనిఫెస్టోలో కాపులకు ఏ విధమైన సౌకర్యాలు కల్పిస్తానని హామీ ఇవ్వలేదని చెప్పారు. కాపు రుణాలను నిర్వీర్యం చేశారన్నారు. టిడిపి కూటమి అధికారంలోకి వస్తే కేంద్రం సహాయంతో రాష్ట్రంలో చంద్రబాబు, పవన్‌కళ్యాణ్‌లు మంచి పరిపాలన అందిస్తారన్నారు.

## ఇండియా వేదికను ఆదరిస్తేనే సంక్షేమం : నోబుల్

ప్రచారంలో నోబుల్

**ప్రజాశక్తి - కైకలూరు**

ఇండియా వేదికను ఆదరిస్తేనే పేదలకు, యువతకు, మహిళలకు మేలు జరుగుతుందని కాంగ్రెస్ కైకలూరు ఎంఎల్ఎ అభ్యర్థి బొడ్డు నోబుల్ అన్నారు. మండలంలోని వదర్లపాడులో గురువారం ఆయన ఎన్నికల ప్రచారం నిర్వహించారు. గ్రామంలోని డాక్టర్ బిఆర్.అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించి ప్రచారం ప్రారంభించారు. అనంతరం రాష్ట్ర మైనార్టీ విభాగం ఉపాధ్యక్షుడు కాకరాల జోషప్‌తో కలిసి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా నోబుల్ మాట్లాడుతూ మహిళా మహాలక్ష్మి పథకం పేరుతో ప్రతి గృహిణికి నెలకు రూ.8,333 అందిస్తామని, ఉపాధి హామీ కూలి రూ.400 చేస్తామని చెప్పారు. బడుగు, బలహీన తరగతుల అభ్యున్నతి కోసం కృషి చేసేందుకే తాను రాజకీయాల్లోకి వచ్చానన్నారు. ఈ కార్యక్రమంలో నాయ కులు, కార్యకర్తలు పాల్గొన్నారు.


**పబ్లిక్ నోటీసు**

**ఆంధ్రప్రదేశ్ బ్రాహ్మణ కో-ఆపరేటివ్ క్రెడిట్ సొసైటీ లిమిటెడ్**

(ఆంధ్రప్రదేశ్ బ్రాహ్మణ సంక్షేమ సంస్థ యొక్క అనుబంధ సంస్థ)

రి.నెం. ABC-CS/006/2015

**H.O. :** ABCCS Endowments Commissionerate Complex, Gollapudi, Vijayawada-521 225. Phone: 0866-6650307 | **B.O. :** ABCCS , D.No.23B-5-96/1, R.R.Peta, ELURU-534 002, Ph: 08812-249787

ఈ ప్రకటనలోని వారి తాలూకు దిగువ ఉదహరించిన స్థిరాస్తిని సొసైటీ నందు తనఖా పెట్టి అప్పు పొందుటకు దరఖాస్తు చేసియున్నారు. సదరు స్థిరాస్థి తనఖాపై సొసైటీ వారు మంజూరు చేయబోవు అప్పు విషయమై ఎవరికైననూ ఎట్టి అభ్యంతరములు ఉన్న ఎడల ఈ ప్రకటన తేదీ నుండి 7 రోజుల లోపుగా లిఖితపూర్వకముగా అభ్యంతరములను రిజిస్టరు పోస్టు విత్ ఎక్‌నాలెడ్జ్‌మెంటు ద్వారా మా సొసైటీకి తెలియపర్చవలసినదిగా కోరుతున్నాము.

| Sl.No. | Applicant Name & Present Residence Address | Description of the Property |
|---|---|---|
| 1 | i) Smt. Chebolu Raja Rajeswari Saroja, G.L. No. 10788, D/o. Chebolu Rajasekhar Rao, # 22B-5-39, 1st Floor, Kanukolanu vari Street, Powerpet, Eluru-534002 Cell: 8309319811<br>ii) Smt. Chebolu Uma Devi, G.L. No. 53725, W/o. Chebolu Rajasekhar Rao, Flat No. 106, Sri Khyathi Apartments, Opp. Ayyamgari Bakery, R.R.Pet, Eluru-534202. Cell: 9440375805 | The property which is an extent of 165.0.0 Sq.Yds (or) 137.960 Sq.Mts (in two items) of vacant site, in R.S. No. 3/1A, 3/1B1A2, 3/1B2, 3/1B1A1, 3/1B1B, Plot No. 225, T.L.P. No. 66/2016/R, by name style of "SMR Sapthagiri City" Sattennagudem Village, Rallakunta Gram Panchayat, Erstwhile West Godavari District, present Eluru Dist., AP 534002.<br>**Value Rs. 8.25 lakh** |

Eluru
Dt.10-05-2024

**NORI LAKSHMI NARASIMHAM**
Branch Manager
Cell: 9281029465, 6300634609


## గోనెసంచులు అందించాలి

### కౌలు రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి రామాంజనేయులు

గోనెసంచులు ఇవ్వాలని డిమాండ్ చేస్తున్న రైతులు

**ప్రజాశక్తి - పెనుమంట్ర**

గోనెసంచులు సకాలంలో అందకపోవడంతో కురిసిన అకాల వర్షాలకు ఆరుగాలం కష్టపడి పండించిన పంట ఎక్కడ తడిసిపోతుందోనని కౌలురైతులు ఆందోళన చెందుతున్నారని ఆంధ్రప్రదేశ్ కౌలు రైతుల సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి మామిడిశెట్టి రామాంజనేయులు ఆవేదన వ్యక్తం చేశారు. పెనుమంట్ర మండలంలోని పలు గ్రామాల్లో ఆయన గురువారం పర్యటించి ధాన్యం మాసూళ్లు, కొనుగోలు సమస్యలపై కౌలు రైతులతో మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రెక్కలు ముక్కలు చేసుకొని అప్పులు తెచ్చి పంటలు పండిస్తున్న కౌలురైతులకు, ఎలాంటి రక్షణ లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రస్తుత పరిస్థితుల్లో వరి కోత యంత్రాలతో ధాన్యం మాసూలు చేస్తున్నారని, దీంతో ధాన్యం రాశి కప్పుకునేందుకు ప్రభుత్వం కనీసం బరకాలు కూడా ఇవ్వడంలేదని విమర్శించారు. దీనికితోడు రోజుల తరబడి సంచులు లేకపోవడంతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. ధాన్యం కొద్దిపాటి వర్షానికి తడిచినా మిల్లర్లు చేతివాటం చూపించి కౌలు రైతులను దోచు కుంటు న్నారన్నారు. తక్షణం గోనెసంచులు అందించి కళ్లల్లో ధాన్యం తరలించాలని డిమాండ్ చేశారు. ఆయనతో పాటు కౌలు రైతులు పి.వీరేశ్వరరావు, ఐ.మధుసూధనరావు, కె.యాకోబు, కె.మహాలక్ష్మి, కె.ధనలక్ష్మి, వీ.చంద్రరావు ఉన్నారు.

## తడిచిన ధాన్యం.. రైతుల్లో ఆందోళన

### ఆరబెట్టే పనిలో నిమగ్నమైన అన్నదాతలు

ధాన్యం ఆరబెడుతున్న రైతులు

**ప్రజాశక్తి - ఆకివీడు**

రెండు రోజుల క్రితం కురిసిన వర్షానికి తడిచిన ధాన్యాన్ని ఆరబెట్టే పనిలో రైతులు నిమగ్నమయ్యారు. మండలంలో సుమారు రెండున్నర గంటల పాటు కుండపోత వర్షం, మరో నాలుగు గంటలు సాధారణ చినుకులు పడడంతో పల్లపు ప్రాంతాల్లో ఎక్కడికక్కడ నీరు నిలిచిపోయింది. దాళ్వా పంట పండి చేతికొచ్చే దశలో వర్షం కురవడంతో రైతులు ఆవేదన చెందుతున్నారు. 75 శాతం కోతలు పూర్తయ్యాయి. 20 నుంచి 30 శాతం ధాన్యానికి మాత్రమే రైతుకు సొమ్ము అయింది. మిగిలిన వరి యంత్రాలతో కోతలు పూర్తయిన పంట మొత్తం గట్ల మీదే ధాన్యంగానే ఉంది. ఒక పది శాతం మాత్రం పశువుల గడ్డి కోసం మనుషులు కోతలు కోయటంతో చేలలోనే పన మీద ఉంది. మరో 20శాతం పైబడి వరి చేలలో సస్యంగానే ఉంది. ఆ మొత్తం పంట తయారై కోతకు సిద్ధంగా ఉంది. మొత్తంమీద సుమారు 30 నుంచి 40 శాతం పంట వర్షానికి తడిసింది. రైతులు ధాన్యాన్ని ఆరబెట్టుకునే పనిలో నిమగ్నమయ్యారు.

## పిహెచ్‌సికి వాటర్ ప్యూరిఫయర్ బహూకరణ

వాటర్ ప్యూరిఫయర్ అందిస్తున్న దాతలు

**ప్రజాశక్తి - పాలకొల్లు రూరల్**

లంకలకోడేరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి ఆశ కార్యకర్త విజయకుమారి వాటర్ ప్యూరిఫయర్‌ను అందించారు. లంకలకోడేరు-2లో ఆశ కార్యకర్తగా పని చేస్తున్న విజయకుమారి భర్త నరసింహరావు కోవిడ్ సమయంలో మృతి చెందారు. నరసింహరావు జ్ఞాపకార్థం వారి కుమారులు జయకుమార్, రాజేష్ ఆర్థిక సహకారంతో పిహెచ్‌సికి వైద్యం నిమిత్తం వచ్చేవారికి, సిబ్బందికి ఉపయోగపడేలా వాటర్ ప్యూరిఫయర్‌ను బహూకరించారు. వారికి వైద్యాధికారులు అడ్డాల ప్రతాప్‌కుమార్, డాక్టర్ ఎం.నవ్యజీవన్, ఆరోగ్య విస్తరణాధికారి గుడాల హరిబాబు, పిహెచ్ఎన్ ఎలిజిబెత్, సీనియర్ అసిస్టెంట్ రమేష్ బాబు, ఫార్మసిస్టు పివి.స్వామి, సూపర్‌వైజర్లు ఎస్‌కె.అమలేశ్వరరావు, జి.ఉదయ్‌చందర్, డి.కమల, స్టాఫ్ నర్సులు ముత్యవల్లి, సౌజన్య, ప్రియాంక సిబ్బంది కృతజ్ఞతలు తెలిపారు.


**FORMAT –C1**

(For Candidate to publish in newspapers, TV)

**Declaration about criminal cases:**

(As per the Judgment dated 25th September 2018 of the Hon'ble Supreme Court in W.P.(Civil) No.536 of 2011 (Public Interest Foundation & Ors. Vs. Union of India and Anr)

Name and address of candidate : **ABBAYA CHOWDARY KOTHARI**

Name of political party : **Yuvajana Sramika Rythu Congress Party**

*(Independent Candidate should write "Independent" here)*

Name of Election : **GENERAL ELECTION 2024**

*Name Constituency : **64 - DENDULURU**

I, **ABBAYA CHOWDARY KATHARI** (name of candidate), a candidate for the Above mentioned election, declare for public information the Following Details about my criminal Antecedents.

**(A) Pending criminal cases**

| Sl. No | Name of Court | Case No. and dated | Status of case(s) | Section(s) of Acts concerned and brief description of offence(s) |
|---|---|---|---|---|
| 1 | Under Investigation | Cr.No. 197/2018 | U/I | 341, 323, 506 r/w 34 IPC Wrongful restraint, voluntary causing hurt, intimidation, common intention |
| 2 | Under Investigation | Cr.No. 30/2024 | U/I | 324 r/w 34 IPC Voluntarily causing hurt by dangerous weapon or means acts done by several persons in furtherance of common intention |

**(B) DETAILS ABOUT CASES OF CONVICTION FOR CRIMINAL OFFENCES**

| Sl. No | Name of Court & date (s) of Order (s) | DESCRIPTION OF OFFENCE(S) & PUNISHMENT IMPOSED | MAXIMUM PUNISHMENT IMPOSED |
|---|---|---|---|
| 1. | NIL | NIL | Not Applicable |
| 2. | NIL | NIL | Not Applicable |

Published by contesting candidate of 64 DENDULURU on behalf of Yuvajana Sramika Rythu Congress Party, **KOTHARI ABBAYA CHOWDARY**

# నేడు సిపిఎం ఆధ్వర్యాన బహిరంగ సభ

**ప్రజాశక్తి - జంగారెడ్డిగూడెం టౌన్**

జంగారెడ్డిగూడెంలో ఈ నెల పదో తేదీన నిర్వహించనున్న చింతలపూడి నియోజకవర్గ ఎన్నికల బహిరంగ సభను జయప్రదం చేయాలని సిపిఎం నియోజకవర్గ కన్వీనర్ ఎం.జీవరత్నం పార్టీ నాయకులకు, కార్యకర్తలకు పిలుపునిచ్చారు. స్థానిక సిపిఎం కార్యాలయంలో ముఖ్య కార్యకర్తల సమావేశం పార్టీ పట్టణ కన్వీనర్ పి.సూర్యరావు అధ్యక్షతన గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా జీవరత్నం మాట్లాడుతూ 10న నిర్వహించే సభకు సిపిఎం జిల్లా కార్యదర్శి ఎ.రవి ముఖ్యఅతిథిగా హాజరవుతారని తెలిపారు. కాంగ్రెస్, సిపిఐ నాయకులు పాల్గొని మాట్లాడతారని చెప్పారు. జంగారెడ్డిగూడెంలో సిపిఎం కార్యాలయం ఎదురుగా బహిరంగ సభ నిర్వహించనున్నట్లు చెప్పారు. ఈ సమావేశంలో మండల కమిటీ సభ్యులు జె.సూర్యచంద్రం, ఎ.ప్రభాకరరావు, వై.సీత, పట్టణ కమిటీ సభ్యులు ఎస్కె.సుభాషిణి, ఎన్.వెంకటేశ్వరరావు, కె.సుబ్బారావు పాల్గొన్నారు.

# పాలిసెట్‌లో గురుకులం విద్యార్థులకు మెరుగైన ర్యాంకులు

**ప్రజాశక్తి - తాడేపల్లిగూడెం రూరల్**

పాలిసెట్‌లో డాక్టర్ బిఆర్.అంబేద్కర్ గురుకులం పెదతాడేపల్లి విద్యార్థులు మెరుగైన ర్యాంకులు సాధించారని ఆ పాఠశాల ప్రిన్సిపల్ బి.రాజారావు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. 45 మంది విద్యార్థులు లక్షలోపు, 15 మంది విద్యార్థులు 50 లక్షల లోపు ర్యాంకులు సాధించారని తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థులను పాఠశాల వైస్ ప్రిన్సిపల్ ప్రతాప్, అధ్యాపకులు, డిఇఒ ఎన్.భారతి అభినందించారు.

# రెండు రోజులు మద్యం దుకాణాలు బంద్

**ప్రజాశక్తి - ఉండి**

పోలింగ్‌కు 48 గంటల ముందు మద్యం దుకాణాలు మూసివేయాలని జాయింట్ కలెక్టర్, ఉండి నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి సివి.ప్రవీణ్‌ఆదిత్య గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. లోక్‌సభ, శాసనసభలకు పోలింగ్ ఈ నెల 13వ తేదీన జరుగుతున్న దృష్ట్యా పోలింగ్‌కు 48 గంటల ముందు నుంచి ఉండి నియోజకవర్గం ఉండి, కాళ్ల, ఆకివీడు, పాలకోడేరు మండలాల పరిధిలో మద్యం దుకాణాలు మూసి వేయాలని ఉండి రిటర్నింగ్ అధికారి సివి.ప్రవీణ్‌ఆదిత్య ఆదేశించారు. పోలింగ్‌కు 48 గంటల ముందు అంటే 11వ తేదీ సాయంత్రం ఏడు గంటల నుంచి 13వ తేదీ సాయంత్రం ఏడు గంటల వరకు మద్యం విక్రయాలపై నిషేధం విధించినట్లు చెప్పారు. ఈ మేరకు మద్యం దుకాణాలను మూసి వేయాలన్నారు. వచ్చే జూన్ 4వ తేదీన కౌంటింగ్ సందర్భంగా మద్యం దుకాణాలను జూన్ 3వ తేదీ సాయంత్రం నుంచి 4వ తేదీ సాయంత్రం ఏడు గంటల వరకు మూసి ఉంచాలని ఆయన పేర్కొన్నారు.

# రూ.70 వేలు స్వాధీనం

**ప్రజాశక్తి - కామవరపుకోట**

స్థానిక ఎన్నికల చెక్‌పోస్టు వద్ద వాహనాలు తనిఖీ చేస్తుండగా కారులో వెళ్తున్న రా వులపాలెం మం డలం ఊబలంక గ్రామానికి చెందిన ఒక వ్యక్తి వద్ద నుంచి రూ.70 వేలు స్వాధీనం చేసు కున్నట్లు చెక్‌పోస్టు ఎన్నికల అధికారి మహమ్మద్ మోహి ద్దీన్ తెలిపారు. ఎటువంటి పత్రాలు లేకుండా తీసుకువెళ్తున్నందున సీజ్ చేసి ఫ్లయింగ్ స్క్వాడ్‌కు అప్పగించినట్లు చెప్పారు. వాహనాల తనిఖీల్లో పోలీసు సిబ్బంది కె.రమేష్, కె.రామకృష్ణ, సూర్యారావు, షేక్ నాగూర్, ఎం.నాగార్జున, వీడియో గ్రాఫర్లు వీరమల్ల మధు, సౌజన్ సాయి పాల్గొన్నారు.

నగదు స్వాధీనం చేసుకున్న అధికారులు

# ఇండియా వేదికతోనే దేశం, రాష్ట్రం అభివృద్ధి

## సిపిఐ ఏలూరు జిల్లా కార్యదర్శి మన్నవ కృష్ణచైతన్య



ప్రచారంలో సిపిఐ నాయకులు

**ప్రజాశక్తి - ఏలూరు అర్బన్**

సార్వత్రిక ఎన్నికల్లో ఇండియా వేదిక విజయం సాధిస్తేనే దేశం, రాష్ట్రం అభివృద్ధి చెందుతుందని సిపిఐ ఏలూరు జిల్లా కార్యదర్శి మన్నవ కృష్ణచైతన్య అన్నారు. కాంగ్రెస్ ఏలూరు ఎంపీ అభ్యర్థి కావూరి లావణ్య, సిపిఐ ఏలూరు ఎంఎల్ఎ అభ్యర్థి బండి వెంకటేశ్వరరావు విజయాన్ని కాంక్షిస్తూ నగరంలోని అశోక్‌నగర్, చాణిక్యపురి కాలనీ, లంకపేటతో పాటు పలు ప్రాంతాల్లో గురువారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా కృష్ణచైతన్య మాట్లాడుతూ మతతత్వ ఎజెండాతో దేశ ప్రజల మధ్య చిచ్చు పెడుతున్న మోడీ మరోసారి ఎన్నికల్లో గెలవడానికి వివిధ మతాలు, కులాల మధ్య చిచ్చు పెడుతున్నారని విమర్శించారు. దేశవ్యాప్తంగా మోడీకి, బిజెపికి వ్యతిరేక పవనాలు వీస్తున్నాయన్నారు. దేశంలో ప్రజాస్వామ్యం, లౌకికవాదం కొనసాగాలంటే బిజెపిని ఓడించక తప్పదన్నారు. రాష్ట్రంలో సిఎం జగన్ విధ్వంసకర పాలన సాగిస్తున్నారన్నారు. పాలకుల విధానాలను ప్రశ్నించిన ప్రతిపక్షాలపై భౌతిక దాడులు చేస్తూ అరాచకం సృష్టిస్తున్నారన్నారు. దేశంలో బిజెపి, రాష్ట్రంలో టిడిపి, జనసేన పార్టీలను ఓడించాలని పిలుపునిచ్చారు. ఏలూరు నగరంలో అనేక సమస్యలు పరిష్కారం కాకుండా తిష్ట వేశాయన్నారు. గత ప్రభుత్వంలో టిడ్కో 70 శాతం పూర్తయి లబ్ధిదారులకు అందించని కారణంగా నిరుపయోగంగా పడి ఉన్నాయన్నారు. ఇండియా వేదిక విజయం సాధిస్తే ధరలను అదుపు చేసి, ప్రజలకు మేలైన పాలన అందించడానికి కృషి చేస్తామని హామీ ఇచ్చారు. సిపిఎం నగర కార్యదర్శి పి.కిషోర్ మాట్లాడుతూ కార్పొరేట్ శక్తులు లాభాలు దండుకోవడానికి మోడీ సహకారం అందిస్తున్నారని విమర్శించారు. బిజెపి అనుసరిస్తున్న విధానాల వల్ల దేశం తిరోగమనంలో ఉందన్నారు. సిపిఐ ఏలూరు ఎంఎల్ఎ అభ్యర్థి బండి వెంకటేశ్వరరావు మాట్లాడుతూ మోడి మెజారిటీగా ఉన్న హిందువుల ఓట్లు పొందటానికి మత ఘర్షణలు సృష్టిస్తున్నారన్నారు. రాష్ట్రంలో ముఖ్యమంత్రి జగన్ అసమర్థ పాలన చేస్తున్నారని విమర్శించారు. ప్రత్యేక హోదా, విభజన హామీలు నెరవేరాలంటే ఇండియా వేదిక అభ్యర్థులను గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఐ ఏలూరు ఏరియా సమితి కార్యదర్శి ఉప్పులూరి హేమశంకర్, ఎఐటియుసి ఏలూరు జిల్లా అధ్యక్షులు రెడ్డి శ్రీనివాస్ డాంగే, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి కుంచే వసంతరావు, ఆంధ్రప్రదేశ్ మహిళా సమాఖ్య జిల్లా అధ్యక్షురాలు వరకాశ్యామల, ఉపాధ్యక్షురాలు మావూరి విజయ, సిపిఎం నాయకులు మంచెల్ల ఇస్సాకు, శారద పాల్గొన్నారు.

ప్రచారంలో సిపిఎం నాయకులు

### ఇండియా వేదిక అభ్యర్థులను గెలిపించాలని ప్రచారం

**ముసునూరు** :కేంద్రంలో బిజెపి ఓడిపోయి ఇండియా వేదిక అధికారంలోకి రావాలని సిపిఎం జిల్లా నాయకులు జి.రాజు అన్నారు. ముసునూరు మండలంలోని పలు గ్రామాల్లో గురువారం ఆయన ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రైతులకు గిట్టుబాటు ధర కల్పించాలన్నా, పోలవరం ప్రాజెక్టు పూర్తి చేయాలన్నా, జిఎస్‌టి ట్యాక్స్ లేకుండా చేయాలన్నా కేంద్రంలో ఇండియా వేదిక రావాలని చెప్పారు. రానున్న ఎన్నికల్లో ఇండియా వేదిక అభ్యర్థులను గెలిపించాలని కోరారు.

# కలెక్టర్‌ను కలిసిన ట్రైయినీ ఐపిఎస్‌లు

**ప్రజాశక్తి - ఏలూరు**

ట్రైయినీ ఐపిఎస్ అధికారులతో మాట్లాడుతున్న కలెక్టర్ ప్రసన్నవెంకటేష్

జాతీయ పోలీస్ అకాడమీలో శిక్షణలో ఉన్న తొమ్మిది మంది ట్రైయినీ ఐపిఎస్ అధికారులు కలెక్టర్ ప్రసన్నవెంకటేష్‌ను జిల్లా కలెక్టరేట్‌లో గురువారం మర్యాదపూర్వకంగా కలిశారు. సార్వత్రిక ఎన్నికల పోలింగ్ తేదీ సమీపిస్తున్న సందర్భంలో రాష్ట్ర పోలీస్ ప్రధాన కార్యాలయం ఉత్తర్వుల మేరకు ట్రైయినీ ఐపిఎస్ అధికారులు ఎన్నికల విధులు జిల్లాలో నిర్వహించేందుకు వచ్చారు. ఈ సందర్భంగా కలెక్టర్ ప్రసన్నవెంకటేష్ మాట్లాడుతూ ఈ ఎన్నికల నిర్వహణలో క్షేత్రస్థాయిలో నేర్చుకునే అనేక అంశాలు భవిష్యత్ ఉద్యోగ నిర్వహణలో తోడ్పడతాయన్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి సంబంధించి ఉత్తరాంధ్రా, కోస్తాంధ్రా, రాయలసీమ ప్రాంతాలకు సంబంధించి పలు అంశాలను వారికి వివరించారు. ఎన్నికల వ్యయాన్ని ఏ విధంగా పర్యవేక్షించాలో వివరించారు. ఎన్నికలకు సంబంధించి కాలానుగుణ నివేదికలను సమర్పించే అంశాలను విశదీకరించారు. ఎఫ్ఎస్‌టి, ఎస్ఎస్‌టి టీమ్‌ల పనితీరు, ఎన్నికల ప్రచారానికి అనుమతుల పనితీరును పర్యవేక్షించడం, ప్రశాంతమైన వాతావరణంలో ఎన్నికల నిర్వహణకు జిల్లాలో తీసుకుంటున్న చర్యలను వారికి వివరించారు.

# మా ఇంట్లో ఓట్లు అమ్మబడవు

## ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షుడు జాన్ ఇంటికి స్టిక్కర్

గేటుకు ఉన్న స్టిక్కర్

**ప్రజాశక్తి - నరసాపురం**

ప్రతి ఎన్నికల్లోనూ అభ్యర్థులు ఓటర్లను కొనేందుకు ధన, వస్తు రూపేణా ప్రలోభ పెడుతుంటారు. హోరాహోరీ పోటీలో తాయిలాల ప్రభావం మరింత ఎక్కువగా ఉంటుంది. ప్రస్తుతం నరసాపురం నియోజకవర్గంలో పోటీ రసవత్తరంగా మారింది. నరసాపురం మండలం రుస్తుంబాదకు చెందిన ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షుడు మహమ్మద్ జాన్ ఎలైజా అనే పౌరుడు 'ఇచ్చట ఓట్లు అమ్మబడవు' అంటూ తన ఇంటికి స్టిక్కర్ వేశాడు. ఇది మండలంలో చర్చనీయాంశంగా మారింది. ఎన్నికల సమయంలో రాజకీయ నాయకులు ఇచ్చే తాయిలాలు తీసుకుని ఓటు వేస్తే, ఒక్కసారి నోటు తీసుకుని ఓటు వేస్తే ఐదేళ్లు నష్టపోవాల్సి ఉంటుందని చుట్టుపక్కల వారికి అవగాహన కల్పిస్తున్నారు. తాయిలాలు తీసుకోకుండా ప్రతి పౌరుడు తన ఓటును నిజాయితీగా నిఖార్సయిన నాయకుడికే వేసి నైతిక విలువలు కాపాడాలన్నారు.

# 1,87,371.080 మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు

## జెసి బి.లావణ్యవేణి

**ప్రజాశక్తి - ఏలూరు**

జిల్లాలో రబీ పంటకు 2.40 లక్షల మెట్రిక్ టన్నుల అలా ట్మెంట్‌కి గాను ఇ వ్ప టి వ ర క్ు 1,87,371.080 మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని కొనుగోలు చేసినట్లు జిల్లా జాయింట్ కలెక్టర్ బి.లావణ్యవేణి తెలిపారు. గురువారం ఆమె ధాన్యం కొనుగోలుపై మాట్లాడుతూ ఏలూరు జిల్లాలో రబీ పంటకు 2.40 లక్షల మెట్రిక్ టన్నుల అలాట్మెంట్‌కి గాను ఇప్పటివరకు 1,87,371.080 మెట్రిక్ టన్నుల ధాన్యమును కొనుగోలు చేసినట్లు చెప్పారు. నేటి వరకు 206067.23 మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని ఆన్‌లైన్ ద్వారా కొనుగోలు చేసి అనుసంధానం చేయబడిన రైస్ మిల్లులకు రాండమ్ సెలక్షన్ ద్వారా తరలించినట్లు చెప్పారు. ఇప్పటివరకు రైతులకు చెల్లించాల్సిన రూ.391.47 కోట్లకు గాను రూ.226.22 కోట్లు రైతుల వ్యక్తిగత ఖాతాలకు జమ చేసినట్లు తెలిపారు. అంతేకాకుండా ముదినేపల్లి, పోలవరం మండలాలకు సంబంధించి ఖరీఫ్ సీజన్‌లో మిగిలిపోయిన 4219 మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని కూడా కొనుగోలు చేసినట్లు జాయింట్ కలెక్టర్ తెలిపారు. ఎక్కడైన టెక్నికల్, గోనె సంచులు, వాహనాల గురించి ఎవరైనా ఇబ్బందులు ఎదుర్కొంటే త్వరితగతని పరిష్కరించనున్నట్లు తెలిపారు.

# టిడిపి కూటమిలో కుమ్ములాటలు

## గ్రూపుల మధ్య విబేధాలు

**ప్రజాశక్తి - జీలుగుమిల్లి**

మండలంలో టిడిపి కూటమి నాయకుల మధ్య విబేధాలు బయటకొస్తున్నాయి. పోలవరం టిక్కెట్ కేటాయింపు విషయం నుంచి బొరగం శ్రీనివాస్, మొడియం శ్రీనివాస్ గ్రూపుల మధ్య సమన్వయం కొరవడుతూనే ఉంది. ఇదిలాఉండగా తెలుగుదేశం, జనసేన, బిజెపి పొత్తులో భాగంగా పోలవరం టిక్కెట్‌ను జనసేనకు కేటాయించారు. అప్పటి నుంచి నాయకుల మధ్య సమన్వయం కొరవడటంతో ప్రచార కార్యక్రమాలకు కూడా ఎవరికి వారు దూరంగా ఉంటూ వస్తున్నారు. ఈ క్రమంలో అన్ని తరగతులను, నాయకులను కలుపుకునే ఉద్దేశంలో భాగంగా టిడిపి ఏలూరు ఎంపీ అభ్యర్థి పుట్టా మహేష్‌యాదవ్, జనసేన పోలవరం ఎంఎల్ఎ అభ్యర్థి చిర్రి బాలరాజు బుధవారం నిర్వహించిన ఎన్నికల ప్రచారంలో భాగంగా దర్భగూడెం నుంచి ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీ సాయంత్రా నికి పి.రాజవరం చేరుకోగా అక్కడ దర్భగూడెం గ్రామానికి చెందిన ఇద్దరు నాయకుల మధ్య మాట మాట పెరిగి రెండు గ్రూపుల మధ్య కొట్లాటకు దారి తీసింది. ఈ కొట్లాటలో ఒక వ్యక్తికి గాయాలు కాగా అతడిని జీలుగుమిల్లి పిహెచ్‌సికి తరలించి చికిత్స అందించారు. అనంతరం ఇరుగ్రూపులు పోలీస్ స్టేషన్‌కి వెళ్లి ఒకరిపై ఒకరు ఫిర్యాదులు చేసుకున్నారు. ఈ ఘటనపై రెండు కేసులు నమోదు చేసినట్లు ఎస్ఐ తెలిపారు.

గొడవ పడుతున్న ఇరు గ్రూపుల నేతలు